ANDHRA PRADESH EDITION
SUNDAY 30 APRIL 2023
CHAITHANYA RATHAM



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

400 రోజులు, 4000 కిలోమీటర్లు

## జడివానలోనూ తగ్గని జోరు





# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

పులివెందులకు నేను నీళ్ళు తెచ్చాను. కుప్పంను ఉద్ధరిస్తా అంటున్న నువ్వు ఏం చేసావు? దాడులు, హింసా సంస్కృతిని పెంచి కుప్పం ప్రశాంతతకు నిప్పు పెట్టావు. ఎప్పుడూ లేని విధంగా రౌడీ మూకలు ఇళ్ల మీద పడుతున్నాయి. వాహనాలు తగలబెడుతున్నాయి. నీ దృష్టిలో ఉద్ధరించడం అంటే ఇదేనా?

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## ప్రజా మేనిఫెస్టోపై చంద్రబాబు కసరత్తు



క్షేత్రస్థాయిలో సమస్యలు నేరుగా తెలుసుకుంటున్న లోకేష్

సామాజిక సమస్యలు, ఆకాంక్షలపై సాధికార సమితి ల అధ్యయనం

మౌలిక సదుపాయాలు, ప్రమాణాల పెంపుపై నిపుణుల సలహాలు,సూచనలు

యువగళం పాదయాత్రతో అన్నివర్గాలలో భరోసా



రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మేనిఫెస్టో రూపొందించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అందుకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు స్వయంగా తెలుసుకుంటున్నారు. ఇప్పటికే పలు సాధికార సమితి లు ఏర్పాటు చేశారు. ఆ సమితి నాయకులు రాష్ట్రంలోని ఆయా వర్గాలకు సంబంధించి సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆ వర్గాల సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలపై పార్టీ అధినేతకు నివేదిక అందజేస్తారు. వాటిలో ఆచరణ సాధ్యమైన వాటినన్నిటిని మేనిఫెస్టో లో పొందుపరచి ప్రభుత్వం ఏర్పాటు కాగానే నూరుశాతం అమలు చేయాలని పార్టీ అధినేత కృతనిశ్చయంతో వున్నారు. విజన్ 2047లో భాగంగా పేదరిక నిర్మూలన దిశగా టిడిపి కార్యాచరణ రూపొందిస్తున్నది. అందుకు సూచికగా పి 4 సిద్ధాంతాన్ని చంద్రబాబు ప్రజల ముందుంచారు. ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజలు, పార్టనర్ షిప్ (భాగస్వామ్యం) అనే సైద్ధాంతిక కార్యాచరణతో పేదరిక నిర్మూలనకు కంకణం కట్టుకున్నారు. సామాజిక పరంగా వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు, ఆకాంక్షలు తెలుసుకోవటం తో పాటు వివిధ రంగాలలో మౌలిక సదుపాయాలు కల్పన, ప్రమాణాలు పెంపునకు IIIలో

## చంద్రబాబుతో పవన్‌కళ్యాణ్ భేటీ



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన 2లో

## జడివానలోనూ అదే జోరు

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోటెత్తిన జనసందోహం



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం 84వరోజు ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. నందవరం శివార్లలో కుండపోత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యువనేత నారా లోకేష్ పాదయాత్ర కొనసాగించారు. గొడుగును కూడా యువనేత తిరస్కరించారు. వర్షం Iలో



## కుప్పం సంఘటనపై డీజీపీకి చంద్రబాబు లేఖ

Xలో

## మాదక ద్రవ్యాలతో యువతను నాశనం చేస్తున్న జగన్ ముఠా: పట్టాభి

Vలో



బానే గుర్తు పట్టారమ్మా, నేనే కాంట్రాక్టరుని, సారు గవర్నమెంటులో కాంట్రాక్టులు చేసి, బిల్లులు రాక...ఇలా!

## వివేకాను చంపింది ఎవరు?

వివేకాది అత్యంత క్రూర పాశవిక హత్య

తరచి చూస్తే సందేహాలెన్నో

దర్యాప్తులో వెలుగుచూస్తున్న విస్తుపోయే వాస్తవాలు

గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒంటరిపోరాటం చేస్తున్న వివేకా కుమార్తె

టిడిపిపై అబద్ధపు రాతలకు ఇప్పుడేం సమాధానం చెబుతారు?



రాష్ట్రంలో సంచలనం రేకెత్తించి, 2019 ఎన్నికలలో సానుభూతి ఓట్ల వర్షం కురిపించిన వై ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ఇప్పటికీ ఒక కొలిక్కి రాకపోవటం ఆందోళన కలిగిస్తోంది. అత్యంత క్రూరంగా పాశవికంగా జరిగిన వివేకా హత్య కేసులో పాత్రధారులు, సూత్రధారులు గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. వివేకాది గుండెపోటు కాదు గొడ్డలిపోటు అని నిర్ధారణ అయింది. దానికి కారకులు ఎవరు అనే విషయంపై సీబీఐ దర్యాప్తు సందర్భంగా కొంతమేర స్పష్టత వచ్చినప్పటికీ, దానిని ప్రేరేపించిన వారెవరు? వారి లక్ష్యం ఏమిటీ అన్న విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే వివేకా రక్తచరిత్ర రాసిన 'అసురుల' గుట్టు సీబీఐ కొంతమేర రట్టు చేసింది. వివేకా హత్య కేసులో ఆయన కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరుపుతున్న పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకంగా వుంది. ఎన్నో అవమానాలు, ఆరోపణలు, అవహేళనలు ఎదుర్కొంటూ, చివరకు అత్యంత క్రూరంగా హతుడైన తన తండ్రి వ్యక్తిత్వ హననాన్ని సైతం పంటి బిగువున భరిస్తూ డాక్టర్ సునీత చేస్తున్న పోరాటం అద్వితీయం అని చెప్పవచ్చు. డాక్టర్ సునీత చేస్తున్న న్యాయపోరాటం ఎన్నో మౌలిక ప్రశ్నలను లేవనెత్తటంతో పాటు కొత్త ప్రామాణికాలు నెలకొల్పింది.

**సందేహాలు ఎన్నో...**

వివేకా ది దారుణ హత్య. ఆ సంఘటన చూసిన వారెవరికైనా అది అర్థమయ్యే అవకాశముంది. అటువంటప్పుడు అది గుండెపోటు అని ఎందుకు చెప్పాల్సి IIIలో

# జడివానలోనూ అదే జోరు





(మొదటిపేజీ తరువాయి)
తీవ్రమైన సమయంలో కొద్దిసేపు ఆగి వెళ్దామన్న నేతల సూచనను సైతం ఆయన తిరస్కరించారు. యాత్ర ప్రారంభమయ్యాక ఎట్టి పరిస్థితుల్లో ఆగేదిలేదంటూ పాదయాత్ర కొనసాగించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జనం యువనేతకు దారిపొడవునా ప్రజలు ఘనస్వాగతం పలికి తమ సమస్యలను చెప్పుకున్నారు. రైతులు, బిసిలు, ఎస్సీలు, నిరుద్యోగులు, మహిళలు యువనేతను కలిసి సమస్యలను విన్నవించారు. రాబోయే టిడిపి ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని చెప్పి ముందుకు సాగారు. ముగటి గ్రామంలో యువనేతకు అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మిగనూరు ప్రజలు ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు. 84వరోజు 7.2 కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్ర... ఇప్పటివరకు 1081.1 కిలోమీటర్లు పూర్తయింది.



యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:
వచ్చే నాలుగురాళ్లు ఫైన్లతో లాగేస్తున్నారు
-నరసింహులు, ఆటోడ్రైవర్, ఉరకుంద.
నేను ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్నా. నాలుగేళ్లలో రెండుసార్లు మాత్రమే వాహన మిత్ర వచ్చింది. వాహనమిత్ర ఇస్తున్నారన్న పేరుకేగానీ రకరకాల



సాకులతో ఫైన్లు వేస్తూ లాగేస్తున్నారు. గతంలో రూ.100, 200 ఉండే ఫైన్లు ఇప్పుడు రూ.2వేలకు పెంచారు. వారంలో కనీసం రెండుసార్లు ఫైన్లతో బాధుతున్నారు. రోడ్ ట్యాక్స్ గతంలో రూ.700 ఉంటే ఇప్పుడు రూ.1800 అయింది. డీజిల్ రేటు దాదాపు రెట్టింపు అయింది. రోజుకు రూ.వెయ్యితోలితే కూలీ గిట్టుబాటు అవుతుంది. అయితే వచ్చే కొద్దిపాటి ఆదాయం ఫైన్ల రూపంలో లాగేస్తున్నారు. వాహనమిత్ర ఇవ్వకపోయినా ఫర్వాలేదు, ఫైన్ల బెడద తప్పిస్తే సరిపోతుంది. యూనిఫాం లేదనే సాకుతో కూడా ఫైన్లు వేస్తున్నారు. ఇది చాలా దారుణం.
చేదోడు సాయం అంతంతమాత్రమే
-ఉబాలి చాంద్ బాషా, టైలర్, నందవరం
నాలుగేళ్లలో జగనన్న చేదోడు కింద 10వేలు ఒకేసారి



వచ్చింది. మా ఊళ్లో 70మంది టైలర్లు ఉంటే 10మందికి చేదోడు ఇచ్చారు. గతంలో 400 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రెట్టింపు అయింది. రెడీమేడ్ వచ్చాక ఇప్పుడు బట్టలు కుట్టించుకునే వారు తగ్గిపోయారు. రోజంతా పనిచేసినా కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదు.
ఖర్చులు రెట్టింపు అయ్యాయి!
-మాచర్ల నజీర్, ఎలక్ట్రీషియన్, నందవరం
నేను ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నాను. గతంలో నెలకు రూ.30వేలు వస్తే అన్నీ ఖర్చులు పోనూ 20వేలు మిగిలేవి. ఇప్పుడు ఖర్చులు రెట్టింపు అయ్యాయి. ఇసుక అందుబాటులో లేక పనుల్లేవు. గతంలో ఆదరణ కింద 700 డిడి కడితే రూ.3,800 విలువచేసే డ్రిల్లింగ్ మిషన్ ఇచ్చారు. బిసి కార్పొరేషన్ 50శాతం సబ్సిడీపై లక్షరూపాయల రుణం ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చాక రుణాలు లేవు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం లేదు.

**వడ్డెర్లకు సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.**

ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరంలో వడ్డెర సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. టీడీపీ పాలనలో మాకు కులవృత్తి పనిముట్లు అందేవి. బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం అందేది. గతంలో మాకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. కమ్యూనిటీ హాళ్లు నిర్మించారు. వైసీపీ పాలనలో మాకు ఇవేవీ కనిపించడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక వాటిని పునరుద్ధరించాలి.
లోకేష్ మాట్లాడుతూ...
బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత



చంద్రబాబుది.బీసీలను బ్యాక్ బోన్ అని పొగిడి నేడు వాళ్ల బ్యాక్ బోన్ విరిచిన వ్యక్తి జగన్. వడ్డెర్ల నుండి వైసీపీ నేతలు లాక్కున్న క్వారీలను తిరిగి అప్పగిస్తాం. విధులు, నిధులు, కూర్చోడానికి కుర్చీలు కూడా లేని కార్పొరేషన్లు ఇచ్చి జగన్ మోసం చేశారు. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాన్ని మేము తలపెడితే వైసీపీ నిలిపేసింది. అధికారంలోకి వచ్చాక వాటిని మేము పూర్తి చేస్తాం. దామాషా ప్రకారం వడ్డెర కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తాం. వడ్డెర్లకు గతంలో ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.

**యువనేతను కలిసిన మాదాసి కురవ సామాజికవర్గీయులు**

ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరంలో మాదాసి కురువ సామాజికవర్గ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మాదాసి కురువ, మాదారి కురువలు 1991లో వచ్చిన ఏపీ ఎస్సీ లిస్టు 31వ నంబర్ జాబితాలో ఉన్నారు. తర్వాత మమ్మల్ని బీసీల్లో చేర్చి మాకు అన్యాయం చేశారు. మాకు కురుబలగానే క్యాస్ట్ సర్టిఫికెట్లు వస్తున్నాయి. జాతీయ IIలో



# జడివానలోనూ అదే జోరు

తరువాయి..

షెడ్యూల్ కులాల కమిషన్, నేషనల్ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ వాళ్లు మాకు కురువ కుల సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశాలు కూడా ఇచ్చారు. దీన్ని ఆధారంగా చేసుకుని తెలంగాణా ప్రభుత్వం మెమో నంబర్ 1268ను జారీ చేసింది. మీరు అధికారంలోకి వచ్చాక మాదాసి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చి ఆదుకోవాలి. మా కులంలో చదువుకున్నవారు తక్కువగా ఉన్నారు. విద్యలో ప్రోత్సహించాలి.

లోకేష్ స్పందిస్తూ...మాదాసి కురవలు ఎస్సీ సర్టిఫికేట్ విషయంలో ఇబ్బందిపడుతున్న అంశం నా దృష్టికొచ్చింది. ఏపీ ఎస్సీ లిస్ట్ 31ని, జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ ఆదేశాలను పరిశీలించి మాదాసి కురవలకు న్యాయం చేస్తాం. దామాషా ప్రకారం కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయిస్తాం.

**దళిత సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం**

ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం రెయిన్ బో స్కూలు వద్ద హాలహర్వి గ్రామ దళితులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. వైసీపీ పాలనలో మాకు సంక్షేమ పథకాలు దూరం అయ్యాయి. ఎస్సీ కార్పొరేషన్ నుండి సబ్సిడీ లోన్లు రావడం లేదు. నవరత్నాలకు మా సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి మాకు అన్యాయం చేస్తున్నారు. గత ప్రభుత్వం మాకు అమలుచేసిన సంక్షేమ పథకాలను రద్దు చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక రద్దయిన దళిత సంక్షేమ పథకాలు పునరుద్ధరించండి.

యువనేత లోకేష్ మాట్లాడుతూ...

ఎస్సీలకు మాత్రమే ఖర్చు చేయాల్సిన రూ.28,149 కోట్ల సబ్ ప్లాన్ నిధులను జగన్ దారిమళ్లించి దళితులకు తీరని అన్యాయం చేశారు. దళిత డాక్టర్ సుధాకర్ ను దారుణంగా హింసించి చంపేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేస్తే బాణాసంచా కాల్చి ఊరేగించారు. ఎస్సీల సంక్షేమానికి టీడీపీ ప్రవేశపెట్టిన 27 పథకాలను జగన్ రద్దు చేశాడు. ఎస్సీలపైనే అట్రాసిటీ కేసు పెట్టిన దుర్మార్గ ప్రభుత్వమిది. అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డి రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. దళితులపై బనాయించిన తప్పుడు కేసులు రద్దుచేస్తాం.

**బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తాం**

ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం ఆలయం వద్ద హాలహర్వికి చెందిన బీసీ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. జగన్ అధికారంలోకి వచ్చాక మాకు కులవృత్తి చేసుకునేందుకు పనిముట్లను ఇవ్వడం లేదు. గొర్రెలు మేపుకునే వారికి సబ్సిడీపై గొర్రెలు ఇవ్వడం లేదు. బీసీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి మాకు అన్యాయం చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చక గతంలో మాదిరి ఆదరణ పథకంలో పనిముట్లు అందించాలి. బిసి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందజేయాలి. బీసీలకు గతంలో ఇచ్చిన పథకాలు పునరుద్ధరించాలని వినతి.

యువనేత లోకేష్ మాట్లాడుతూ ...

బీసీలకు చెందాల్సిన రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన బీసీ ద్రోహి జగన్. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు టీడీపీ ఇస్తే..వాటిని 24 శాతానికి జగన్ తగ్గించి అన్యాయం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక 26 వేలమంది బీసీలపై ఈ ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించింది. 27మంది బీసీలను వైసీపీ నేతలు దారుణంగా హతమార్చారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తాం.ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి కులవృత్తులవారికి పనిముట్లు అందజేస్తాం. గతంలో బీసీలకు ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలన్నీ పునరుద్ధరిస్తాం.

**ఇంటింటికీ తాగునీటి కుళాయి అందిస్తాం**

ఎమ్మిగనూరు నియోజకవర్గం జగ్గాపురం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో తాగునీటి సమస్య అత్యధికంగా ఉంది. వైసీపీ ప్రభుత్వం మా తాగునీటి కష్టాలను పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా తాగునీటి సమస్యల్ని పరిష్కరించాలి. జగ్గాపురం గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటుచేయాలి.



నారా లోకేష్ స్పందిస్తూ...

రాయలసీమ పల్లెలకు గుక్కెడు మంచినీళ్లివ్వలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. టిడిపి అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి, ఇంటింటికీ తాగునీటి కుళాయి అందిస్తాం. జగ్గాపురం గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తాం.

**రాయలసీమ రైతుల కష్టాలు తీరుస్తాం**

ఎమ్మిగనూరు నియోజకవర్గం హెచ్.బాపురం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో సీసీ రోడ్లు లేవు. డ్రైనేజీ పూడికలు తీయడం లేదు. చిన్న వర్షానికే వీధులు నీటి కుంటలను తలపిస్తున్నాయి. కొత్తగా నీటి కుళాయిలు ఇవ్వడం లేదు. ఉన్న కుళాయిల్లో మూడురోజులకు ఒకసారి అరకొరగా నీళ్లు వస్తున్నాయి. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తాగునీరు దొరకని పరిస్థితి నెలకొంది. వీధిలైట్లు పాడైతే పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. 15రోజులకు ఒకసారి కూడా పొలాలకు సాగునీరు ఇవ్వడంలేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

యువనేత లోకేష్ స్పందిస్తూ...

కేంద్రం నిధులతో పాటు రాష్ట్రప్రభుత్వం అదనంగా నిధులిచ్చి గ్రామాలను అభివృద్ధి చేయాల్సి ఉండగా, పంచాయితీలకు 14,15 ఫైనాన్స్ కమిషన్ కింద ఇచ్చిన రూ.8,660 కోట్లను జగన్ దొంగిలించారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక గ్రామసీమలను నిర్వీర్యం చేశారు. కనీసం వీధిలైటు పోయినా పట్టించుకునే దిక్కులేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామాలను మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తాం. గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రాయలసీమ రైతుల కష్టాలు తీరుస్తాం.

**వలసలను నివారిస్తాం**

ఎమ్మిగనూరు నియోజకవర్గం ముగతిలో నిరుద్యోగ యువకులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. మా ప్రాంతంలో నిరుద్యోగ సమస్య అత్యధికంగా ఉంది. నాలుగేళ్లుగా ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. టీడీపీ హయాంలో ఇచ్చిన నిరుద్యోగ భృతిని ప్రభుత్వం రద్దు చేసింది. మీరు అధికారంలోకి వచ్చాక మా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగ అవకావాలు కల్పించండి.

యువనేత లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి నిర్వాకం కారణంగా గత నాలుగేళ్లలో 480మంది యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చాక 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి నిరుద్యోగ యువతను నిలువునా ముంచాడు. ఏటా జాబ్ నోటిఫికేషన్ ఇస్తానని జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతను మోసం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఖాళీగా ఉన్న ఉద్యోగాలతో జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తాం. రాయలసీమలో పరిశ్రమలు తెచ్చి యువతకు స్థానికంగానే ఉద్యోగావకాశాలు కల్పించి, వలసలను నివారిస్తాం.

**మిల్లుల స్థాయిని బట్టి అందరికీ మిల్లింగ్ చేసే అవకాశం కల్పిస్తాం**

ఎమ్మిగనూరు నియోజకవర్గం ముగతిలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎల్.ఎల్.సీ కాలువ చివరి భూములకు నీరందడం లేదు. కర్నాటక రైతుల జల చౌర్యం వల్ల ఈ ప్రాంత రైతులకు నీరు పూర్తిస్థాయిలో రావడం లేదు. దీంతో రైతులు వాణిజ్యపంటల వైపు మొగ్గుచూపుతున్నారు. ధాన్యం దిగుబడి తగ్గడంతో మిల్లర్లు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. పనిలేక మిల్లుల్లో పనిచేసే కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం మిల్లుస్థాయిని బట్టి కస్టమ్ మిల్లింగ్ అవకాశం కల్పించి ఆదుకుంటోంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక మిల్లర్ల సమస్యలను పరిష్కరించండి.

యువనేత లోకేష్ స్పందిస్తూ...

రాష్ట్రంలో రైతులనుంచి పూర్తిస్థాయి ధాన్యం సేకరించకుండా ప్రభుత్వం రైతులు, మిల్లర్లను ఇబ్బందులకు గురిచేస్తోంది. సేకరించిన ధాన్యాన్ని సైతం కొద్దిమంది బడామిల్లర్ల మాఫియాకు అప్పగించి మిగిలిన వారందరి నోళ్లు కొడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పంటలకు పుష్కలంగా నీరందించడం ద్వారా ధాన్యం దిగుబడులు పెంచుతాం. ప్రభుత్వం సేకరించే ధాన్యాన్ని మిల్లుల స్థాయిని బట్టి అందరికీ మిల్లింగ్ చేసే అవకాశం కల్పిస్తాం.

**రిజిస్ట్రేషన్లలో పాత విధానాన్ని కొనసాగిస్తాం**

ఎమ్మిగనూరుకు చెందిన పలువురు రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవిందారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన భూసర్వే వల్ల వివాదాలు తలెత్తుతున్నాయి. దశాబ్దాలుగా రైతులు సాగుచేసుకుంటున్న దస్తావేజులు లేని భూములను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. దస్తావేజులు లేని రైతులకు ఆత్మహత్యే శరణ్యంగా మారింది. సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో జరగాల్సిన దస్తావేజు పనులను సచివాలయాలకు బదిలీ చేస్తే అవకతవకలు జరిగే అవకాశముంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లను నిర్వహించాలి.

యువనేత లోకేష్ మాట్లాడుతూ...

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన భూరక్ష పథకం భూభక్షపథకంగా మారిపోయింది. సర్వేపేరుతో వంశపారంపర్యంగారైతులు సాగుచేసుకుంటున్న భూములను వైసిపినేతలు కబ్జా చేస్తున్నారు. లేని వివాదాలు సృష్టించి జగన్ అండ్ కో భూ ఆక్రమణలకు తెరలేపారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వాస్తవ అనుభవదారులకే భూములు దక్కేలా చేస్తాం. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిలిపివేసి, పాత విధానాన్ని కొనసాగిస్తాం.

**అభయ హస్తం పథకాన్ని పునరుద్ధరిస్తాం**

ఎమ్మిగనూరు నియోజకవర్గం ముగటిలో ధర్మాపురం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. మా గ్రామంలో శ్మశానవాటిక సమస్య ఉంది. వైసీపీ నాయకులు కావాలనే శ్మశానం లేకుండా చేశారు. డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీ రుణాలు అందరికీ అందడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమపథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదు. గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉంది. నీటి కుళాయిలు అందించాలి. మా గ్రామంలో నిరుద్యోగ సమస్య అత్యధికంగా ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

యువనేత లోకేష్ స్పందిస్తూ...

జగన్ పాలనలో వైసిపి నేతలు శ్మశానాలను కూడా వదలకుండా కబ్జా చేస్తున్నారు. డ్వాక్రా మహిళలకు చెందిన రూ.2,200 కోట్ల అభయ హస్తం నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. టిడిపి హయాంలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, పసుపు కుంకుమ కింద రూ.10 వేలు కలిపి రూ.21వేల కోట్ల సాయం అందించాం. గతంలో డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీ రుణాలు రూ.5 లక్షల రూపాయల రుణసౌకర్యం కల్పించాం. జగన్ పాదయాత్రలో రూ.10లక్షల ఇస్తానని చెప్పి, 3లక్షలకు కుదించాడు. టిడిపి అధికారంలోకి వచ్చాక డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తాం. అభయ హస్తం పథకాన్ని పునరుద్ధరిస్తాం. ఇంటింటికీ కుళాయి ఇచ్చి తాగునీటి సమస్య పరిష్కరిస్తాం.

# వివేకాను చంపింది ఎవరు?

(మొదటిపేజి తరువాయి)

వచ్చింది? శరీరంపై గాయాలు వున్నా రక్తపు వాంతులు చేసుకున్నట్టు ఎందుకు చెప్పారు? నేరం జరిగిన ప్రదేశంలో అక్కడి ఆనవాళ్లు చెదిరిపోకుండా చూడాల్సిన బాధ్యత వుంటుంది. అయితే అందుకు విరుద్ధంగా రక్తపు మరకలను తుడవడం, మృతదేహానికి కుట్లు వేయటం,వంటి సంఘటనలు ఎందుకు జరిగాయి? కుటుంబ సభ్యులు వచ్చే లోగా వివేకా మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచాల్సిన అవసరం ఏమొచ్చింది? సంఘటనా స్థలం లో నేర ఆధారాలు లేకుండా చేయటం నేరమని బాధ్యతాయుత స్థానాలలో వున్న వారికి తెలియదా? సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీసు అధికారిని అక్కడి నుంచి బెదిరింపు ధోరణిలో ఎందుకు పంపించి వేశారు? అర్ధరాత్రి దాటిన తర్వాత ఉన్నత స్థానాలలో వున్న వ్యక్తులకు సంబంధించిన వారితో ఆ సమయంలో ఫోన్ లో ఏ విషయాలు మాట్లాడారు? ఈ కేసులో నిందితులుగా ఉన్న వారు ప్రస్తుతం చేస్తున్న ఆరోపణలు, హత్య జరిగిన తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట ఎందుకు ప్రస్తావించలేదు? తదితర అంశాలకు సంబంధించి దర్యాప్తు సంస్థ నిగ్గు తేల్చాల్సి ఉంది.

**టిడిపిపై నిందలకు ఏం సమాధానం చెప్తారు?**

వివేకా హత్య అనంతరం, దానిని అప్పుడు అధికారం లో వున్న తెలుగుదేశం పార్టీ, దాని అధినేత చంద్రబాబు నాయుడు కు ఆపాదిస్తూ అధికార పార్టీ సొంత పత్రికలో అసత్య కథనాలు వండి వార్చారు. ఆ విధమైన కథనాలు ఎన్నికలలో సానుభూతి పొందేందుకు దోహదపడ్డాయి. అయితే ఇప్పుడు అవన్నీ నిరాధారమని తేలిపోయింది. ప్రధాన నిందితుల వాంగ్మూలాలు, వివేకా వ్యక్తిత్వం పై చేస్తున్న ఆరోపణలు పరిశీలిస్తే టిడిపి లేదా దాని అధినేతకు ఏ విధమైన సంబంధం లేదని స్పష్టమవుతోంది. దీనికి సమాధానం ఎవరు చెబుతారు? ఈ విధమైన అసత్య ప్రచారాన్ని రూపొందించింది ఎవరు? అందుకు ప్రేరేపించింది ఎవరు? ఇప్పుడు అందుకు ఎవరు బాధ్యత వహిస్తారు? దీనిపై స్పందించాల్సిన బాధ్యత అప్పట్లో ఆరోపణలు గుప్పించిన అధికారపార్టీ నాయకులు అందరిపైనా వుంది. వివేకా హత్య విషయంలో అధికార పార్టీ, దాని సొంత పత్రిక చేసిన మోసపూరిత, అబద్ధాల పుట్ట బద్దలయిన విధంగానే, కోడికత్తి కేసు సంఘటనలోనూ వాస్తవాలు బహిర్గతం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# జడివానలోనూ అదే జోరు








# ప్రజా మేనిఫెస్టో పై చంద్రబాబు కసరత్తు

(మొదటిపేజి తరువాయి)

తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత రంగాలలో అనుభవజ్ఞుల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. అందరి అభిప్రాయాలు తెలుసుకున్న అనంతరం అన్నింటినీ క్రోడీకరించి నిర్దిష్ట కార్యాచరణ రూపొందించే అవకాశం ఉంది. అదే విధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర లో క్షేత్ర స్థాయిలో ప్రజాసమస్యలు నేరుగా తెలుసుకుంటున్నారు. ప్రతిరోజూ కొన్ని వేల మంది లోకేష్ ను కలుస్తూ వారి సమస్యల గురించి విన్న వించుకుంటున్నారు. ఏమాత్రం విసుగూ విరామం లేకుండా ప్రతి ఒక్కరి సమస్యను లోకేష్ శ్రద్ధగా విని నోట్ చేసుకుంటున్నారు. వాటిలో ఆచరణ సాధ్యమైన వాటిపై అక్కడికక్కడే నిర్దిష్ట హామీ ఇస్తున్నారు. సాంకేతికంగా లేదా ఇతరత్రా ఏదైనా అధ్యయనం చేయాల్సిన అంశాలపై పార్టీ పరిశీలన జరిపి నిర్ణయం తీసుకుంటుందని చెబుతున్నారు. లోకేష్ పర్యటనతో అన్నివర్గాల ప్రజలకు ఒక భరోసా ఏర్పడింది. ప్రజలతో లోకేష్ మమేకం అవుతున్న తీరు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.

ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

జీవితం ఎప్పుడూ సులభమైన ప్రయాణం కాదు. కానీ జీవితంలోని నిజమైన సవాళ్లను ఎదుర్కోవడం, వాటిని అధిగమించడం చాలా ముఖ్యం. ఆట పట్ల నా అభిరుచి. కృషి, క్రమశిక్షణ. నా దేశం కోసం ఏదైనా చేయాలనే తపన ఈ స్థాయికి చేరేందుకు సహాయపడ్డాయి. - రాణి రాంపాల్, భారత మహిళా హాకీ టీం కెప్టెన్



# హాకీ రాణి రాంపాల్





◆ కటిక పేదరికం, కరెంట్ లేని రాత్రులు, దోమల మోతలు ◆ విరిగిన స్టిక్‌తో ప్రాక్టీస్
◆ హాకీ స్టిక్, బూట్లు కొనిపెట్టిన కోచ్ ◆ అతి పిన్న వయసులోనే జాతీయ జట్టులో స్థానం

'ప్రతి విజయం వెనుక అతి పెద్ద కష్టం ఉంటుంది. దానిని దాటినప్పుడే ప్రతి వ్యక్తి రియల్ లైఫ్‌లో హీరో అవుతారు'

'మన కలలు వాస్తవ రూపం దాల్చాలంటే ముందుగా కలలు కనాలి'

'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు, మహా పురుషులవుతారు, తరతరాలకు తరగని వెలుగవుతారు'

మహానుభావుల నోటి వెంట వెలువడిన ఈ సూక్తులు మన హాకీ ఆణిముత్యం రాణి రాంపాల్‌కి అచ్చు గుద్దినట్టు సరిపోతాయి. కృషి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్న గమ్యానికి చేరుకోవచ్చని భారత హాకీ జట్టుకు సారథ్యం వహిస్తూ ఎన్నో విజయాలు అందించిన, అందిస్తున్న రాణి నిరూపించింది.

హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రం జిల్లా షహాబాద్ హాకీ ఆటకు పీరగడ్డ. అక్కడ హాకీ క్రీడాకారులను ఎంతో ఉన్నతమైన వ్యక్తులుగా చూసేవారు. అటువంటి గడ్డమీద కళ్ళు తెరిచిన రాణి రాంపాల్ హాకీ ఆటను చూస్తూ ఎదిగింది. అతి నిరుపేద కుటుంబం. తండ్రి గుర్రపు బండి తోలేవాడు. తల్లి ఇళ్లల్లో పని చేసేది. ఒక పూట తింటే రెండో పూట తిండి కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి. ఇంటికి దగ్గరలో హాకీ అకాడమీ ఉండేది. రాణి ఆశగా ఆసక్తిగా హాకీ ప్రాక్టీస్ చేసేవాళ్లను చూస్తుండేది. ప్రాక్టీస్ చేద్దామంటే స్టిక్ కూడా ఉండేది కాదు. అక్కడ ప్రాక్టీస్ చేసేవాళ్లు పారేసిన విరిగిపోయిన స్టిక్‌తో ప్రాక్టీస్ చేసేది. కూతురి ఆసక్తిని గమనించిన తండ్రి ఊర్లోనే టౌన్ హాకీ అకాడమీలో చేర్పించాడు. అక్కడ ప్రాక్టీస్ చేసే వాళ్ళు ఎవరి ఖర్చులు వారే భరించాలి. రోజు తప్పకుండా అర లీటర్ పాలు తాగాలని నిబంధన. అర లీటర్ పాలు కొన్నే సోమత తండ్రికి లేదు. అందుకని పావు లీటర్ పాలు కొనిపెడితే అందులో నీళ్లు కలుపుకొని తాగి ప్రాక్టీస్ చేయడానికి వెళ్ళేది. ఆమెలోని పట్టుదలను గమనించిన కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత బలదేవ్ సింగ్ స్టిక్, బూట్లు కొనిపెట్టాడు. చిన్న చిన్న టోర్నమెంట్లలో ఆడుతుండేది. అందులో ఆమె తొలి సంపాదన 500 రూపాయలు. అవి తమకు ఇచ్చినప్పుడు తల్లిదండ్రులు మురిసిపోయారు.

## అతి పిన్న వయస్కురాలిగా రికార్డ్

ఆమె 15వ ఏటా భారతదేశంలో భారత హాకీ జట్టులో స్థానం పొంది అతి పిన్న వయస్కురాలిగా రికార్డ్ సృష్టించింది. ఆమె అప్పుడు బరువు చాలా తక్కువగా ఉండేదట. బరువు పెరగాలని కమిటీ చేసిన సూచన మేరకు బరువు పెరిగింది అయితే దానితో ఆమెకు వెన్నునొప్పి ప్రారంభమై వెంటాడుతూనే ఉంది. కానీ ఆమె పట్టుదల ముందు ఈ సమస్య మోకరిల్లింది.

## క్లర్క్‌గా చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తూ...

జాతీయ జట్టులో ఆడుతున్న సమయంలో ఆదాయం అంతంత మాత్రమే ఉండేది. టోర్నమెంట్లు లేనప్పుడు రైల్వేలో జూనియర్ క్లర్క్‌గా ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించేది. అప్పుడే మంచి ఇల్లు కొనిపెడతానని తల్లిదండ్రులకు మాట ఇచ్చింది. ఆ మాట ప్రకారం 2017లో ఇల్లు కొనిపెట్టింది. ఆ సమయంలో వారి కూతుర్ని హత్తుకొని కన్నీటి పర్యంతమయ్యారు. 'నీ మనసు ఏది మంచిది అని చెబితే అది చెయ్'... అంటూ తండ్రి చెప్పిన మాటలు ఆమెకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

## భారత హాకీకి పూర్వ వైభవం తేవాలని...

భారత హాకీకి పూర్వ వైభవం తీసుకొని రావాలన్న లక్ష్యం. ఆకాంక్ష ఆమెది. అందుకోసమే ఆమె నిత్యం శ్రమించింది. గ్రూపు టోర్నమెంట్లలో పరాజయాలు ఎదురైనా ఏ మాత్రం నిరుత్సాహ పడకుండా టీం సభ్యులలో గెలుపు జ్వాలను రగిలించేది. 2018 ఆసియా క్రీడల్లో ఆమె కెప్టెన్‌గా భారత్ టీం రజత పథకం సాధించింది అంతకు ముందు, తర్వాత కూడా ఆ తర్వాత వరుస విజయాలతో దేశ ప్రతిష్ట ఆమె మరింతగా పెంచింది. ఆమె క్రీడా జీవితంలో 2021 టోక్యో ఒలంపిక్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంది. గ్రూపు టోర్నమెంట్లో బలమైన ఆస్ట్రేలియాను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు టీమ్‌ను చేర్చింది. అయితే దురదృష్టకర వశాత్తూ క్వార్టర్ ఫైనల్స్‌లో బ్రిటన్ చేతిలో ఒక్క గోల్ తేడాతో ఓడిపోవాల్సి వచ్చింది. కానీ ఆ మ్యాచ్‌లో రాణి నేతృత్వంలోనే భారతీయ టీం చూపిన తెగువ, పట్టుదల ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందింది. 212 మ్యాచ్‌లలో ఆడిన రాణి 164 గోల్స్ సాధించి రికార్డు నెలకొల్పింది. భారతీయ హాకీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేసిన ఆమెకు 2016లో అర్జున అవార్డు, 2020 భారత హాకీ పితామహుడు ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అదే సంవత్సరం పద్మశ్రీ అవార్డులు దక్కాయి.

ఇటీవల రిపబ్లిక్ టీవీ ఆధ్వర్యంలో జరిగిన ప్రముఖుల సమ్మిట్లో కీలక ఉపన్యాసం చేసిన రాణి తను జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు చెబుతూ భావోద్వేగంతో కన్నీరు పెట్టింది. ప్రతి విజయం వెనుక ఒక పెద్ద కష్టం ఉంటుంది. ఆ కష్టాన్ని దాటినప్పుడే రియల్ లైఫ్‌లో హీరోలవుతారు అంటూ రాణి ఆ సందర్భంగా చెప్పిన జీవిత అనుభవసారం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.



చైతన్యరథం

# మాదకద్రవ్యాలతో యువతను నాశనం చేస్తున్న జగన్ ముఠా: పట్టాభి

దేశంలో ఎక్కడ మాదకద్రవ్యాలు పట్టుబడినా మూలాలు ఏపీలోనే కనిపిస్తున్నాయని, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల మాదిరే ఇటీవలే ట్రమడాల్ డ్రగ్ ముంబై ఎయిర్ పోర్ట్‌లోని ఎయిర్ కార్గోడివిజన్లో పట్టుబడిందని, భారతప్రభుత్వం 2018లో నిషేధించిన, రూ.21కోట్ల విలువైన 10లక్షల ట్రమడాల్ టాబ్లెట్స్ ను సెంట్రల్ ఇంటిలిజెన్స్ యూనిట్, ముంబై కస్టమ్స్ విభాగం పట్టుకుందని, దానిపై వారు జరిపిన విచారణలో విస్తుగొలిపే అంశాలు వెలుగులోకి వచ్చాయని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "దేశంలో గంజాయి, డ్రగ్స్ ఎక్కడ పట్టుబడ్డా వాటికేరాఫ్ అడ్రస్ ఏపీలోనే కనిపిస్తోంది. 10లక్షల ట్రమడాల్ ట్యాబ్లెట్లు ముంబై విమానాశ్రయం ఎయిర్ కార్గో డివిజన్లో కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డాయి. దానిపై వారు విచారించగా, ట్రమడాల్ ట్యాబ్లెట్స్ బెంగుళూరుకు చెందిన ఫస్ట్ వెల్త్ సొల్యూషన్స్ సంస్థద్వారా సౌత్ సూడాన్ రాజధాని జూబాకు తరలిస్తున్నట్టు కనుగొన్నారు. ఫస్ట్ వెల్త్ సొల్యూషన్స్ సంస్థకు మనరాష్ట్రంలో నరసరావుపేట కేంద్రంగా పనిచేస్తున్న సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థ, ఈ ట్రమడాల్ ట్యాబ్లెట్లను సరఫరాచేస్తున్నట్టు కస్టమ్స్ అధికారుల విచారణలో తేలిందన్నారు. గతంలో ఐటీ, వ్యవసాయ, ఆటోమొబైల్ ఉత్పత్తుల ఎగుమతుల్లో నంబర్-1 గా ఉన్న రాష్ట్రం నేడుమత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల ఎగుమతుల్లో ముందుండటం సిగ్గుచేటు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో మత్తుపదార్థాల ఎగుమతుల్లో మనరాష్ట్రం ప్రపంచంలోనే ముందు ఉండటం నిజంగా ప్రజలందరూ సిగ్గుపడాల్సిన విషయం. పొరుగుదేశాలవారు మనల్ని, మనరాష్ట్రాన్ని అపహాస్యం చేస్తుంటే తెలుగువారైన మనం తలదించుకోవాల్సిన పరిస్థితికి ఈ జగన్ రెడ్డే కారణమన్నారు. లిక్కర్, ఇసుక, భూములు, మైనింగ్ కుంభకోణాల ద్వారా వేలకోట్లు దండుకుంటున్న జగన్, ఆఖరికి తనముఠా ద్వారా నిషేధిత డ్రగ్స్ తయారు చేయిస్తూ వందలకోట్లు దోచుకుంటున్నాడని వ్యాఖ్యానించారు. నరసరావుపేట సమీపంలోని ముప్పాళ్లమండలంలని గోళ్లపాడులో మాజీమంత్రి, మాజీ స్పీకర్ స్వర్గీయ కోడెల శివప్రసాదరావు 1980లలో సేఫ్ ఫార్ములేషన్స్ ఫార్మా సంస్థను స్థాపించారు. సమీప గ్రామాల్లో ఉపాధికల్పన, ఆ ప్రాంత అభివృద్ధికొరకు ఆయన దాన్నిప్రారంభించారు. మొదట్లోదానిలో సెలైన్ బాటిల్స్ తయారయ్యేవి. ప్రారంభమైన ప్పటినుంచి, 2019వరకు సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థ కార్యకలాపాలు కోడెల కుటుంబం ఆధ్వర్యంలో ఎవరూ వేలెత్తిచూపకుండా కొనసాగాయన్నారు. 2019 జూన్‌లో జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అనేకకంపెనీలు, వ్యాపారాల్ని ఆయనముఠా పలువురి వద్దనుంచి బెదిరించి గుంజుకుంది. అదేకోవలో కోడెల శివప్రసాద రావుని వెంటాడి, వేధించి ఆయన బలవన్మరణానికి కారకుడు అయ్యాడు ఈ జగన్ రెడ్డి. కోడెల కుటుంబంపై అనేకతప్పుడుకేసులు పెట్టి, వివిధప్రభుత్వశాఖల్ని వారిపైకి ఉసిగొల్పి, సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థను ఆయన కుటుంబంనుంచి బలవంతంగా గుంజుకున్నారు. మాజీమంత్రి, జగన్‌కు బంధువైన బాలినేని శ్రీనివాసరెడ్డికి సన్నిహితులు అని చెప్పుకుంటున్న బాలినేని గోవిందరెడ్డి, బాలినేని అరుణ, గాదె కనిగిరి అనేవ్యక్తులు శనగ ల శ్రీధర్ రెడ్డి అనేవ్యక్తిని ముందుపెట్టి, కోడెలగారు స్థాపించిన సంస్థను తమపరం చేసుకున్నారు. ఆ సంస్థను వారిపరంచేసుకున్నాక, మాదకద్రవ్యాల ఉత్పత్తి, నిషేధిత డ్రగ్స్ తయారీకి కేంద్రబిందువుగా మార్చారు. భారత ప్రభుత్వం 2018, ఏప్రియల్ 26 న విడుదలచేసిన ప్రత్యేక గెజిట్ ద్వారా ట్రమడాల్ డ్రగ్ ను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ది నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టెన్సస్ యాక్ట్ -1985 కింద ఈ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ట్రమడాల్ డ్రగ్ ను 'ఐసిస్' డ్రగ్ అనికూడా అంటారు. 'ఐసిస్' తీవ్రవాదులు ప్రపంచంలో ఎంత మారణహోమం సృష్టిస్తున్నారో చూస్తూనేఉన్నాం. అలాంటి తీవ్రవాదులు ట్రమ డాల్ డ్రగ్‌ను విపరీతంగా వాడతారు. దాన్ని వాడటంవల్ల ఇన్‌స్టెంట్ కిక్ వస్తుంది.



శరీరంలో ఎక్కడా నొప్పితెలియకుండా చేయడమేగాక, నిద్రలేకుండా చేస్తుంది. అందుకే తీవ్రవాదులు ఎక్కువగా దీన్ని వినియో గించేవారు. తీవ్రవాదులు వినియోగించే నిషేధిత డ్రగ్‌ను సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థలో శనగల శ్రీధర్ రెడ్డి, బాలినేని గోవిందరెడ్డి, బాలినేని అరుణల నేతృత్వంలోని జగన్ ముఠా, పెద్దఎత్తున ఉత్పత్తిచేస్తూ వందలకోట్లు మింగేయడం ప్రారంభించింది. ప్రభుత్వసహకారంతోనే ఈ డ్రగ్ ఉత్పత్తి, రవాణా జరుగుతోందని కచ్చితంగా చెప్పవచ్చు, ప్రభుత్వసహకారం లేకుండా ఏ ఒక్కరూ నిషేధిత డ్రగ్ ఉత్పత్తిచేసే సాహసం చేయలేరు.

**ఇప్పటివరకు సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థ దాదాపు రూ.750కోట్ల విలువైన నిషేధిత ట్రమడాల్ డ్రగ్‌ను ఉత్పత్తిచేసి, వివిధమార్గాల్లో విదేశాలకు ఎగుమతి చేసి ఉండొచ్చని ఫార్మ్ ఎక్సెల్ (ఫార్మస్యూటికల్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్) నిఘా వర్గాల అంచనా.**

ముంబైలో ట్రమడాల్ డ్రగ్స్ పట్టుబడ్డాక, ఫార్మ్ ఎక్సెల్ (ఫార్మాస్యూటికల్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్) వారు సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థకు నోటీసులిచ్చారు. ముంబైలో కస్టమ్స్ అధికారులకు దొరికిన ట్రమడాల్ ట్యాబ్లెట్స్ కాకుండా, రూ.730కోట్ల విలువైన 3.31లక్షల ట్రమడాల్ స్ట్రిప్స్ (అంటే 15,745 కేజీలు)ని సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థ ఉత్పత్తిచేసి, కాల్షియం కార్బొనేట్ ట్యాబ్లెట్ల ముసుగులో వివిధదేశాలకు తరలించి ఉండవచ్చని నిఘా వర్గాల అంచనా అని ఫార్మ్ ఎక్సెల్ సంస్థ తాను ఇచ్చిన నోటీసుల్లో స్పష్టంగా పేర్కొంది. ఫార్మ్ ఎక్సెల్ డైరెక్టర్ జనరల్ ఉదయభాస్కర్, సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థ నిర్వాహకుడైన బాలినేని గోవిందరెడ్డికి నోటీసులిచ్చారు. తాము అడిగినవాటికి ఏప్రియల్ 27వ తేదీలోపు జవాబుచెప్పాలని, లేనిచో ట్రమడాల్ ను చట్టవ్యతిరేకంగా ఉత్పత్తిచేస్తున్న మీ సంస్థ మెంబర్ షిప్ ను తాముఎందుకు రద్దుచేయకూడదని కూడా ప్రశ్నించారు. ఇంతజరిగితే ఏపీ ప్రభుత్వానికి తెలియదా? ఆ విధంగా మొన్న ముంబైలో పట్టుబడిన రూ.21కోట్ల విలువైన ట్రమడాల్ డ్రగ్స్‌తో కలి పి, నేటివరకు సుమారు రూ.750కోట్ల విలువైన ట్రమడాల్ డ్రగ్స్‌ను సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థలో జగన్ ముఠా ఉత్పత్తిచేసినట్టు అంచనా. నరసరావుపేట కేంద్రంగా ట్రమడాల్ డ్రగ్ ఉత్పత్తి అవుతుంటే, కలెక్షన్ క్వీన్, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ నేతృత్వంలోని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ గడ్డిపీకుతోందా ? డిసిఎ చీఫ్ ఎస్. రవిశంకర్ నారాయణ ఏం చేస్తున్నారు? డిసిఎకి తెలియకుండా, ప్రభుత్వసహకారం లేకుండా ట్రమడాల్ ఉత్పత్తి అసాధ్యం. దీనికి సంబంధించి ముడుపులు కలెక్షన్ క్వీన్ విడదల రజనీనుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు కచ్చితంగా అందేఉంటాయి. రాష్ట్రప్రభుత్వమే ఇలాంటి నిషేధిత డ్రగ్స్ తయారీని ప్రోత్సహిస్తుంటే, రాష్ట్రంలోని యువతీ,యువకుల జీవితాలు ఏమైపోవాలి? తనకు అందాల్సిన సూట్ కేసులు అందాయికాబట్టే, కలెక్షన్ క్వీన్ రజనీ కళ్లకు గంతలు కట్టుకొని, సేఫ్ ఫార్ములేషన్స్ డ్రగ్ దందాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారా? నరసరావుపేట సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థలో కరోనాసమయంలో మంత్రికాకముందు అంబటి రాంబాబు ఎందుకు ప్రెస్ మీట్ పెట్టాడు? ఆసంస్థ రెమిడెసివర్ ఇంజక్షన్లు తయారు చేసి, కరోనా బారినుంచి ప్రజల్ని కాపాడుతోందని ఎందుకు కితాబులిచ్చాడు? జగన్ ముఠాచేస్తున్న డ్రగ్స్ వ్యాపారానికి అంబటి ఇలా దగ్గరుండి కవరింగ్ ఇచ్చాడా? లేక తనవాటా ఎంతని అడగడానికి వెళ్లాడా?

**జగన్ ముఖ్యమంత్రి అయ్యాకే బాలినేని గోవిందరెడ్డి, బాలినేని అరుణ, శనగల శ్రీధర్ రెడ్డిలకు ఫార్మాకంపెనీలపై మోజు ఎందుకు పుట్టింది. అనేకసంస్థల్లో ఉన్నట్టుండి వారంతా డైరెక్టర్లు, అడిషనల్ డైరెక్టర్లు ఎలాఅయ్యారు?**

శనగల శ్రీధర్ రెడ్డి, బాలినేని గోవిందరెడ్డి, బాలినేని అరుణలు జగన్ ముఖ్యమంత్రి అయ్యా కే పెద్దఎత్తున ఫార్మా సంస్థల్ని హస్తగతంచేసుకోవడం ప్రారంభించారు. సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థతో పాటు అడ్మిరాన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, సేఫ్ పేరంట్రాల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రణయ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రణయ ఫార్మస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆరిషి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ వంటివాటిని తమపరంచేసుకున్నారు. ఈ సంస్థలన్నింటిలో శనగలశ్రీధర్ రెడ్డి, బాలినేని గోవిందరెడ్డి, అరుణలు జగన్ ముఖ్య మంత్రి అయ్యాకే కాళ్లుపెట్టారు. అడ్మిరాన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో బాలినేని గోవిందరెడ్డి డిసెంబర్ 2019లో డైరెక్టర్ గా జాయినయ్యాడు. శనగల శ్రీధర్ రెడ్డి జూలై 20 20లో డైరెక్టర్ గా జాయిన్ అయ్యాడు. సేఫ్ పేరంట్రాల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో బాలినే ని గోవిందరెడ్డి ఫిబ్రవరి 2022లో అడిషనల్ డైరెక్టర్‌గా చేరాడు. ప్రణయ లైఫ్ సైన్సెస్ ప్రైవే ట్ లిమిటెడ్ సంస్థలో బాలినేని గోవిందరెడ్డి 23 జూన్ 2021న డైరెక్టర్‌గా చేరాడు. శనగల శ్రీధర్ రెడ్డి అక్టోబర్ 2019న జాయిన్ అయ్యాడు. ప్రణయ ఫార్మస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటె డ్ సంస్థలో బాలినేని గోవిందరెడ్డి 14 ఫిబ్రవరి 2022న అడిషనల్ డైరెక్టర్ గా చేరాడు. శన గల శ్రీధర్ రెడ్డి మార్చి 2020న జాయిన్ అయ్యాడు. ఆరిషి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ సం స్థలో బాలినేని గోవిందరెడ్డి 23 డిసెంబర్ 2019న డైరెక్టర్ గా జాయిన్ అయ్యాడు. ఈ తేదీలన్నీ చూస్తేనే అర్థమవుతోంది. బాలినేని గోవిందరెడ్డికి, బాలినేని అరుణ, శనగల శ్రీధర్ రెడ్డిలకు జగన్ ముఖ్యమంత్రి అయ్యాకే ఫార్మాకంపెనీలపై మోజుపుట్టిందని. జగన్ ముఖ్యమంత్రి అయ్యాకే ఫార్మాకంపెనీల ముసుగులో నచ్చిన డ్రగ్స్ తయారుచేసి, విదేశాలకు తరలించాలన్న బరితెగింపుతోనే ఈవిధంగా ఫార్మాకంపెనీల్ని హస్తగతం చేసు కున్నారు. ఇంత దారుణానికి తెగబడిన ఈ జగన్ ముఠా తీవ్రవాదులకంటే ప్రమాదకరమై నవాళ్లు. సేఫ్ ఫార్ములేషన్స్ సంస్థ కోడెల కుటుంబం ఆధ్వర్యంలో నడిచినంతకాలం చిన్నరిమార్క్ కూడా ఎదుర్కోలేదు. రాష్ట్రంలో జరుగుతున్న నిషేధిత డ్రగ్స్ ఉత్పత్తిపై డిసిఎ ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇంతజరుగుతుంటే మంత్రి విడదల రజనీ ఏంచేశారు? ఈవ్యవహారంలో కలెక్షన్ క్వీన్ రజనీకి ఎంతముట్టింది? బాగా ముడుపులు అందాయనే డిసిఎని కిమ్మనకుండా చేశారా? నీలాంటి కలక్షన్ క్వీన్‌లు మంత్రులుగా ఉండటం ప్రజలదౌర్భాగ్యం. ఎవరి సహకారంతో ఈ నిషేధిత డ్రగ్ ఉత్పత్తి అవుతోందో ముఖ్యమంత్రి సమా ధానం చెప్పాలి. బాలినేని గోవిందరెడ్డి, బాలినేని అరుణ, శనగల శ్రీధర్ రెడ్డిల బాగోతం ఏమిటి? వారి వెన క ఉన్నది ఎవరు? ఈ వ్యవహారంపై లోతైన దర్యాప్తు జరగాలి. గతంలో ముంద్రా పోర్టులో డ్రగ్స్ పట్టుబడినప్పుడు కూడా ఇలానే లింక్‌లు చాలా దూరం వెళ్లాయి. గంజాయి సరఫరాలో కూడా రాష్ట్రంలోని పెద్దతలకాయల పేర్లు బయటకువచ్చా యి. ఈ విధంగా అన్యాయంగా, అక్రమంగా, చట్టవిరుద్ధంగా, ప్రజల ప్రాణాలు బలితీసుకుం టూ ఎన్నిలక్షలకోట్లు ఆర్జిస్తారు? ఎందరి జీవితాలు బలితీసుకుంటారో ముఖ్యమంత్రి ప్రజ లకు సమాధానం చెప్పాలి. సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో, కేంద్రవాణిజ్యశాఖ ఆధ్వర్యంలో నడిచే ఫార్మ్ ఎక్సిల్ కౌన్సిల్, ఎక్సైజ్ వారు ఇప్పటికే ఈ వ్యవహారంపై కేసునమోదుచేసి, శనగలశ్రీధర్ రెడ్డిని అదుపులో కి తీసుకున్నారు. దానికి కొనసాగింపుగా ఏపీ ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. వారివెనకున్న వ్యక్తులు ఎవరోకూడా బయటకురావాలి. ఎవరు అనుమతిలిస్తే ఫార్మా కంపెనీల ముసుగులో జగన్ ముఠా ఇంతదారుణానికి తెగించింది. వీటన్నింటిపై రాష్ట్ర వై ద్య ఆరోగ్యశాఖమంత్రి విడదలరజనీ సమాధానం చెప్పాల్సిందే. జగన్ తన దోపిడీకోసం రాష్ట్రాన్ని ఏవిధంగా డ్రగ్స్, మాదకద్రవ్యాల కేంద్రంగా మార్చాడో ప్రజలందరూ కూడా గమనించాలని కోరుతున్నాం."

# అన్యాయానికి గురైన బీసీలకు ప్రశ్నించే హక్కు లేదా?



బలహీన వర్గాలుగా పిలవబడుతూ వెనకే ఉండిపోయిన బీసీలు ఇకనైనా గొంతెత్తి అన్యాయాన్ని ప్రశ్నించాలి. అప్పుడే మనహక్కుల్ని మనం కాపాడుకోగలం. హక్కుగా రావాల్సిన నిధులు, ఉద్యోగాల్లో వాటా సాధించుకోగలం. దూరమైన విద్యా పథకాలను పొందగలమని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్స్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు కాకినాడలో జోన్ 2 బీసీ కులాల ఐక్య కార్యాచరణ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు రద్దు చేసి రాజకీయ అవకాశాలు దూరం చేశాడు. స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీ విద్య వంటి విద్యా పథకాలు రద్దు చేసి బీసీలకు చదువులు దూరం చేశారు. చివరికి విలీనం పేరుతో వేలాది పాఠశాలల మూసివేతతో అధికంగా నష్టపోయింది మన బీసీ బిడ్డలే అన్నారు. బీసీల నిధులు లాక్కుని, సంక్షేమాన్ని దూరం చేసి, స్వయం ఉపాధిని దెబ్బతీశాడు. ఆర్థికంగా ఎదగనీయకుండా చేశాడన్నారు. కులాలుగా విడిపోయిన వారంతా.. కళ్లు తెరిచి బీసీలుగా ఏకమైతే జగన్ రెడ్డికి శంకరగిరి మాన్యాలేదిక్కు.

అసెంబ్లీలో ప్రశ్నిస్తున్నారన్న కక్షతో అచ్చెన్నాయుడిని అరెస్టు చేశారు. పెళ్లికి హాజరయ్యారన్న నెపంతో యనమల రామకృష్ణుడిపై అట్రాసిటీ కేసు పెట్టారు. 68 సంవత్సరాల అయ్యన్నపై రేప్ కేసు పెట్టారు. నడిరోడ్డుపై పీకలు కోసి చంపుతున్న వారిపై కేసులు లేవు కానీ.. ప్రశ్నించే వారిపై లేనిపోని కేసులు పెడుతున్నారన్నారు. బీసీ కులాల నుండి వచ్చే ప్రతి విజ్ఞప్తినీ పరిశీలించి, మేనిఫెస్టోలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని కొల్లు రవీంద్ర తెలిపారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు **కింజరాపు అచ్చెన్నాయుడు** మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు బీసీలకు రాజకీయంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యం రాలేదు. దశాబ్దాలుగా ఓటర్లుగానే మిగిలిపోయాం. బానిసలుగా బతికాం. 1982లో టీడీపీ వచ్చాకే బీసీలకు రాజకీయం దగ్గరైంది. స్వాతంత్ర్యం వచ్చినా, దేశంలో రాష్ట్రంలో వందలాది కులాలు ఏ జాబితాలో చేరుతారో కూడా తెలియని పరిస్థితిలో ఉండేది. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేయించి, ఏ జాబితాలో లేని కులాలను ఎంబీసీలుగా గుర్తింపునిచ్చాం. కార్పొరేషన్ ఏర్పాటు చేసి వందల కోట్ల బడ్జెట్ కేటాయించాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చే నాటికి ప్రతి కార్పొరేషన్లో కూడా రూ.200-300 కోట్ల నిధులున్నాయి. వాటిని బీసీల కోసం ఖర్చు చేయకుండా, వెనక్కి లాక్కున్నాడు. బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. జగన్ అధికారంలోకి వచ్చాక కొంత మందికి పదవులిచ్చి ఉద్ధరించానంటున్నాడు. ఏం ఉద్ధరించాడు.? నాలుగేళ్ల పాలనలో బీసీలకు ఏం ఒరిగింది. పిల్లలు ఆవుకథ చెప్పినట్లు.. ఎటు తిరిగి ఏమడిగినా నవరత్నాలు అంటున్నాడు.

చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉండగా, పీపీపీ విధానంతో ముందుకు వెళ్లి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు. అప్పట్లో విజన్ 2020 అంటే ఎవరూ నమ్మలేదు. పైనా నవ్వారు. నాటి విజన్ రిజల్ట్ హైదరాబాద్ రూపంలో చూస్తున్నాం. అదే స్ఫూర్తితో ఇప్పుడు చంద్రబాబు తన పుట్టిన రోజు నాడు సంకల్పం తీసుకున్నారు. ప్రభుత్వం, ప్రైవేటు, పబ్లిక్ పార్టనర్ షిప్ (పిపిపిపి)తో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరినీ ఆర్థికంగా సుస్థిరపరిచేందుకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేశారు. రాష్ట్రంలో పేదరికం అనేది లేకుండా చేయడమే లక్ష్యంగా అభివృద్ధికి శ్రీకారం చుట్టేందుకు విజన్ రూపొందించారన్నారు.

ఏది ఏమైనా 2024లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. ఈ రోజు బీసీ కులాల నుండి తెలుసుకున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. అధికారంలోకి వచ్చాక పరిష్కరించే బాధ్యత తీసుకుంటా. 1995నుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అనుభవిస్తున్న 34 శాతం రిజర్వేషన్లు ఎందుకు తగ్గాయి? దేహీ అనే పరిస్థితి ఇకపై ఉండబోదు. నేను చేయకుంటే నన్ను ప్రశ్నించండి. నేను మన నాయకుడిని అడిగి సాధిస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు.

పొలిట్ బ్యూరో సభ్యులు **యనమల రామకృష్ణుడు** మాట్లాడుతూ జనాభాలో సగం ఉన్నప్పటికీ సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నాం. కారణం మనలో రాజకీయ చైతన్యం లేకపోవడం. చదువు లేకపోవడమే. భవిష్యత్ తరాలను చదివించుకుందాం. తెలుగుదేశం పార్టీకి వెన్నెముక బీసీలు అనడం కాదు బీసీలే తెలుగుదేశం పార్టీ గుండె. పేదలకు న్యాయం చేసిందే తెలుగుదేశం పార్టీ. ఆర్థిక వ్యవస్థలోనూ బీసీలు భాగస్వాములు కావాలి. అప్పుడే బీసీల్లో సుస్థిరత వస్తుందని పేర్కొన్నారు.

పొలిట్ బ్యూరో సభ్యులు **చింతకాయల అయ్యన్న పాత్రుడు** మాట్లాడుతూ 26 సంవత్సరాల వయసులో నన్ను ఎమ్మెల్యేని చేశారు. బీసీ నినాదంతో ఎన్నికల్లో అభ్యర్థుల్ని నిలబెట్టారు. బీసీలకు స్థాయి, గౌరవం ఇచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, మహిళలకు ఆస్తి హక్కు, విద్యా హక్కు, కూడు, గూడు, గుడ్డ నిర్ణయాలు తీసుకోవడానికి ముఖ్య కారణం ఎన్టీఆర్ కు రాజకీయాలు తెలియకపోవడమే. టిడిపి ఆదరణ పరికరాలిచ్చి బీసీలకు అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి హత్యలు చేస్తూ ఆనందిస్తున్నాడు. బీసీలు మాట్లాడితే కేసు, ప్రశ్నిస్తే కేసు, నిలదీస్తే కే సు అనేలా తయారయ్యారు.

రాష్ట్ర బీసీ మంత్రి ఎవరో ప్రజలకు తెలియదు. బీసీ మంత్రికి రాష్ట్రంలో ఎన్ని బీసీ కులాలున్నాయో తెలియదు. ఒక ఎంపీ ప్యాంట్ విప్పుతాడు. మంత్రి చొక్కా విప్పుతాడు. మంత్రులంతా దోపిడీ ఎలా చేయాలో ఆలోచించుకుంటున్నారు. మహిళా మంత్రి అసలు ఏ శాఖో ఆమెకే తెలియక రీల్స్ చేసుకుంటోందని ఎద్దేవా చేశారు. మంచి జరగాలని మనం తిరుపతికో, అన్నవరానికో వెళ్తాం. కానీ.. ఈ ముఖ్యమంత్రి కుటుంబం చంచల్ గూడ జైలుకు వెళ్తోంది. వైజాగ్‌ను రాజధాని అని చెప్పిన జగన్ కాలేజీలు, రైతు బజార్, కలెక్టర్ కార్యాలయం సహా అన్ని ప్రభుత్వ బిల్డింగులు తాకట్టు పెట్టేశాడు. చివరికి మద్యాన్ని తాకట్టు పెట్టి రూ.40వేల కోట్లు అప్పులు తెచ్చిన దుర్మార్గపు ముఖ్యమంత్రిని ఇక్కడే చూస్తున్నాం. అందుకే కలిసి ముందుకు వెళ్దాం. బీసీల సత్తా చాటుదాం. అండగా నిలిచే చంద్రబాబుని, ఆదరించే టీడీపీ గెలిపించుకుందాం.

మాజీ శాసనసభ్యులు **వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)** మాట్లాడుతూ ప్రశ్నించేవారిపై, గొంతెత్తే వారిపై కేసులు పెడుతున్న జగన్ రెడ్డికి బీసీల సత్తా ఏంటో చాటి చెప్పాలి. బలహీన వర్గాల ఆవేదనలను ఉద్యమస్థాయిలో తీసుకెళ్లినపుడు మాత్రమే హక్కుల్ని సాధించుకోగలం అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ **అదిరెడ్డి అప్పారావు** మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం ఏ ప్రభుత్వంలోనూ జరగనంత ద్రోహం జగన్ రెడ్డి హయాంలో బీసీలకు జరిగింది. పదవుల పేరుతో దగా చేస్తున్నారు. అసైన్డ్ భూములు లాక్కున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి కళ్లు బైర్లు కమ్మేలా బీసీలు తీర్పు ఇవ్వబోతున్నారన్నారు. చట్ట సభల మెట్లు ఎక్కని బీసీ కులాలన్నింటినీ చట్ట సభల్లో అవకాశం కల్పించినపుడే బీసీలకు అసలైన సాధికారిత లభించినట్లు. కుల సమస్యలపై చర్చించాలి.

శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ **రెడ్డి సుబ్రహ్మణ్యం** మాట్లాడుతూ జనాభాలో సగం ఉన్న బీసీలు ఎందుకు వెనుకబడిపోయారో ఆలోచించుకోవాలి. కులం యాదృచ్ఛికం. దాన్ని ప్రభుత్వాలే పారద్రోలేలా చర్యలు తీసుకోవాలి. బీసీలకు న్యాయం జరిగింది ఎన్టీఆర్.. చంద్రబాబు, టీడిపి హయాంలోనే. ఒక్క ఛాన్స్ అన్న జగన్ రెడ్డి 17వేల పదవులు దూరం చేశాడు. బీసీలకు జగన్ రెడ్డి చేసిన దగాపై రచ్చబండలో చర్చిద్దాం. ఉద్యమించి హక్కుల్ని సాధించుకుందాం అన్నారు.



అనంతరం 10 తీర్మానాలను తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ప్రవేశపెట్టారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, కేఎస్ జవహర్, పత్తిపాటి పుల్లారావు, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, పిల్లి అనంతలక్ష్మి, జోతుల నెహ్రూ, మాజీ శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్ర రావు , కాకినాడ పార్లమెంటు అధ్యక్షులు జోతుల నవీన్, బీసీ సాధికార సమితి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర, ఏలూరు పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి, నరసాపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కర్నేను గౌరు నాయుడు, అమలాపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు వాడ్రేవు వీరబాబు, రాజమండ్రి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పితాని శివరామకృష్ణ, కాకినాడ పార్లమెంట్ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, బీసీ సాధికార సమితి జోన్ 1 కో ఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు, శెట్టిబలిజ సాధికార సమితి కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, గౌడ సాధికార కన్వీనర్ అశోక్ గౌడ్, పెరికి సాధికారి సమితి కన్వీనర్ వనపర్తి బద్రి, భట్రాజ సాధికార సమితి కన్వీనర్ ప్రసన్నాంజనేయ రాజు, శ్రీశయన సాధికార సమితి కన్వీనర్ పట్నాల వెంకటేశ్ బాబు, మేదర సాధికార సమితి కన్వీనర్ దూళిపాళ్ల ఏసుబాబు, ఎంబీసీ సాధికార సమితి కన్వీనర్ పెంద్ర రమేష్, నూర్ బాష సాధికార సమితి కన్వీనర్ సుబాన్ ఇతర బీసీ నేతలు పాల్గొన్నారు.

ప్రత్యేకం

చైతన్యరథం

# నేరాలు, అవినీతి తప్ప జగన్‌కు ఏం తెలుసు

నేరాలు, అవినీతి తప్ప జగన్‌కు ఏం తెలుసు. తనక్రిమినల్ మైండ్‌తో 4 ఏళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనంచేశాడు. 31 కేసులున్న జగన్, 30ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాడా? నా వెంట్రుక పీకలేరు అని విర్రవీగిన జగన్ వెంట్రుకలు 108 నియోజవర్గాల ప్రజలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీకేశారు. అహంకారికి అధికారమిచ్చిన ఫలితాన్ని ప్రజలు, రాష్ట్రం అనుభవిస్తున్నాయి.

**క్రైమ్, కరెప్షన్ తో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, ఏపీ కంటే బీహార్ నయమనుకునే పరిస్థితి ఏర్పడిందని, బీహార్లో పాలన మెరుగుపడితే, రాష్ట్రంలో దురదృష్టకరపాలన సాగుతోం దని, ఒకవైపు మీ బిడ్డనుఅంటూనే, మరోపక్క దుష్టచతుష్టయం అని ముఖ్యమంత్రి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టంచేశారు.** మంగళగిరిలోని పార్టీ జాతీయ



కార్యాలయంలో శనివారం ఇతర టీడీపీనేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడాతూ 31కేసులున్న జగన్, రాష్ట్రాన్ని 30ఏళు పరిపాలిస్తానని చెప్పడం సిగ్గుచేటన్నారు. "జగన్ బరితెగించి మాట్లాడుతున్నాడు. 11 సీబీఐకేసులు, 7ఈడీకేసులు, కిందకోర్టుల్లో 13కే సులు మొత్తంకలిపి 31కేసులున్న జగన్, తాను రాష్ట్రాన్ని 30ఏళ్లపాటు పాలిస్తాననిచెప్పడం సిగ్గుచేటు. సింగిల్ గా వస్తాను.. మీరు సింగిల్ గా రావాలంటున్న జగన్ నిజంగానే సింగిల్ అయ్యాడు. అమ్మ వెళ్లిపోయింది. చెల్లి లేదు. మరోచెల్లి జగన్ పైన, అతనిబృందంపైనే కేసులు పెట్టి, న్యాయస్థానాల్లో పోరాడుతోంది. తమ్ముడు సొంతబాబాయ్ ని చంపిన కేసులో ఇరుకు న్నాడు.మరో బాబాయ్ ఇప్పటికే జైల్లో ఉన్నాడు. ఇలా అందర్నీ పోగొట్టుకున్న జగన్ నిజం గానే ఒంటరివాడు అయ్యాడు. ఇప్పటికే జగన్ సింగిల్ కాదని 108 నియోజకవర్గాల ఓటర్లు తేల్చేశారు. గూగుల్ లో 6093 అని కొడితే జగన్ నిజస్వరూపం తెలుస్తుంది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఎన్ని తప్పుడు కేసులు టీడీపీనేతలు, కార్యకర్తలపై పెట్టాడో చెప్పాల్సిన పనిలేదు. సొంతపార్టీ ఎమ్మెల్సీ దళితయువకుడిని చంపి, జైలుకెళ్లి తిరిగొస్తే అత నికి ఘనస్వాగతం పలికారు. కోడికత్తి డ్రామాలో భాగస్వామి అయిన శ్రీనివాస్ ఫ్యాన్ పార్టీ అభిమాని అని ఎన్.ఐ.ఏ తేల్చింది. ఆకేసులో కోర్టువాయిదాలకు కూడా హాజరుకాని స్థితిలో జగన్ ఉన్నాడు. తాను పెట్టినకేసుల్లో తానే కోర్టులకు వెళ్లకుండా ముఖంచాటేస్తున్నాడు. గూగుల్‌లో 6093 అని కొడితే, జగన్మోహన్ రెడ్డి నిజస్వరూపం తెలిసిపోతోంది. జగన్ తాతయ్యది హత్య, బాబాయ్ ది హత్య, మామయ్యది అనుమానాస్పద మృతి, చిన్నాయన భాస్కర్ రెడ్డి అరెస్ట్, రేహోమాపో తమ్ముడి అరెస్ట్, జగన్ ప్రియశిష్యుడు శంకర్ రెడ్డి 22నెలలుగా జైల్లోనే ఉన్నాడు. అదీ జగన్ పరిస్థితి. చంద్రబాబుని రజనీకాంత్ మెచ్చుకున్నాడని, జగన్ తనమంత్రులతో ఇష్టమొచ్చినట్టు తిట్టించాడు. జగన్ ను పొగిడేవాడు లేడు. 31 క్రిమినల్ కేసులున్నాయని, 16నెలలు జైల్లో ఉండివచ్చాడని పొగడాలా? మా పరిస్థితి ఎలా ఉందో తలైవా రజనీకాంత్ చెప్పారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా రాష్ట్రానికి వచ్చిన రజనీకాంత్, చంద్రబాబుని, ఆయనపాలనని మెచ్చుకుంటే, జగన్ తనమంత్రులతో ఇష్టమొచ్చినట్లు తిట్టించాడు. జగన్ ను పొగిడేవాడు లేడు. పొగడటా నికి ఏమైనా ఉంటేకదా! 31కేసులు, క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ తప్ప జగన్ కు ఏముంది? 31 కేసులు పెట్టుకొని, 16నెలలు జైల్లో ఉండొచ్చి, 30ఏళ్లు పరిపాలిస్తానని సిగ్గు, శరంలేకుండా మాట్లాడుతున్నాడు. నా వెంట్రుక పెరకలేరు అన్నాడు. 108 నియోజకవర్గాలప్రజలు ఇప్ప టికే పెరికి చూపించారు. రాష్ట్రంలో మైనింగ్ చట్టం జగన్ కాళ్లకింద నలిగిపోతోంది. రాష్ట్రంలో మైనింగ్ చట్టం జగన్ కాళ్లకింది నలిగిపోతోంది. సిలికా, గ్రానైట్, ఇతరఖనిజాల దోపి డీలో జగన్ మునిగితేలుతున్నాడు. ఈ విధంగా అడ్డగోలుగా ప్రజలసొమ్ము, రాష్ట్రసంపద దిగ మింగుతున్నాడు. ఇద్దరు కూతుళ్లున్న జగన్ , ఈవిధంగా డబ్బుదోచేసి ఏంచేసుకుంటాడు? రూ.43వేలకోట్లను జగన్ దోచుకున్నాడని సీబీఐ ఛార్జ్ షీట్ వేసినా, సిగ్గులేకుండా పంచతం త్రం కథలు చెబుతున్నాడు. జగన్ అరాచకాలు, కిరాతకాలు ఇంకసాగవు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకపోయినా, రాజ్యాంగానికి విలువలేకున్నా కేంద్రం ఎందుకు స్పందించదు? తాడేపల్లి ఫైల్స్ అని సినిమాతీస్తే, తాడేపల్లి ఫైల్స్ -1, 2, 3, 4 అని తీసినా జగన్ చరిత్ర, మరీ ముఖ్యంగా ఆయన రక్తచరిత్ర చెప్పడానికి సరిపోవు. దర్శకులు ఎవరూ సరిపోరు. మా పార్టీ వారిపై దాడిచేస్తూ తిరిగివారిపైనే తప్పుడుకేసులు పెడుతున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికిబట్టకట్టడంలేదు. రాజ్యాంగానికి విలువలేదు. రాష్ట్రంలో ఇంతజరుగుతున్నా కేంద్రం స్పందించదు. రాష్ట్రంలో దేనికి విలువ ఉందో కేంద్రంచెప్పాలి. 14వ, 15వ ఆర్థికసంఘానికి విలువలేదు. సర్పంచ్ లు మేం ఎందుకుపనికిరానివాళ్లమై పోయామని మొత్తుకుంటున్నా రు. కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీ పాపాలు పండాయని గుర్తుంచుకోండి. మా పెద్దాయన శతజయంతి ఉత్సవాలు ముగిసేసమయానికి మీకు, మీప్రభుత్వానికి మూ డుతుంది. ప్రజలు మీకు తగినగుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్ రౌడీయిజం, అరాచకాలు, కిరాతకం ఇంకసాగదు. జగనన్నే మా నమ్మకం అనేస్టిక్కర్లు ఇళ్లగోడలపై అతి కించడం కాదు. ఆస్టిక్కర్లను జగన్ చెల్లెళ్లు షర్మిల, సునీతలు వారిఇంటిగోడలపై అతింకిం చుకుంటే, అప్పుడు అతన్ని నమ్మాలో లేదో ప్రజలుకూడా ఆలోచిస్తారు."

**4ఏళ్లలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాలతో రూ.లక్షా27వేలకోట్లు కొట్టేసిన, అసలు సిసలు ఆర్థిక ఉగ్రవాది జగన్ : కాలవ శ్రీనివాసులు.**



"జగన్ ఒక ఆర్థికనేరస్తుడు. కొందరు ఆర్థికఉగ్రవాది అంటారు. మరికొందరు తండ్రి అధికా రా న్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్లు సంపాదించాడంటున్నారు. సీబీఐ స్వయంగా రూ.43వేలకోట్లు జగన్ దోచేశాడని నిగ్గుతేల్చింది. అహంకారికి అధికారమిస్తే ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదం. ఈ విషయం పెద్దలు ఎప్పుడో చెప్పారు. అహంకారి, ఆర్థికఉగ్రవాది అయిన జగన్ రాష్ట్ర దుర దృష్టంకొద్దీ ముఖ్యమంత్రి అయ్యాడు. వ్యవస్థలను సర్వనాశనంచేస్తూ విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నాడు. రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కు సంబంధించే రూ.లక్షా27వేలకోట్ల దోపిడీ జరిగింది. అవికాక 13 అంశాల్లో జగన్, అతని అనుచరులు, మంత్రులు, మెజారిటీ ఎమ్మెల్యేలు యథేచ్ఛగా ప్రజాధనాన్ని దోచేశారు. జగన్ తీసుకొచ్చిన సెంటుపట్టాపంపిణీ పథకమే పెద్దకుంభకోణం. దానిలో రూ.7వేలకోట్లు దోచేశారు. అవికాక రాష్ట్రంలోని భూముల్ని, విశాఖపట్నంలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్ని కొల్లగొట్టారు. వేలఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. ఇవన్నీ కలిపితే కేవలం భూములద్వా రానే జగన్, అతనిప్రభుత్వం రూ.40వేలకోట్లు దోచేసింది. 4ఏళ్లలో ఇసుకమాఫియాతో రూ.10వేలకోట్లు కాజేశారు. మైన్స్ దోపిడీకి అంతేలేదు. జగన్మోహన్ రెడ్డి తమ్ముడినుంచి వై.వీ.సుబ్బారెడ్డి వరకు ఎన్నో పెద్దతలకాయలు మైనింగ్ మాఫి యాలో ఉన్నాయి. అటవీచట్టాలు, గిరిజన చట్టాలను ఉల్లంఘించి యథేచ్ఛగా సాగించిన మైనింగ్ దోపిడీలో రూ.35వేలకోట్లు కొల్లగొట్టారు. మద్యం కుంభకోణం ద్వారా జగన్ , అతని ప్రభుత్వంలోని వారు రూ.40వేలకోట్లు దిగమింగా రు. ఈ నాలుగువిభాగాల్లోనే రూ.లక్షా27వేలకోట్లు కొట్టేసిన జగన్ ఆర్థికఉగ్రవాది కాదా?

జగన్ అవినీతికేసులవిచారణ సందర్భాల్లో సుప్రీంకోర్టు, న్యాయమూర్తులు చేసినవ్యాఖ్యలే జగన్ దోపిడీకి నిలువెత్తు నిదర్శనం. జగన్ కేసులు విచారణకు వచ్చినసందర్భాల్లో గానీ, 2012లో బెయిల్ కోసం జగన్ పిటిషన్లు వేసిన సందర్భంలోగానీ న్యాయస్థానాలు చేసిన వ్యాఖ్యలు జగన్ ఆర్థికనేరాలకు నిదర్శనాలు గా నిలిచాయి. "ఒకవ్యక్తి కేవలం 10సంవత్సరాల్లో వేలకోట్లు ఎలాసంపాదించాడు.. దర్యాప్తు పూర్తయ్యేవరకు బెయిల్ ఇవ్వడం సాధ్యంకాదు"అని 2012 అక్టోబర్ 5న సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆఫ్తాబ్ ఆలం గారు, 2012 సెప్టెంబర్ 14న "ఇంత తక్కువ వ్యవధిలో రూ.43వేలకోట్లు ఎలా వచ్చాయి." అని వ్యాఖ్యానించారు. అలానే "ఆర్థిక నేరాలు దేశఆర్థిక ఆరోగ్యానికి పెనుప్రమాదంగా పరిణమించాయి." అని స్వయంగా సుప్రీంకోర్టే చెప్పింది. సుప్రీంకోర్టు, న్యాయమూర్తులు ఇన్నివ్యాఖ్యలు చేసిన నేపథ్యంలోనే 2013 సెప్టెంబ ర్ 23న బెయిల్ పై విడుదలైన ఒకవ్యక్తి ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు.

లక్షా27వేలకోట్ల జగన్ దోపిడీ నిజం. సాక్ష్యాలు, ఆధారాలు లేకుండా టీడీపీ మాట్లాడదు.

తన మనస్తత్వాన్ని, ఆలోచనల్ని, నేరగ్రస్త వ్యవహారాల్ని ఎక్కడా మానుకోకుండా, వాటన్నిం టినీ విస్తృతంచేసి ఇప్పుడు రాష్ట్రాన్ని లూటీచేస్తున్నాడు. గతంలో జగన్ రూ.లక్షకోట్లుకొట్టేశా డనిచెప్పాము. సీబీఐ అనేక అంశాల్ని పరిగణనలోకి తీసుకొని రూ.43వేలకోట్లు కొట్టేశాడు అని తేల్చింది. ఈనాడు జగన్ రూ.లక్షా27వేలకోట్లు కొట్టేశాడు అని చెబుతున్నది కూడా వా స్తవం. మేం ఆధారాలులేకుండా మాట్లాడం. జరుగుతున్నదోపిడీ, మార్కెట్ రేట్లకు విక్రయిస్తు న్నధరలకు మధ్యవ్యత్యాసం గమనిస్తే మేంచెప్పిన నాలుగుఅంశాల్లో రూ.లక్షా27వేలకోట్ల దోపిడీ జరిగింది. విచ్చలవిడిగా ప్రజాధనం దోచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్ కు ఒక్క క్షణం కూడా ముఖ్యమంత్రి కుర్చీలోకూర్చునే అర్హతలేదు. సరస్వతి పవర్ కు ముఖ్యమంత్రి హోదాలో జగన్ నీళ్లు కేటాయించుకున్నాడు. జీవితకాలం నీటిసరఫరా జరిగేలా, స్వీయప్రయోజనాలకోసం ఆర్డర్లు ఇచ్చాడు. సరస్వతి పవర్ లోజరిగిన వ్యవహా రమే జగన్ దోపిడీ కి పెద్దసాక్ష్యం. జగన్ఇప్పటికే దర్యాప్తుసంస్థల విచారణలో దోషిగా నిలిచాడు. న్యాయస్థానాలు అతన్ని దోషిగా తేల్చడానికి ఎక్కువ సమయం పట్టదు. అడుగ డుగునా ఆర్థికనేరాలకు పాల్పడుతూ, విచ్చలవిడిగా ప్రజాధనందోచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి ఒక్కక్షణంకూడా ముఖ్యమంత్రి కుర్చీలోకూర్చునే అర్హతలేదు. జగనాసుర రక్త చరిత్రతోపాటు, జగనాసుర అవినీతిచరిత్రను కూడా ప్రజల్లోకి ప్రబ లంగా తీసుకెళ్లి, వారిని చైతన్యవంతుల్ని చేసి, ప్రజాస్వామిక శక్తుల్నికూడగట్టి, తెలుగుదేశం పార్టీ రాజీలేని పోరాటంచేస్తుంది."

**క్రైమ్స్, కరప్షన్ చేయాలనుకునేవారికి జగన్ అతిపెద్ద కేస్ స్టడీ. తనచేతికి మట్టి అంటకుండా నేరాలు, అవినీతిచేయడంలో జగన్ దిట్ట : నిమ్మల రామానాయుడు.**

"ప్రపంచంలోనే అత్యంత చాకచక్యమైన క్రిమినల్ జగన్.



అతని చరిత్ర, అతని అవినీతి అంతా మిక్కిలి ఆసక్తికరం. తనచేతికి మట్టిఅంటకుండా నేరాలు, దోపిడీచేయడంలో జగన్ దిట్ట. తన కుటుంబసభ్యుల్నికూడా అలానే వాడుకొని వదిలేశాడు. క్రిమినల్, కరప్షన్ చేసేవారికి జగన్ పెద్దకేస్ స్టడీ. ఆయనక్రిమినల్ చరిత్రకు పెద్ద ఉదాహరణ సొంతబాబాయ్ ని అత్యంతకిరాతకం గా చంపి, శవరాజకీయాల్లో తానే నేర్పరినని రుజువు చేసుకున్నడు. మృతదేహంపై ఉన్న గాయాలకు కట్లుకట్టించి, కుట్లువేయించి, శవాన్ని ఫ్రీజర్ బాక్స్ లోపెట్టిం చి, పూలదండలతో అలంకరించి, గొడ్డలిపోటుని గుండెపోటుగా మార్చిన వ్యక్తి రాష్ట్రానికి ము ఖ్యమంత్రిగా అవసరమా అని ప్రజలు ఆలోచించాలి. బాబాయ్ ని హత్యచేశారని ప్రజలంతా అనుకుంటుంటే, దానికిమసిపూసి మారేడుకాయచేసి, నారాసుర రక్తచరిత్ర అని ప్రజల్ని నమ్మించే ప్రయత్నంచేశారు. వివేకాను హత్యచేసినప్పుడు (తరువాయి VIIIలో)

# నేరాలు, అవినీతి తప్ప జగన్‌కు ఏం తెలుసు

(VII పేజీ తరువాయి)

సీబీఐ విచారణ కావాలని కోరిన జగన్ , ముఖ్యమంత్రి అయ్యాక కోర్టులో వేసిన పిటిషన్ వెనక్కుతీసుకున్నాడు. చంద్రబాబు గారు హత్యకేసుదర్యాప్తుకోసం నియమించిన సిట్ ను నీరుగార్చాడు. సిట్ కు నేత్రత్వం వహి స్తున్న డీఐజీస్థాయి అధికారిని తప్పించి, ఎస్పీస్థాయి అధికారిని నియమించాడు. కేసువిచా రిస్తున్న సీబీఐ అధికారిపైనే తప్పుడుకేసులు పెట్టించాడు. వివేకాహత్యకేసువిచారణలో సీబీ ఐ రోజురోజుకో హంతకుడిని ప్రజలముందు పెడుతూ విచారణ సాగిస్తోంది.

సీబీఐ అవినాశ్ రెడ్డి అనే తీగలాగితే తాడేపల్లి డొంక కదిలింది. తనను తాను కాపాడుకోవడాని కి చనిపోయిన సొంతబాబాయ్ వ్యక్తిత్వాన్ని కూడా మంటగలిపేందుకు వెనుకాడని స్వభావ మున్న జగన్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అవసరమా?

సీబీఐ అవినాశ్ రెడ్డి తీగలాగితే, తాడేపల్లి డొంక కదిలింది. జగన్ రెడ్డి, ఆయనసతీమణి భారతి రెడ్డికి హత్యజరిగిననాటి రాత్రి అవినాశ్ రెడ్డి ఫోన్లుచేసి మాట్లాడాడని సీబీఐ తేల్చింది. దాంతో జగన్, అవినాశ్ రెడ్డిని రక్షించే కుట్రకు తెరలేపాడు. అందుకే ఆఘమేఘాలమీద ప్రత్యేకవిమా నంలో ఢిల్లీకి పరుగులుపెట్టాడు. వివేకాహత్యకేసునుంచి తాను బయటపడటంకోసం ఆఖరికి జగన్, చనిపోయినవ్యక్తి క్యారెక్టర్ ను దిగజారుస్తున్నాడు. సునీల్ యాదవ్ తల్లితో వివేకాకు అక్రమసంబంధం ఉందని, ఉమాశంకర్ రెడ్డి భార్యతో అక్రమసంబంధం ఉందని అఫిడవిట్లు వేయించే దుస్థితికి జగన్ వచ్చాడు. సునీల్ యాదవ్, ఉమా శంకర్ రెడ్డిల కుటుంబంలోని వారితో వివేకాకు అక్రమ సంబంధముంటే, వారినే కాపాడటానికి జగన్ కోర్టుల్లో తప్పడు పిటిషన్లు వేయిస్తూ, నిమిషానికి లక్షలు తీసుకునేన్యాయవాదుల్ని ఎందుకు నియమించాడు ? ఆఖరికి వివేకాకుమార్తె డాక్టర్ సునీతే ఆస్తికోసం తనతండ్రిని చంపింది అనేంత నీచస్థితికి జగన్ వచ్చాడు. జగన్ వ్యాఖ్యల్ని ఆయనసొంతచెల్లి షర్మిలే తీవ్రంగా ఖండించింది. ఇలాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అవసరమా అని ప్రజలు ఆలోచించుకోవాలి.

కేవలం మద్యం అమ్మకాలతోనే జగన్ 4ఏళ్లలో రూ.40వేలకోట్లు కొట్టేశాడు.

నేరాలే కాదు కరప్షన్ (అవినీతి)లో కూడా జగన్ తనకుతానే సాటి. 2019 జూన్ నుంచి 2023 మార్చివరకు రాష్ట్రంలో రూ.92.240కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. కానీ అనధికా ర లెక్కలప్రకారం రూ.లక్షా 22వేలకోట్ల విక్రయాలు జరిగినట్టు తెలుస్తోంది. మద్యం విక్రయా ల్లోనే జగన్ దాదాపు రూ.30వేలకోట్లు జగన్ కొట్టేశాడు. వాటికి అదనంగా కమీషన్ల రూపంలో మరో రూ.10వేలకోట్లుకలిపి మొత్తంగా జగన్ మద్యం అమ్మకాలతోనే రూ.40వేలకోట్లు కాజే శాడు. పేదల జేబులతోపాటు, వారిప్రాణాలు కూడా జగన్ కొట్టేస్తున్నాడు. ఇలాంటి మోసకారి ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా? మద్యం ఆదాయాన్ని 15ఏళ్లపాటు తాకట్టుపెట్టి రూ.25 వేలకోట్ల అప్పులుతెచ్చాడు. మహిళల మాంగల్యాలు తాకట్టుపెట్టి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన మహిళాద్రోహి జగన్. మద్యంపై వచ్చే ఆదాయంతోనే అమ్మఒడి, ఆసరా, పింఛన్ పథ కాల్ని జగన్ అమలుచేస్తున్నాడు. దానికి సంబంధించి ఏకంగా అసెంబ్లీలోనే బిల్లుపెట్టాడు.

జగన్ కు నెలనెలా ఇసుక దోపిడీ కప్పంకట్టలేక ప్రేమరాజ్ అనేవ్యక్తి ఆత్మహత్య చేసుకున్నా డు. జగన్ ఇసుకదోపిడీ వందలాది భవననిర్మాణ కార్మికులు ఉసురుతీసింది.

ఇళ్లస్థలాల ముసుగులో ఎందుకూపనికిరాని సెంటుపట్టాలు, ముంపుప్రాంతాల్లో ప్రజలకు ఇచ్చి, వైసీపీనేతలు కొండంత దోపిడీచేసి, పేదలకు గోరంతన్యాయం చేశారు. నూతన ఇసుక పాలసీ తీసుకొచ్చి, దాన్నికూడా ఆదాయవనరుగా మార్చి వందలాది భవననిర్మాణ కార్మికు ల ఉసురుతీశాడు. తనబినామీ సంస్థ జేపీ పవర్ వెంచర్స్ కు రాష్ట్రంలోని 384 ఇసుక ర్యాం పుల్ని కట్టబెట్టిన జగన్, యథేచ్ఛగా ఇసుకదోపిడీకి పాల్పడుతున్నాడు. 4ఏళ్లలో ఇసుక ద్వారానే వేలకోట్లు కొట్టేశాడు. రాష్ట్రంనుంచి రోజుకి 2వేలలారీలఇసుక ఇతరరాష్ట్రాలకు తరలి పోతోంది. గోదావరిజిల్లాల్లో నెలనెలా జగన్ కు ఒక్కోఇసుకరీచ్ నుంచి నెలకు రూ.22కోట్లు కప్పంకట్టాలి. 1వ తేదీన ఠంఛన్ గా కప్పంకట్టాల్సిందే. ఆ విధంగా సరైనసమయంలో రూ.22 కోట్లుకట్టలేక, అధికారపార్టీ వేధింపులు భరించలేక ప్రేమరాజ్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసు కున్నాడు.

16నెలలు జైల్లో ఉన్నవ్యక్తి, 11 ఛార్జ్ షీట్లలో ఏ1గా ఉన్నవ్యక్తి, 10 సంవత్సరాలనుంచి బెయిల్ పై బయటున్న వ్యక్తి, 29రాష్ట్రాలముఖ్యమంత్రులకంటే అత్యంతధనవంతుడైన వ్యక్తి.. ఇన్ని గొప్పతనాలు జగన్ రెడ్డికే సాధ్యం. ఇలాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే ప్ర పంచానికి ఎలాంటి సంకేతాలువెళతాయో ప్రజలే ఆలోచిందాలి."

**అభివృద్ధిలో ముందుండాల్సిన రాష్ట్రాన్ని, అవినీతి, నేరాల్లో ముందుఉంచిన ఘనుడు జగన్ : కొనకళ్ల నారాయణరావు.**



"జగన్ ముఖ్యమంత్రి కాకముందే ఆర్థిక నేరస్థుడిగా 16నెలలు జైల్లో ఉండివచ్చాడు. దానికం టే ముందు పరిటాలరవి హత్యకేసులో ముద్దాయి. అతన్ని కాపాడటానికి చాలాశ్రమపడాల్సి వచ్చిందని గతంలో ఉమ్మడిరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి ఒకసందర్భంలో చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ముఖ్యమంత్రే, నియంత్రత్వ పాలనతో, క్రిమినల్ మనస్తత్వంతో ప్రశ్నించేవారిని బలిచేస్తూ, రాష్ట్రాన్ని దోచేస్తున్నాడు. రాష్ట్రపరువు ప్రతిష్టల్ని ది గజార్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. అభివృద్ధిలో ముందుండాల్సిన రాష్ట్రాన్ని, అవినీత, అరాచకా ల్లో ముందుంచిన ఘనుడు జగన్. అలాంటి వ్యక్తిని మరలా ప్రజలు ఎన్నుకోవాలా?

సొంత బాబాయ్ ని చంపేసి గుండెపోటు అనిచెప్పాడు. వివేకానందరెడ్డి హత్యజరిగినప్పుడు సీబీఐ విచారణకోరిన జగన్, ముఖ్యమంత్రికాగానే వద్దనుకున్నాడు. ఇప్పటికీ వివేకాహత్య కేసునుంచి తనతమ్ముడిని కాపాడుకోవడానికి ఎన్నోప్రయత్నాలుచేస్తున్నాడు. నేరాలు, అవి నీతే జగన్ ధ్యేయం. ఆరెండే అతన్నినడిపించే ఇంధనాలు. అలాంటి వాడిని ముఖ్యమంత్రిని చేస్తే ఏమవుతుందో ఇప్పటికే చాలావరకు ప్రజలకు అర్థమైంది. నేరసామ్రాజ్యాన్ని నెలకొల్పి దాని ముసుగులో రాష్ట్రాన్నిదోచుకుంటున్న జగన్, అతని ప్రభుత్వం, పార్టీవారిని ప్రజలే తరి మికొట్టాలి. రాష్ట్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు నడుంబిగించాల్సిన సమ యం వచ్చింది."

**అక్కచెల్లెమ్మలకు అండగా ఉండటమంటే వారిసొమ్ము తినడమా జగన్ రెడ్డి?, డ్వాక్రా మహిళల సొమ్ముతింటున్న జగన్ బతికి బట్టకడతాడా? : వంగలపూడి అనిత.**



"జగనాసుర రక్తచరిత్ర గురించి చెప్పాలంటే పుస్తకాలు సరిపోవు, గ్రంథాలు వేయాల్సిందే. జగన్ ను నమ్మి ఒక్కఛాన్స్ ఇచ్చిన పాపానికి రాష్ట్రంలోని ఆడబిడ్డల మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఇంట్లో బతకలేక, బయటకురాలేక, కుటుంబాన్ని పోషించు కోలేక, బిడ్డల్ని పెంచలేక నానాఅవస్థలుపడుతున్నారు. భర్తలు కళ్లముందే కల్తీమద్యం తాగు తుంటే, ఉపాధి, ఉద్యోగాలులేక బిడ్డలు గంజాయికి బానిసలైతే ఆడబిడ్డలు ఎలా సంతోషంగా ఉంటారో జగన్మోహన్ రెడ్డే చెప్పాలి. మద్యపాననిషేధం చేస్తానని చెప్పి మహిళల జీవితాల్ని నాశనంచేసిన జగన్ ను మించిన రాక్షసుడు, కీచకుడు ఎక్కడా ఉండడు.

మద్యపాననిషేధం అనిచెప్పి జగన్ మహిళల్ని మోసగించాడు. మహిళల్ని మోసగించడం జగన్ ఇప్పటివరకు చేసిననేరాల్లోనే అతిపెద్దనేరం. వారిని అడ్డంపెట్టుకొనే జగన్ తనరాజకీ యాలు చేస్తున్నాడు. జగన్ పార్టీకి చెందిన 5గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలపై మహిళ లపై దురాగతాలకు పాల్పడిన కేసులున్నాయి. అలాంటి వారిని ప్రోత్సహిస్తున్న జగన్ మహి ళల్ని ఉద్ధరిస్తాననడం సిగ్గుచేటు. జగన్ కీచకపాలనలో మహిళలపై రోజుకి 3 అఘాయిత్యా లు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రతి 8గంటలకు మహిళలు, చిన్నారులపై ఒక అఘాయిత్యం జరుగుతోంది. నేషనల్ క్రైమ్ రిపోర్ట్ ప్రకారమే ఈ వాస్తవాలు చెబుతున్నాం. పార్లమెంట్ సాక్షి గా కేంద్రమే ఈ వాస్తవాలు బయటపెట్టింది. జగన్ కేబినెట్ లోని మంత్రులే మహిళల్ని అసభ్య కరంగా దూషిస్తారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు మహిళల్ని అవమానిస్తున్నారు. ఇలాంటి ప్రభు త్వాన్ని నడుపుతున్న జగన్ ను మహిళలు నమ్మాలా?

మద్యపాననిషేధం అమలు చేస్తా నని చెప్పిన జగన్, నవరత్నాల లోగోలో దానికి స్థానమే లే కుండా చేశాడు. ఒకరోజు రాష్ట్రంలో మద్యం అమ్మితే తాడేపల్లిలోని భారతిఖాతాకు రూ.28కోట్లు పోతున్నాయి. మద్యం అమ్మకా లను బడ్డీకొట్లలోకూడా కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగనే. కొన్నాళ్లలో ఇంటింటికీ మద్యం పథకాన్ని అమలుచేసినా చేస్తాడు. మద్యం అమ్మకాలపై రోజుకి రూ.28కోట్లు కొట్టేస్తూ, ఆడబిడ్డల మానప్రాణాలు హరిస్తున్న జగన్ కంటే కీచకుడు, దుర్మార్గుడు, రాక్షసుడు ఎవరైనా ఉంటారా? జగనాసుర రక్తచరిత్రే జగన్ ఎలాంటి వాడో చెబుతుంది.

ఆసరా పథకం కింద మహిళల అకౌంట్లలో డబ్బులువేశానంటున్నాడు. ఆయన బటన్ నొక్కి న తర్వాత మహిళల అకౌంట్లలో రూపాయి పడలేదు.

డ్వాక్రామహిళల సొమ్మునికూడా కొ ట్టేస్తున్న ఏకైకముఖ్యమంత్రి జగన్ ఒక్కడే. ఆడిటింగ్ పేరుతో ప్రతిడ్వాక్రాగ్రూప్ నుంచి జగన్ రూ.1000కొట్టేస్తున్నాడు. టీడీపీప్రభుత్వంలో ప్రభుత్వసొమ్ముతోనే డ్వాక్రా సంఘాల ఆడిటింగ్ నిర్వహించారు. సభ్యుల నుంచి డబ్బు తీసుకోలేదు.

మహిళా మార్ట్‌లు పెట్టడానికి కూడా జగన్ ప్రతి డ్వాక్రా సభ్యురాలి నుంచి రూ.300లు తీసుకుంటున్నాడు. ఆ విధంగా మహిళలనుంచే రూ.300కోట్లు కొట్టేసేందుకు జగన్ సిద్ధమయ్యాడు. ఆడబిడ్డల సొమ్ముతో మార్ట్ లు నువ్వుపెట్టేదేంటి జగన్ రెడ్డి? నువ్వుచెప్పే మార్ట్ లలోనే సరుకులు కొనాలని మహిళల్ని బెదిరించడం ఏమిటి? ఆ మార్ట్‌లలో సరుకులు ఎక్కువధర లకు అమ్మినా అక్కడే కొనాలనడం ఏమిటి? డ్వాక్రామహిళలకు రూ.3లక్షల వడ్డీలేని రుణా లిస్తానన్నహామీ ఏమైందో జగన్ చెప్పాలి. డ్వాక్రామహిళలకు చేస్తానన్న రుణమాఫీ ఊసే లేదు. ఆడవాళ్ల సొమ్ము తింటున్న జగన్ బతికి బట్టకడతాడా? ఆడబిడ్డల సొమ్ము తినడంతప్ప వారి రక్షణగురించి జగన్ ఏమాత్రం పట్టించుకోడు. మహిళల రక్షణలో విఫలమైన జగన్ ను నిలదీయడానికిముందు, ఆడబిడ్డలంతా ఆయన భార్య శ్రీమతిభారతిని నిలదీయాలి. ఆమెతన భర్త చొక్కాపట్టుకొని మహిళల్ని ఎందుకిలా వేధిస్తున్నావు అని నిలదీయాలి. జగన్ అరాచకపాలనకు ముగింపు పలకాల్సిన బాధ్యత మహిళలపైనే ఉంది."

**దళితుల సంక్షేమానికి బడ్జెట్లో నిధులుకేటాయించడం తప్ప, రూపాయి ఖర్చుచేయని ముఖ్యమంత్రి జగన్ ఒక్కడే. చంద్రబాబు దళితులకోసం అమలుచేసిన పథకాల్ని రద్దుచేసిన జగన్ ను మించిన దళితద్రోహి ఎవరుంటారు? : డోలా బాలవీరాంజనేయస్వామి.**



"దళితుల్ని నమ్మించి, వంచించి అధికారంలోకి వచ్చిన జగన్, అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ వారిని హింసిస్తూనే ఉన్నాడు. డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ పేరునికూడా తీసేసి విదేశీ విద్య పథకానికి జగన్ తనపేరుపెట్టుకోవడం అత్యంతదారుణం. రాజధాని అమరావతిలో చంద్రబాబునాయుడుగారు 125అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయాలని భావిస్తే, జగన్ అధికారంలోకి రాగానే దాన్ని విజయవాడలోపెడతాననిచెప్పి, దళితుల్ని వంచించాడు . రూ.33వేలకోట్ల ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లించిన దళితద్రోహి జగన్ 2014-18 మధ్యలో టీడీపీ ప్రభుత్వం

((తరువాయి IXలో)

# నేరాలు, అవినీతి తప్ప జగన్‌కు ఏం తెలుసు

(VIII పేజీ తరువాయి)

రూ.40,252కోట్లు దళితులసంక్షేమానికి కేటాయించి, రూ.37, 173కోట్లు ఖర్చుచేసింది. అంటే సుమారుగా 92శాతం ఖర్చుచేసింది. జగన్ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో దళితులకోసం రూ.60,207కోట్లు కేటాయించి, కేవలం రూ.30.008కోట్లు మాత్ర మే ఖర్చుపెట్టింది. పేరుకే బడ్జెట్లో నిధులు కేటాయించడం తప్ప, జగన్ వారికోసం ప్రత్యేకంగా ఎలాంటి ఖర్చుచేయలేదు. జగన్ కావాలనే చంద్రబాబు, లోకేశ్ లపై విషప్రచారంచేస్తున్నాడు. దళితుల్ని టీడీపీకి దూరంచేయడానికే జగన్, మంత్రి ఆదిమూలపుసురేశ్ లు యర్రగొండపా లెంలో చంద్రబాబు లక్ష్యంగా రాళ్లదాడిచేయించారు.

చంద్రబాబు దళితవిద్యార్థులకోసం అమలుచేసిన బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను జగన్ రద్దు చేశాడు. జగన్ నిర్వాకంతో 16లక్షలమంది దళితబిడ్డలు కార్పొరేట్ విద్యకు దూరమయ్యారు. ఎన్టీఆర్ దళితవిద్యార్థులకోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేస్తే, చంద్రబాబు వాటిసంఖ్య ను మరింత పెంచాడు. జగన్ రాగానే 4వేలమంది విద్యార్థులు విద్యకు దూరమయ్యేలా గురు కులపాఠశాల వ్యవస్థను నీరుగార్చాడు. ఎస్సీ కార్పొరేషన్ ను మూడుముక్కలుచేసిన జగన్ 4ఏళ్లలో దళితులకు రూపాయి ఇవ్వకుండా వారిని వంచించాడు. జగన్ ప్రభుత్వంలో పేదల బతుకులు దినదినగండంగా మారాయి. రోజుకి 7గురునిరుపేదలు ఆత్మహత్యలుచేసుకుంటు న్నారుఅన్న ఎన్.సీ.ఆర్.బీ నివేదికపై ముఖ్యమంత్రి ఏంసమాధానంచెబుతాడు?

సలహాదారుల్లో దళితులు, గిరిజనుల్ని నియమించకుండా, మేథావులు, సమర్థుల్నే నియమించామన్న జగన్ వ్యాఖ్యలు ఎస్సీఎస్టీలను ఘోరంగా అవమానించడమే. ఎస్సీల్లో సమర్థులు, మేథావులు అని జగన్ అసెంబ్లీలో మాట్లాడి, దళితుల్ని దారుణంగా అవ మానించాడు. ప్రభుత్వసలహాదారుల్లో ఎస్సీ, ఎస్టీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అసెంబ్లీ లో ప్రశ్నిస్తే, సమర్థులు, మేథావుల్నే సలహాదారులుగా నియమించామని జగన్ అనడం దళితుల్ని, గిరిజనుల్ని అవమానించడం కాదా? దీనిపై ప్రతిదళితుడు, గిరిజనుడు ఆలోచన చేయాలని కోరుతున్నాను. కపటప్రేమతో, కనిపించని సంక్షేమంతో జగన్ ఎస్సీఎస్టీలను ఎ క్కువకాలం మోసగించలేడు. చంద్రబాబు దళితుల్ని పారిశ్రామికవేత్తల్నిచేయడంకోసం తీసు కొచ్చిన నూతన పారిశ్రామికపాలసీని కూడా జగన్ రద్దుచేశాడు. కల్తీమద్యంతో దళితుల ఆరో గ్యంతో ఆటలాడుతూ, వారిప్రాణాలు తీస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ ఒక్కడే. నాలుగేళ్లలో జగన్ ఒక్కదళితవాడలో ఒక్కసిమెంట్ రోడ్డు వేశాడా? ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు తనపార్టీ వారు కాదని జగన్ అన్నాడు. ఆ ఓటర్లలో ఎక్కువమంది దళితులే ఉన్నారని జగన్ గ్రహిస్తే మంచిది. దళితులే జగన్ పతనానికి నాంది పలకబోతున్నారు."

**గిరిజనులకు తల్లిలాంటి ఐ.టీ.డీ.ఏ. ను జగన్ నాశనంచేశాడు. జగన్‌ను మించిన క్రూయల్ సీఎం మరొకరు ఉండరు. : గుమ్మడి సంధ్యారాణి.**



"జగన్మోహన్ రెడ్డిని మించిన క్రూయల్ సీఎం మరొకరు ఉండరు. నా గిరిజనులు, నా దళితులు అంటూనే జగన్ వారికి తీరని ద్రోహంచేస్తున్నాడు. అతనికి ఉపయోగపడితేనే ఏపథకం అయినా జగన్ అమలుచేస్తాడు తప్ప, ప్రజలకోసం చేయడు. తండ్రి చనిపోయినప్పుడు హెలి కాప్టర్ ప్రమాదంలో చనిపోయాడు.. చంపేశారని దీనాతిదీనంగా ఏడ్చిన జగన్, 2019లో అధికారంకోసం సొంతబాబాయ్ ని చంపించాడు. అలానే తనఅభిమానితో కోడికత్తి డ్రామా ఆడి ప్రజల్లో సానుభూతి పొందాడు. ఇప్పుడు సొంతబాబాయ్ హత్యకేసు కంపనాలు ఎక్కడ తాడేపల్లి ప్యాలెస్ ను తాకుతాయన్నభయంతో, అవినాశ్ రెడ్డిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాడు. జగన్ ప్రజలకు ఉపయోగపడే ఐ.టీ.డీ.ఏ వ్యవస్థను నాశనం చేశాడు. గిరిజనులకు తల్లి లాంటి ఐ.టీ.డీ.ఏకు వెళితే అక్కడ ఏమీ లేకుండా చేశాడు. కొండప్రాంతాల్లో గిరిజనతండాలను అను సంధానిస్తూ జగన్ ఈ నాలుగేళ్లలో ఒక్కరోడ్డు వేసిందిలేదు. గిరిజనమహిళల్ని డోలీల్లో మోసు కొస్తున్న దృశ్యాలుచూస్తూ జగన్ శునకానందం పొందుతున్నాడు. అంబేద్కర్ ఓవర్సీస్ వి ద్య పథకం పేరుమార్చి, తనపేరు పెట్టుకోవడం జగన్ క్రూరత్వానికి పరాకాష్ట.

గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణాన్ని విస్మరించిన జగన్, గిరిజనులకు మంచిచేస్తానంటూ వారి సంపద దోచుకుంటున్నాడు. తనదోపిడీకి గిరిజనులు అడ్డుగా ఉన్నారన్నఅక్కసుతో వారిలో వారికి కలహాలుపెడుతూ, గిరిజనజాతిని నిర్మూలించేందుకు కుట్రలు పన్నుతున్నాడు."

**జగన్ పదితలల రావణాసురుడు. భూమాఫియా, లిక్కర్ , మైనింగ్ కుంభకోణాలు, మహిళలు, దళితులపై దాడులే అతని తలలు. : దేవినేని ఉమామహేశ్వరరావు.**



"జగనాసురుడు.. అవినీతి నేరాల రాక్షసుడు. పదితలల రావణాసురుడు. బాబాయ్ హత్య కేసుకు సంబంధించిఅన్ని వేళ్లు జగన్ కు ఉన్న ఒకతలవైపు చూపిస్తున్నాయి. భూకుంభకో ణాలు చేస్తున్నది జగన్ రెండోతలకాయ. ఇసుకమాఫియా మూడోతల. లిక్కర్ మాఫియా 4వ తల. మైనింగ్ మాఫియా 5వ తల. రైతుల్ని నాశనంచేస్తూ, వ్యవసాయశాఖకు తాళాలే సింది జగన్ 6వతల. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోర్టులో ఫైళ్లు మాయంచేసి, కోర్టులచుట్టూ తిరుగుతున్నాడు. మహిళల్నివేధిస్తూ, వారిమానప్రాణాలు తీస్తున్నది జగన్ 7వ తల. దళితుల్ని హింసిస్తూ, వారిపై దారుణాలకుతెగబడుతున్నది జగన్ 8వ తలకాయ. భస్మాసు రుడిలా రాష్ట్రాన్ని నాశనంచేస్తున్నది జగన్ 9వ తల. పేదలపై పన్నులభారంవేస్తూ, వారిరక్తాన్ని తాగుతున్నది జగన్ 10వ తల. జగన్ దరిద్రపు పాదంపెట్టాకే రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. సుప్రీంకోర్టు 09-03-2013న చెప్పిన మాటలు, ఈ నాలుగేళ్లలో జగన్ మనస్తత్వాన్ని, అతని దుర్మార్గాలను ప్రజల కళ్లముందు ఉంచాయి. "దేశఆర్థికవ్యవస్థను నాశనంచేసిన ఆర్థిక నేర గాళ్లను శిక్షించకపోతే, సమాజమే నాశనమవుతుంది. హత్యలు ఆవేశకావేశాలతో జరగవ చ్చు..కానీ ఆర్థికనేరాలు మాత్రం నిర్దిష్టలెక్కలు, ఉద్దేశపూర్వకప్రణాళిక, వ్యక్తిగత లాభాల్ని దృష్టిలో ఉంచుకొనే చేస్తారు." అన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు జగన్ కు, అతని మనస్తత్వానికి అతికినట్టు సరిపోతాయి. సుప్రీంకోర్టు ఆనాడుచెప్పిందే ఏపీప్రజలు ఈ 4ఏళ్లలో అనుభవించా రు. జగన్ దరిద్రపుపాదంతో రాష్ట్ర ఇరిగేషన్ రంగం సర్వనాశనమైంది. ఇరిగేషన్ రంగానికి రూ.68వేలకోట్లు ఖర్చుపెట్టిన చంద్రబాబు ఎక్కడ.. పోలవరంప్రాజెక్ట్ ని గోదావరిలో ముంచేసి న జగన్ ఎక్కడ? రివర్స్ టెండరింగ్ డ్రామాతో పోలవరాన్ని నాశనంచేసిన జగన్, రాష్ట్ర రైతాం గాన్ని దారుణంగా మోసగించాడు. జగన్ తన నాలుగేళ్లపాలనలో ఒక్కఎకరాకైనా నీళ్లిచ్చా డా? కృష్ణానీళ్లు మావేనని పక్కరాష్ట్రం వాదిస్తుంటే, రూ.100కోట్లు ఎన్నికలకోసం తీసుకున్న జగన్ నోరెత్తడంలేదు. కృష్ణా, గోదావరి, వంశధార, నాగావళి నదులపై మనరాష్ట్రానికి ఉన్న నీటిహక్కుల్ని జగన్ పొరుగురాష్ట్రాలకు ధారాధత్తంచేశాడు."

## దళితుల బిక్షతో గద్దెనెక్కి వారిపైనే జగన్ కక్షా?: సప్తగిరి ప్రసాద్



దళితుల బిక్షతో గద్దెనెక్కి దళితులపైన్నే కక్షా? అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. సప్తగిరి ప్రసాద్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ని ప్రశ్నించారు. శనివారం గెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దళిత నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణ కోసం మేమేం చేశామో చర్చించడం జరిగింది. జగన్ దళితులను వాడుకుంటున్నాడే తప్ప చేసిందేమీ లేదు. పైగా గత టీటీపీ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నాయకుడు జగన్ దేవుడి దయతోపాటు దళితుల వల్ల ముఖ్యమంత్రి అయ్యాననే విషయం మరవకూడదు. సవాళ్లు, ప్రతిసవాళ్లు, కరాళ నృత్యాలు, పులివేశాలు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేశ్, నారాయణస్వామి తేల్చుకుందాం రా.. అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడడం తగదు. దళితులపై దాడులు, అత్యాచారాలు, అరాచకాలు జరుగుతుంటే దళిత మంత్రులు మారు మాటాడరే?. డొక్కా మాణిక్య వరప్రసాద్ అభివృద్ధిపై చర్చ పెడదాం అని పిలుపునిచ్చారు. ఎప్పుడు పెడదాం? ఎక్కడ పెడదాం? మీ పులివెందులలో పెట్టడానికైనా సిద్ధమే. దళితులపై జరిగిన దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందని నేషనల్ క్రైం రికార్డు బ్యూరోనే తెలిపింది. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దేశంలో ఎక్కడా జరగని ఘటనను చేసి చూపించారు. తన వద్ద పనిచేసే దళిత డ్రైవర్ ను చంపి దహన సంస్కారాలు చేసుకోండని డోర్ డెలివరి చేసిన సంఘటన ఎక్కడైనా జరిగిందా? ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అనిమల్ హస్బెండరీ శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేసే అచ్చెన్న అనే ఓ దళితుడు చంపబడ్డాడు. ఆయన భార్య శోభారాణి దయచేసి తన భర్తను వెతికిపెట్టండని హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దానిపై చర్యలు లేవు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా? అనే అనుమానం కలుగుతోంది. అచ్చెన్న ఆచూకీ కనుక్కోలేకపోయారు. సిగ్గుతో తల దించుకోవాలి. ఒక డిప్యూటి డైరెక్టర్ కే రక్షణ లేదు. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? దళితులకు జగన్ చేసిందేమీ లేదని పాదయాత్రలో లోకేశ్ తెలిపారు. అది అక్షరాల నిజం. భూమి కొనుగోలు పథకాన్ని రద్దు చేశారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నిధులలు కాజేశారు. అంబేద్కర్ విద్యానిధి స్కీమ్ ను తీసేశారు. ఉద్యోగులకు స్టడీ లీవ్స్ లేవు. బుక్ బ్యాంక్ స్కీమ్ లేదు. పేదలకు ఇళ్ల పట్టాల కొరకు ఇచ్చే రూ.50వేలు నగదు లేదు. ఎస్సీ కార్పొరేషన్ లేదు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో ఎస్సీలకు జీవో నెం. 77 ఇచ్చి దగా చేశారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు లేవు. ఇలా దళితులకు ఉండే 27 పథకాలను రద్దు చేశారు.

## ఎన్‌టిఆర్ పుస్తకావిష్కరణ సభ విజయవంతం: టిడి జనార్ధన్ కృతజ్ఞతలు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావుగారి 'శాసనసభ ప్రసంగాలు', 'చారిత్రక ప్రసంగాలు' పుస్తకాల ఆవిష్కరణ సభ విజయవంతం కావడానికి అన్ని ప్రాంతాల నుంచి విచ్చేసిన ఎన్‌టీఆర్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ఎన్ టిఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్ సైట్ కమిటీ ఛైర్మన్ టి.డి.జనార్ధన్ కృతజ్ఞతలు తెలియజేశారు. సభ సజావుగా జరగడానికి సహకరించిన శ్రేయాస్ ఈవెంట్స్ అధినేత శ్రీనివాస్‌కు, మీడియాకి, వాలంటీర్లకు స్థానికంగా సహకరించిన తెలుగుదేశంపార్టీ నాయకులు బోడే ప్రసాద్‌కు, సభాస్థలం ఇచ్చిన అనుమోలు గార్డెన్స్ అనుమోలు ప్రభాకర్‌కి మనస్ఫూర్తిగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.

# కుప్పం సంఘటనపై డిజిపికి చంద్రబాబు లేఖ

**కుప్పం నియోజకవర్గంలో శనివారం జరిగిన హింసాత్మక ఘటనలు, టీడీపీ కార్యకర్తపై దాడి అంశంలో డీజీపీకి లేఖ రాసిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. స్థానిక పోలీసుల సహకారంతో వైసీపీ గూండాలు దాడులు చేస్తున్నారని లేఖలో పేర్కొన్న చంద్రబాబు నాయుడు**



**లేఖలో అంశాలు:-**

- టీడీపీ నేత వి.బాలకృష్ణ పై. ఆయన ఇంటిపై వైసీపీ గూండాలు రాడ్లు. కర్రలతో నేడు దాడికి పాల్పడ్డారు.
- బాలకృష్ణ కు చెందిన ద్విచక్ర వాహనాన్ని తగులబెట్టి ఆ ప్రాంతంలో అలజడి సృష్టించారు.
- నియోజకవర్గంలో వైసీపీ కారణంగా హింసాత్మక ఘటనలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.
- నేను 1989 నుండి కుప్పం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను... ఇన్నాళ్లూ కుప్పం ప్రశాంతమైన. సురక్షితమైన ప్రదేశంగా ఉంది.
- అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి నేతృత్వంలోని ప్రభుత్వం కుప్పం అసెంబ్లీ సెగ్మెంట్‌లో హింసాత్మక చర్యలు మొదలు పెట్టింది.
- వైసీపీ దాడులు, హింసకు పోలీసులు కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారు.
- నిందితులను వదిలి బాధిత టీడీపీ కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారు...టీడీపీ క్యాడర్‌పై రౌడీ షీట్లు తెరుస్తున్నారు.
- వైసీపీ గూండాల చర్యల కారణంగానే ప్రశాంతమైన కుప్పంలో 2019 తరువాత హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయి అని ఎవరైనా చెప్పగలరు.
- వైసీపీ హింసను టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజాస్వామ్య పద్ధతిలోనే అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తునారు.
- దాడులకు పాల్పడుతున్న వైఎస్సార్‌సీపీ గూండాలను అరెస్టు చేయకుండా కేవలం టీడీపీ క్యాడర్‌పై పోలీసులు కేసులు పెడుతున్నారు.
- పోలీసులు ఇదే తీరుతో వ్యవహరిస్తూ పోతే.....కుప్పంలో ప్రజాస్వామ్యం పూర్తిగా బలి అవుతుంది.
- టీడీపీ క్యాడర్‌పై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలి.
- నేటి దాడిలో బాధితుడు అయిన బాలకృష్ణను తిరిగి కేసులతో వేధించడం కాకుండా...అతనిపై దాడికి పాల్పడిన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అన్న ఎన్‌టీఆర్ స్ఫూర్తితో అడుగులు వేద్దాం. ఎన్ని కేసులన్నైనా ఎదుర్కొందాం..అన్యాయాన్ని ఎదురిద్దాం. రాష్ట్ర భవిష్యత్ కోసం మరోసారి చంద్రబాబును సీఎంని చేద్దాం.

– కిడారి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి

## రైతు బజార్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేసిన కోళ్ల




నారా లోకేష్ చేపట్టిన సెల్ఫీ ఛాలెంజ్ భాగంలో శృంగ వరపుకోట నియోజకవర్గం పరిధిలోని శృంగ వరపుకోట మండలం, గ్రామ మేజర్ పం చాయతీలో రైతు బజార్ నిర్మాణంను చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల లోని వ్యవ సాయ రైతులు, పేద ప్రజల కష్టాలు దృష్టిలో పెట్టుకొని వ్యవ సాయ మార్కె ట్ సౌలభ్యం కోసం ఈ రైతు బజార్ నిర్మాణంను 2017లో టిడిపి ప్రభుత్వం హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో శృంగ వరపుకోట మండల కేంద్రం చుట్టూ ఉన్న గ్రామాల రైతులు, నిరుపేద ప్రజల అవసరాల కారణం గా ఈ రైతు బజార్ నిర్మాణంను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు 18. 40 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన రైతు బజార్, రైతు బజార్ శిలాఫలకం వద్ద సెల్ఫీ తీసుకొని ప్రభుత్వానికి అభివృద్ధి పై శృంగవరపుకోట ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.గడిచిన నాలుగేళ్లలో ప్రజల ప్రయోజనాలు కోసం శాశ్వత నిర్మాణాలను శృంగవరపుకోట నియోజక వర్గంలోని ఎక్కడైనా చెప్పట్టారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే చేసిన అభివృధి శూన్యమని ఆమె దుయ్యబట్టారు.

## జన ప్రభంజనం చూసి ఓర్వలేక వైసిపి విమర్శలు : మాజీ మంత్రి కోండ్రు



అమరావతిలో యుగపురుషుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు వచ్చిన జన ప్రభంజనం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విమర్శలు చెయ్యడం సిగ్గుచేటని మాజీ మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఒక ప్రకటనలో అన్నారు. ఎన్టీఆర్ అసెంబ్లీ, చరిత్రాత్మక ప్రసంగాలతో కూడిన పుస్తకావిష్కరణ, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కార్యక్ర మంకు ముఖ్య అతిథిగా శుక్రవారం నాడు అమరావతి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ డిజిటల్ వరల్డ్ గురించి, ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగానికి ఉన్న భవిష్యత్ ను పరిచయం చెయ్యడం గర్వించదగ్గ విషయం అని ప్రపంచ దేశాల్లో ఐటీ ఉద్యోగాలు చేసుకుంటూ దిక్సూచిగా రోల్ మోడల్ చంద్రబాబు అని సూపర్ స్టార్ రజనీకాంత్ అంటే రజనీకాంత్‌కు అవగాహన లేకుండా మాట్లాడారని మంత్రి రోజా పిచ్చాపాటి వ్యాఖ్యలు చెయ్యటం హాస్యాస్పదంగా ఉందని కోండ్రు అన్నారు. దేశంలోనే మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కోట్లమంది అభిమానులు, రాజకీయ పరిజ్ఞానం ఉన్న రజనీకాంత్ మరియు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును వైసీపీ నేతలు, మంత్రి అంబటి రాంబాబు విమర్శలు చెయ్యడం వాళ్ళ నీచ సంస్కృతికి వదిలేస్తున్నామన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవంతో రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ను విమర్శించే అర్హత హక్కు వైసీపీ నేతలకు లేదని కోండ్రు అన్నారు. చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయా ల్లో అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు.

## ముస్లింల ద్రోహి జగన్ : ఎండి నజీర్




ముస్లింల ద్రోహి జగన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ డి నజీర్ అన్నారు. జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమా వేశంలో నజీర్ మాట్లాడు తూ ఉపముఖ్య మంత్రి హమ్జద్ భాషా వ్యాఖ్యలను ఖండిస్తు న్నామన్నారు. ముస్లీం లను టిడిపి వాడుకుంటోందని తప్పుడు ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు జగన్ రెడ్డి ప్రభుత్వం ఇంత వరకు ముస్లిం లకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లీంలను రాజకీ యంగా, ఆర్థికంగా, సామాజికంగా టిడిపి ఇచ్చిన తోడ్పాటు ఎవరిని అడిగినా చెపుతారన్నారు. జగన్ పాలనలో రంజాన్ పండుగకు ఏపిలో ఏ ఒక్క మసీదుకైనా పది లక్షలు ఇప్పించారా, ఇఫ్తార్ విందు ఇచ్చారా అని ప్రశ్నించారు. వైసిపి పా లనలో ఏ ఒక్క మసీదుకు సున్నం కూడా వే యించ లేక పోయింది అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణ యాలు మాత్రమే చంద్రబాబు చేస్తారన్నారు.



కురుపాం నియోజకవర్గం కొమరాడ మండలం చోళ్ళపదం మరియు ఉలిపిరి గ్రామాలలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమమునకు కురుపాం ఇంచార్జి శ్రీమతి తోయక.జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల ప్రజలతో శ్రీమతి జగదీశ్వరి మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి రాబోవు ఎన్నికలలో గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, మీరంతా తెలుగుదేశం పార్టీకి సహకారం అందివ్వాలని ప్రజలను కోరారు.

## నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



ఇదేమి-ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాలకొండ మండలం, జంపరకోట.పంచాయతీలో సీతంపేట గ్రామంలో నియోజకవర్గ ఇందార్జ్ శ్రీ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామస్థులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మాకు అభివృద్ధి జరిగేదని.మాకు ఉపాధికల్పన కూడా ఉండేదని, మా పిల్లలకి కూడా భవిష్యత్తు టీడీపీనే అని అన్నారు, వైసీపీ ప్రభుత్వం లో మాకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణతో విన్నవించుకున్నారు.

## భవిష్యత్తులో ఎలా ఉండబోతుందో అంచనా వేస్తూ చెప్పేదే విజన్ : పిల్లి మాణిక్యరావు



ఒక మేధావి వివిధ అంశాలను, లేదా రంగాలను భవిష్యత్తులో ఎలా ఉండబోతాయో అంచనా వేస్తూ చెప్పేదాన్ని విజన్ అంటారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. ఆనాడు చంద్రబాబు 2020 సంవత్సరాలలో రాష్ట్ర భవిష్యత్, టెక్నాలజీ, అభివృద్ధి ఎలా ఉంటుందో అంచనా వేసాడు కాబట్టే విజన్ 2020 అన్నాడు. అలాగే దేశ, రాష్ట్ర ప్రజల ఆర్థిక భవిష్యత్తు, టెక్నాలజీ అభివృద్ధి, 2047 సంవత్సరాలలో ఎలా ఉంటుందో చెప్పటం, దానికోసం పరిశ్రమించాడాన్ని విజన్ 2047 అంటారు. దేశం గురించి, రాష్ట్రం గురించే ఆలోచించే వారు , అనేక అంచనాలతో ప్రజల మెరుగైన జీవన విధానం కోసం ఆలోచిస్తూ ఉంటారు. ఆ కోవలో చంద్రబాబు నాయుడు ముందు వరుసలో ఉంటారు దేశంలో అనేక మార్పులు టెక్నాలజీ ద్వారా వస్తాయని చెప్పడం దీని అర్థం. బుద్ధిలేని జబర్దస్త్ రోజా విజన్ అనే మాటకు అర్థం మార్చి, 2047లో చంద్రబాబు ఎలా ఉంటాడో అని మాట్లాడడం అంటే, వీళ్లకు శరీరం మీద వ్యామోహం, వ్యక్తిగత హననం చేయడం తప్పా, పౌరుల భవిష్యత్తు మీద, రాష్ట్ర భవిష్యత్తు మీద అవగాహన లేదని అర్థమవుతుంది. రోజా శరీరం మాత్రం 2047 నాటికి ముడతలు పడి వికార స్థితికి చేరుకుంటుంది.. ఆమె భవిష్యత్తు మాత్రం అంద విహీనమైపోతుందని ఆయన అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఉద్యోగస్తులను రోడ్డున పడే పరిస్థితికి జగన్ తీసుకువచ్చాడు. కనీసం ఒకటో తారీఖున జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షన్లు వేయలేని పరిస్థితి వచ్చింది.

– బండారు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే

# జగన్ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదాం





విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన మహానేత నందమూరి తారక రామా రావును స్ఫూర్తిగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా సాగిస్తున్న జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదామని, అందుకు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త, నాయకుడు ఒక సైనికుడిగా పనిచే యాలని, యుద్ధానికి సిద్ధమౌతూ శంఖారావాన్ని పూరించాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆధ్వర్యంలో గత 11 నెలలు గా చేపడుతున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగం గా ఎన్‌టిఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తల సమక్షంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు,ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మోరంపూడి సెంటర్లో ఉన్న గన్నీస్ శుభమస్తు ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సత్కార సభ జరిగింది. ముందుగా గోరం ట్ల బుచ్చయ్యచౌదరికి వేదమంత్రోచ్ఛరణాలో మేళతాళాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఈ సంద ర్భంగా జరిగిన సభకు గన్ని కృష్ణ అధ్యక్షత వహించారు. సభను ప్రారంభించిన గన్ని కృష్ణ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు గత ఏడాది మే 28 నుంచి ప్రారంభం అయ్యాయని, నాటి నుంచి నేటి వరకూ ప్రతీ నెలా 28వ తేదీన రాజమహేంద్రవరం కేంద్రంగా ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చినట్లు సభ దృష్టికి తెచ్చా రు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా గత ఏడాది మే 28న భారా బైక్ ర్యాలీ నిర్వహించి శుభ మస్తులో సీనియర్ కార్యకర్తలకు సత్కారం చేసినట్లు తెలిపారు.





వచ్చేనెల 27, 28 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగే మహానాడు వేదిక స్థలాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నేతలు.

## వైసిపి నాయకులు నోరు దగ్గర పెట్టుకుంటే మంచిది : మన్నవ



రాష్ట్రంలోని ప్రజా సమస్యలను గాలికొదిలేసి ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలకు రజనీకాంత్ లాంటి నటుడ్ని విమర్శించే అర్హత లేదని, నోరు దగ్గర పెట్టుకుంటే మంచిదని హెచ్చరి ంచారు. ఇప్పటికైనా తమ వ్యాఖ్యల ను వెనక్కి తీసుకోవాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్న రజనీ కాంత్ పై వైసీపీ నేతలు కొడాలి నాని, మంత్రి రోజా, లక్ష్మీ పార్వతీ విమర్శలు చేయడం హాస్యా స్పదమని, రజనీకాంత్‌ను తిట్టారని తెలిస్తే తమిళనాడు ప్రజలు మీ ఇళ్ల కొచ్చి కొట్టి వెళ్తారనే విషయాన్ని గుర్తుంచు కోవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యా నించారు. చంద్రబాబు గురించి రజనీకాంత్ వాస్తవాలు చెబితే కొడాలి నాని, మంత్రి రోజా, లక్ష్మీపార్వతీలకు వచ్చిన ఇబ్బందే మిటీ? అని ప్రశ్నించారు. ఇండియన్ సూపర్ స్టార్ గా గుర్తింపు పొందిన వ్యక్తి పై సైతం వైసీపీ నాయకులు విమర్శలు చేయడం దివాళా కోరుతున్నామన్నారు. చంద్రబాబు గొప్పతనాన్ని పక్క రాష్ట్ర ప్రముఖులు కీర్తి స్తుంటే వైసీపీ నాయకులకు ఎందుకు అంత టి కడపు మంట అని ధ్వజమెత్తారు. ఎవరె న్ని అవాకులు, చవాకులు పేలినా చంద్ర బాబు రజనీకాంత్‌ల మధ్య ఉన్న స్నేహాన్ని చెరపలేరని, చంద్రబాబు విజనరీని దేశం మొత్తం గుర్తించిందన్నారు. ఇటీవల అధినేత చంద్రబాబునాయుడు చేపట్టిన ఉమ్మడి గుం టూరు జిల్లా పర్యటన విజయవంతం కావ డం సంతోషంగా ఉందని, అధి నేతతో కలి సి మూడు రోజుల పాటు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిరసన కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ధర్మవరం

**ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మంలో బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు**



నెల్లూరు 47వ డివిజన్ లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తెలుగుదేశంపార్టీ బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నెల్లూరు 47వ డివజన్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. ఇటీవల నెల్లూరు మేయర్ గిరిజన మహిళ పొట్లూరి శ్రవంతి చీరలాగి వైసీపీ నాయకులు దాడి చేయడం చేయడం అమానుషమని. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతున్న దిశా చట్టం వైసీపీ నేతలకు వర్తించదా? అని ప్రశ్నించారు. వైసీపీ నాయ కులు ఇంటింటికి తిరిగి బలవంతంగా ఇళ్లకు స్టిక్కర్లు అంటిస్తున్నారని, ఒకవేళ స్టిక్కర్లు లేకపోతే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని వాలంటీర్లు బెదిరించడం దారుణమన్నారు.

## దళితులను అన్ని రకాలుగా మోసం చేస్తున్న జగన్ : నల్లమిల్లి



వైసీపీ ప్రభుత్వం దళితులను అన్ని రకాలుగా మోసం చేస్తుందని, ఎస్సి కార్పొరేషన్ నిధులను నవ రత్నాలకు మళ్లించిన ఘనత జగన్‌కే దక్కుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

బిక్కవోలు మండలం కోమరి పాలెంలో నల్లమిల్లి పాత్రికేయుల సమా వేశంలో మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బిక్కవోలు మండలం కోమరిపాలెం గ్రామంలో 3 రోజు నిర్వహిం చడం జరిగింది. ముఖ్యంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ముఖ్యంగా రైతులు ధాన్యం అమ్మకం విషయంలో కాని, వ్యవసాయం విషయం లో కాని ఇబ్బందులు ఎదురుకొంటున్నా రన్నారు. అదే విధంగా నిత్యావసర ధరలు పెరిగిపోయి సామా న్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా మహిళలు కాని, బలహీన వర్గాలకు చెందిన వారు కాని అందరూ ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు.



పశ్చిమగోదావరి జిల్లా నరసా పురం పార్లమెంట్ తణుకు నియో జకవర్గం టిడిపి తణుకు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నియోజక వర్గంలో తణుకు పట్టణం 10వ వార్డ్, మరియు 14వ వార్డులలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు.



చాట్రాయి మండలం మర్లపాలెం గ్రామంలో గంధాని బాపనియ్య దశ దిన కర్మకు పర్వతనేని గంగాధర్ హాజరై వారి చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో ఏలూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి , సూరేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షు డు చల్లగుళ్ల మల్లి బాబు ,మర్లపాలెం గ్రామ ఉపసర్పంచ్ వెల్ది రాజా, మర్లపాలెం గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు వెల్ది అప్పారావు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# అమరావతి

చైతన్యరథం
https://www.telugudesam.org/



“ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న నాలుగు సంవత్సరాల్లో కొట్లాటలు, గంజాయి సరఫరా, 16 సంవత్సరాల బాలికపై అత్యాచారం, దొంగతనాలు, మహిళలపై దాడులు, అత్యాచారాలు, దళితులపై దాడులు చేసిన సంఘటనలే గుర్తుకొస్తాయి.

- ఎమ్మెల్యే గద్దె రామమోహన్



## గుడివాడలో అభివృద్ధి శూన్యం

వైసీపీ అధికారంలోకి వచ్చాక గుడివాడలో అభివృద్ధి శూన్యమని గుడివాడ నియోజకవర్గ టీడీపి ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో శనివారం బేతవోలులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 మధ్య టిడిపి అధికారం ఉన్నప్పుడు ఈ బేతవోలులోనే సుమారు మూడు కోట్ల పైగా నిధులతో అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దింత్యాల రాంబాబు,ప్రధాన కార్యదర్శి పొలాసి ఉమా, శొంఠి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## బాబు హయాంలో అభివృద్ధి..జగన్ పాలనలో అరాచకాలు

చంద్రబాబు హయాంలో అభివృద్ధి జరిగిందని అందరూ మెచ్చుకుంటున్నారని, ఇప్పుడు జగన్ హయాంలో హత్యలు, అరాచకాలు, గంజాయి సరఫరా, దళితులపై దాడులు చేస్తూ అరాచక పాలన చేస్తున్నాడని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన 14వ డివిజన్ చిన్న వంతెన సెంటర్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి జగన్ ప్రజా వ్యతిరేఖ విధానాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెల్సుకున్నారు. పార్టీ కార్యకర్త పి.దాల్చికి స్వయం ఉపాధి నిమిత్తం రూ.20 వేల విలువ చేసే ప్లాట్ ఫాంమ్ రిక్షాను గద్దె రామమోహన్ సొంత నిధులతో కొనుగోలు చేసి ఉచితంగా అందచేశారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాల ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## ● 'కర్మయోగి బాబు జగజ్జీవన్ రామ్' పుస్తకావిష్కరణ





గుంటూరు నగరంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం 'కర్మయోగి బాబు జగజ్జీవన్ రామ్' పుస్తకావిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమార్, మాజీ శ్రావణ్‌కుమార్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణకు మద్దతివ్వండి

### తెలుగుదేశం పార్టీకి విజ్ఞప్తి చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి

32 మంది ఆత్మబలిదానంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మే 3వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో తమ పోరాటానికి మద్దతు తెలపాలని ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీని పోరాట కమిటీ సభ్యులు ఆహ్వానించింది. శనివారం ఉదయం మంగళగిరిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రికి పూర్తి వివరాలు తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతుల సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఎ.పి.రైతు సంఘం కార్యదర్శి పటాపంచలజమలయ్య, రైతు నాయకులు కోగంటి కోటయ్య తదితర ప్రతినిధుల బృందం వినతి పత్రం సమర్పించింది. దీనిపై గురజాల మాల్యాద్రి స్పందిస్తూ... ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కుకు గనులు కేటాయించకుండా పూర్తి సామర్థ్యంతో పనిచేయడం లేదన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం స్టీల్ ప్లాంట్‌ను 100 శాతం ఉత్పత్తి చేయటానికి గానూ అవసరమైన ముడిసరుకు సరఫరా చేయటానికి ప్రైవేటు వ్యక్తుల నుంచి టెండర్లు పిలవటం దారుణమన్నారు. సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... స్టీల్ ప్లాంట్ కోసం 26,000 ఎకరాలను 16,500 మంది రైతులు ఇచ్చారని దీని ప్రస్తుత విలువ 3లక్షల కోట్లని దీనిని బుక్ వేల్యూ ప్రకారం 30,000 కోట్లకు ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయాలనీ చూడటం చాలా శోచనీయమని అన్నారు. కరోనా సమయంలో స్టీల్ ప్లాంట్ కార్మికులు మొక్కవోని దీక్షతో పనిచేసి ప్లాంటు నుంచి లక్షల టన్నుల మెడికల్ ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసి వివిధ రాష్ట్రాలలోని ప్రజలను కాపాడారని, అలాగే రైతులకు అవసరమైన పుష్కర్ అమోనియం, సల్ఫేట్ మందులకు అవసరమైన నైట్రోజన్, నాఫ్తాలిన్లీటికీ ఉత్పత్తి చేస్తూనే ఉన్నారని ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని పరిశ్రమ యధావిధంగా కొనసాగించటానికి అవసరమైన రూ.5,000 కోట్లను కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.



టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి వడ్డే తదితరులు



ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా గుంటూరు జిల్లా టీడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని), సినీ దర్శకుడు అశ్వనీదత్, టిడిపి నేతలు పత్తిపాటి పుల్లారావు, తెనాలి శ్రవణ్ కుమార్ తదితరులు

## కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

జగ్గయ్యపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య సహాయంతో అన్నా క్యాంటీన్ 299వ రోజూ కొనసాగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు, పద్మనాభుని కుటుంబరావు,కంచేటి గీతారాణి, గెల్లా సంధ్యారాణి, వైకుంఠేశ్వరరావు ప్రారంభించారు

# టీడీపీ నేతలను పరామర్శించిన బాబు రాజేంద్రప్రసాద్







ఉయ్యూరులోని పలువురు టిడిపి నేతలను శుక్రవారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ పరామర్శించారు. తొలుత దళితవాడలో తెదేపా నేత బలరాం మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులయ్యారు. బలరాం ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. తర్వాత 4 వార్డు అంబేద్కర్ నగర్‌లో తెదేపా సీనియర్ నేత యేసుపాదం సతీమణి మరణించడంతో వారి కుటుంబం సభ్యులను పరామర్శించారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా తల్లి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గండిగుంట గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చాపరాల మధువంశీ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉయ్యూరు మరియు పరిసర గ్రామ ప్రజలతో నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా బిసి సగర సాధికార రాష్ట్ర అధ్యక్షులు జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, సిగటపు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదాం .
మహానాడును దిగ్విజయం చేసి మన సత్తాను చాటుదాం.
ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ప్రతినబూనిన తెలుగు తమ్ముళ్లు.
- వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్



# దళితులకు మాటలు చెప్పి మోసం చేస్తున్న జగన్ : దేవతోటి

దళితులకు మాటల్లో మురిపిస్తూ, చేతల్లో మోసం చేస్తున్న అసలైన దళిత ద్రోహి జగన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ దళితులకు ఎన్నో విధాలుగా మేలు చేసే 27 స్కీము లను ఉన్నఫలంగా రద్దుచేసి దళితుల అభివృద్ధిని 150 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో దళితుల ఇళ్లపై, నాయకులపై, విద్యార్థులపై, యువకులపై, ఉద్యోగస్తులపై ఎన్నో రకాల వేధింపులను అక్రమ కేసులను పెట్టి వేధించడం నిత్యకృత్యంగా మారిపోయిందని వాపోయారు. ఎన్నికలు దగ్గర పడే కొలది



జగన్ రెడ్డిలోని దళిత ఓటు బ్యాంకు పై ప్రేమ ముంచుకొస్తోందని, జగన్ రెడ్డికి దళితులపై ఉన్నది కపట ప్రేమ అని ప్రతి దళితులు గుర్తించాలని ఆయన అన్నారు.

గూడూరు నియోజకవర్గంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా కోట పట్టణంలోని ఒకటవ యూనిట్ లోని 202 వ పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికి తిరుగి" ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కరపత్రాన్ని అందించి ఆయా కుటుంబికుల ఫోన్ నుండి మిస్డ్ కాల్ ఇప్పించి, ప్రజలు వైకాపా పాలనలో ఎదుర్కొం టున్న ఇబ్బందులను వారి మొబైల్ నంబర్‌తో సహా నమోదు చేయడం జరిగింది.



## దళిత కుటుంబానికి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శ

పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నియోజక వర్గంలోని ముప్పాళ్ళ మండలంలో మాదాల గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన దళిత సామాజిక వర్గానికి చెందిన చింతపల్లి పిచ్చేశ్వరరావు నివాస సముదాయాన్ని పరిశీ లించి వారి కుటుంబ సభ్యులకకు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారా యణ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య గా, ఎల్ రవి , బుడగల సుబ్బారావు



, అబ్బూరు రమేష్ , కొమ్ముటనేని శ్రీనివాస్, రాజుపాలెం మాజీ ఎంపీపీ నారా బాబురావు , తోట శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## పెళ్లకూరులో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

పెళ్లకూరు మండలం తెలుగుదేశం పార్టీ సమావేశం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంచి కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. మే నెల 4 తేదీన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి సులూరుపేట నియోజకవర్గ నాయుడుపేట పట్టణానికి విచ్చేయుచున్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని అందరు సమిష్టిగా కలిసి పని చేయాలని ఆయన అన్నారు.





ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఐటీడీపీ వారిచే క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి లకు ఇంటిగ్రేడ్ డిజిటల్ శిక్షణ (ఆర్‌టిఎస్, మన టీడీపీ, హౌస్ మ్యాపింగ్ ఎలా చేయాలి)కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి,మాజీ జడ్పీ ఛైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో కలిసి పాల్గొన్న పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమనేని వందనాదేవి.



## జన సమీకరణ విషయములపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం : కురుగొండ్ల



జన సమీకరణ విషయములపై అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలకు మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ దిశానిర్దేశం చేస్తున్నారు. ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మే నెల 2వ తేదీ వెంకటగిరి పట్టణం నందు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. సైదాపురం మండల కేంద్రములోని టీడీపీ పార్టీ కార్యాలయం నందు సైదాపురం మండల ముఖ్య నాయకులు, అన్ని గ్రామముల నాయకులు, కార్యకర్తలతో, రాపూరు మండల కేంద్రంలోని తెలుగుగంగ గెస్ట్ హౌస్ నందు రాపూరు మండల ముఖ్య నాయకులు మరియు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలకు మరియు కలువాయి మండల కేంద్రం నందు టీడీపీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలకు మరియు డక్కిలి మండల కేంద్రము నందు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



గత నెలలో తెనాలి మున్సిపల్ కౌన్సిల్ లో వైసీపీ గూండా కౌన్సిలర్లు టీడీపి కౌన్సిలర్ పై కారణం దాడి చేసిన విషయంలో ఛైర్మన్ గానీ,సంబంధిత పోలీసులు గానీ దోషులపై ఇంతరకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడాన్ని నిరసిస్తూ, కౌన్సిల్ సమావేశంలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్రతిపక్ష కౌన్సిలర్ల ప్రాణాలు కాపాడాలని,మున్సిపల్ చట్టాన్ని పరిరక్షించాలని ప్లకార్డులతో మౌన నిరసన తెలుపుతున్న టిడిపి కౌన్సిలర్లు.



హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో హిందూపూర్ రూరల్ మండలం పూలకుంట గ్రామపంచాయతీలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని హిందూపూర్ రూరల్ క్లస్టర్ వన్ అశ్వత్ నారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారు. ఆఖరికి అర్హత ఉన్న పెన్షన్లు , రేషన్ కార్డులు కూడా తీసివేశాడు. రోడ్ల అధ్వానంగా ఉన్నాయి.

– ఆర్ జితేంద్ర గౌడ్, మాజీ ఎమ్మెల్యే

## యర్రగుంట్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



యర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలో 6- వ వార్డులో ఇదేం కర్మ మనలి రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి. మొదటగా కార్యక్రమానికి విచ్చేసిన భూపేష్ రెడ్డికి నాయకులు,కార్యకర్తలు,కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు,యువకులు కలిసి కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ ధోరణిని ఎండగడుతూ 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా తప్పుడు హామీలను చెప్పుకుంటూ, అసత్య ప్రచారాలను సైతం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి పెద్ద ఎత్తున యువతీ,యువకులను ప్రభావితం చేసి ఓట్లను రాబట్టుకొని వైసిపి అధికారం చేజిక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో 6 వ వార్డు నాయకులు సుంకర నాగేశ్వర్ రావు, నాగేశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రవి, చిన్నకొండయ్య, దస్తగిరి రెడ్డి, ఓబుల్ రెడ్డి, రహ్మతుల్లా, మల్లికార్జున్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, రాంచంద్ర రెడ్డి,భూపేష్ యువత -ఆదిత్య, భరత్, రఘు, తేజశ్వేర్, శశి, పుల్లయ్య, వంశీ మరియు యర్రగుంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చందనోత్సవంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించిన పాశర్ల ప్రసాద్



చందనోత్సవంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం అని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అన్నారు. జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చందనోత్స వంలో రెండు అపచారాలు జరిగా యని చెప్పారు. ఆలయంలోపల ఆగమ శాస్త్ర పండితులతో సంప్రదించకుండా ఏర్పాట్ల పేరుతో గోతులు తవ్వించి తప్పుచేశారని అన్నారు. స్థానాచార్యులు అభ్యంతరం చెప్పడంతో గోతులు తవ్వడం విరమించారని చెప్పారు. అంతరాలయంలో స్వామి నిజరూపాన్ని సెల్ ఫోన్లలో చిత్రీకరించే టప్పుడు నియంత్రించలేకపోయారని అన్నారు నిజరూప దర్శనం సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నాము అని చెప్పారు. ఇది రాజ్యాంగం పై కుట్రగా రాజ్యాంగ ధిక్కరణగా భావిస్తున్నాము అని అన్నారు. డిజిపి కి, గవర్నర్ కు ఫిర్యాదు చేస్తాము వారు స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పాశర్ల చెప్పారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకోసం టిడిపికి అనుబంధంగా సంస్థలు ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడ్పడాలని నిర్ణయించామని చెప్పారు. చిరు వ్యాపారస్తులకి అధిక అద్దె వసూళ్లు భారంగా మారాయని అన్నారు అడ్వాన్స్ కింద అద్దె లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## కుప్పంలో టిడిపి నేతలు, కార్యకర్తలపై వరుస దాడులు





నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలకు వైసీపీ నాయకులు పాల్పడుతున్నారు. రెండు రోజుల క్రితం కుప్పం 8 వార్డు నేత జగన్ పై వైసీపీ నేతల దాడి చేశారు. నేడు లక్ష్మీపురం లో టీడీపీ కార్యకర్త బాలు ఇంటిపై వైసీపీ కార్యకర్తలు రాళ్లు, కర్రలతో బాలుపై, టీడీపీ కార్యకర్తలపై పోలీసుల సమక్షంలోనే దాడుల కు పాల్పడి, బాలుకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలను వైసీపీ కార్యకర్తలు తగలబెట్టారు. నిన్న గంగమ్మ జాతర వద్ద టీడీపీ కార్యకర్తలతో వాగ్వాదానికి దిగిన వైసీపీ కార్యకర్తలు నిన్నటి ఘనటను మనసులో పెట్టుకుని పక్కా ప్రణాళికతో నేడు దాడి, విధ్వంసానికి పాల్పడ్డారు.

## శ్రీకాళహస్తిలో ఇంటింటికి ప్రజలు సమస్యలు తెలుసుకుంటున్న టిడిపి నేతలు



శ్రీకాళహస్తి పట్టణంలోని 31 వ వార్డు నందు టిడిపి ఇన్చార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విజయకుమార్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు, కరెంట్ బిల్లులు, ఇసుక, ఇంటి పన్నులు,ఎలా ఉన్నాయి ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువులు, కరెంట్ బిల్లులు ,ఇసుక ,ఇంటి పనులు, మహిళల భద్రత, మూడు రాజధానులు కావాలా ఒక్క రాజధాని కావాలా మొదలగు విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగినది.

## క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మనూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం (ఐటిడిపి, ఆర్టీయస్, ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, మన టీడీపీ యాప్)కు సంబంధించిన శిక్షణా కార్యక్రమం తిరుపతి కపిలతీర్థం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తిరుపతి నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు, వార్డు అధ్యక్షులకు ఐటిడిపి, ఆర్టీయస్, ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, మన టీడీపీ యాప్ పై అవగాహన కల్పించే విధంగా స్టేట్ పార్టీ ఆఫీస్ ట్రైనర్స్ ద్వారా ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర కుమార్, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు యాచేంద నాయుడు, కార్పొరేటర్ మరియు క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొని జయప్రదం చేశారు.

## పెరుమాళ్లపల్లి పంచాయతీలో 'మీ ఇంటి వద్దకు - మీ పులివర్తి నాని' కార్యక్రమం



తిరుపతి రూరల్ మండలం, పెరుమాళ్లపల్లి లో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని చేపట్టిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 17వ రోజు కార్యక్రమం పెరుమాళ్లపల్లిలో కొనసాగుతుంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పడుతున్నారు. నాని సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

## జమ్మలమడుగులో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి కొండాపురం, ముద్దనూరు, ఎర్ర గుంట్ల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గ్రామ పార్టీ అధ్యక్షు లు, క్లస్టర్ ఇంచార్జ్లు , యూనిట్ ఇంచార్జ్ లు,బూత్ ఇంచార్జ్లు , బూత్ ఏజెంట్లు, మరియు ఇతర ముఖ్య నాయకులకు ఇంటిగ్రేటడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం (శిక్షణా తరగ తులు) ముద్దనూరు టిడిపి కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ చదిపి రాళ్ల భూపేష్ సుబ్బారామి రెడ్డి, యర్రగుంట్ల, ముద్దనూరు, కొండా పురం మండలల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



తిరుపతి ప్రెస్ క్లబ్ లో టీటీడీకి చెందిన సులభ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిలపక్ష నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



నరసరావుపేట నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వేధింపులకు గురైన మహిళ ఆవేదన చూస్తే బాధేస్తోంది. మహిళ అని కూడా చూడకుండా దాడి చేస్తారా? మీరసలు మనుషులేనా? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ వైసీపీ నేత పై వెంటనే చర్యలు తీసుకోవాలి. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

## టీడీపీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కంచెర్ల



కుప్పం మండలం పలార్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇంటిపై దాడి విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పీఎస్ మునిరత్నం, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పలార్లపల్లెలోని జగన్ ఇంటికి వెళ్లారు. ధ్వంసమైన ఇంటిని పరిశీలించారు. కుప్పం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న జగన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితులకు తాము, టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కుప్పం అర్బన్ సీఐ శ్రీధర్కు ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఫోన్ చేసి సంఘటన వివరాలు తెలిపి, ఫిర్యాదు చేశారు. ఆపైన బాధితుడి ఇంటిని సీఐ పరిశీలించారు. తమ కార్యకర్తలపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలకు చంద్రబాబుకు ఆహ్వానం



టీడిపి కడప పార్లమెంట్ విశ్వబ్రాహ్మణ కన్వీనర్ బ్రహ్మ శ్రీ విశ్వనాథ్ ఆచార్యులు మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం మండలంలో జరుగుతున్న జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ అధినాయకులైన చంద్రబాబును ఆహ్వానం అందించారు. ఈ ఆరాధన గురు పూజ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# మంత్రి అంజద్ బాషకు సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు

గత తెలుగుదేశం ప్రభుత్వంలో కట్టిన ఇళ్లను ఇప్పటి వరుకు లబ్దిదారులకు కేటాయించకపోవడం దారుణం అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి , టీడీపీ నేత హరిప్రసాద్ లు అన్నారు. శనివారం కడప నగర శివారులోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన గృహాల వద్ద వారు సెల్ఫీ ఫోటోలు తీసుకొని మంత్రి అంజద్ బాషకు సెల్ఫీ తీసుకొని ఛాలెంజ్ విసిరారు. ఇళ్లకు రంగులు మార్చారు తప్ప లబ్దిదారులకు ఇళ్లను కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్టు ఉంది వైసీపీ ప్రభుత్వ తీరు అని అన్నారు. కడప నియోజగవర్గంలో గత తెలుగుదేశం ప్రభుత్వం కేటాయించిన దాదాపు 2, 500 పూర్తైన ఇళ్లను లబ్దిదారులకు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. లబ్దిదారులు కట్టిన డబ్బులను ఇప్పటి వరకు వారికి చెల్లించలేదన్నారు. పేదలకు ఇస్తున్న స్థలాలను కూడా మంత్రి అంజద్ బాష వారి అనుచరులు అమ్ముకుంటున్నారని అని అన్నారు. మంత్రి



అంజద్ బాష అండదండలతో వారి అనుచరులు భూ కబ్జాలు చేసి ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారు అని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పేద ప్రజల స్థలాలను కూడా లబ్దిదారులకు కేటాయించకుండా మంత్రి అనుచరులు స్వాధీనం చేసుకున్నారు. మంత్రి అంజద్ బాషకు కబ్జాల మీద ఉండే శ్రద్ధ పేదల లబ్దిదారులకు ఇళ్లను కేటాయించడంలో లేదన్నారు.

## రాజమండ్రి నగరంలో అవినీతి జరుగుతోంది



అభివృద్ధి సుందరీకరణ ముసుగులో రాజమండ్రి నగరంలో అవినీతి జరుగుతోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం రాజమండ్రిలోని 48వ డివిజన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీకి ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందని అన్నారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. టీడిపి హయాంలో మొదలుపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జగన్ పాలనలో ఎక్కడిక్కడే నిలిచిపోయాయన్నారు. రాష్ట్రాన్ని జగన్ దోచుకుంటే సుందరీకరణ పేరుతో లోకల్ లీడర్లు దండుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి



చంద్రబాబు నాయుడు సిఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని కురుపాం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ జగదీశ్వరి అన్నారు. కొమరాడ మండలం చోళ్ళపదం గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని కన్వీనర్ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రజలు సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని కోరుకుంటున్నారన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. నిత్యావసర ధరలు పెరిగిపోవడంతో సామాన్యుల బతుకు భారంగా మారిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి చంద్రబాబు సిఎం చేయాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధివైపు నడవాలంటే చంద్రబాబే సిఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చిన్నఅప్పన్నపాలెంలో "ఇదేం ఖర్మ"

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం బుచ్చయ్య పేట మండలంలో చిన్నఅప్పన్నపాలెం గ్రామంలో టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తోందో వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైసిపి పెద్దల సూచనలతో వైసిపి నాయకులు దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. ప్రశ్నించేవారిపై పోలీసులను అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాడులు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. సైకో ముఖ్యమంత్రి సంక్షేమం ముసుగులో పేదల పొట్టకొడుతున్నారని ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని మండిపడ్డారు. నియంతగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలితో అన్నివర్గాలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఛాన్స్ అంటే నమ్మి ఓట్లేస్తే అందరినీ నట్టేట ముంచుతున్నారని వచ్చే ఎన్నికల్లో మన ఓటు బ్రహ్మాస్త్రంగా



ఉపయోగించి సైకో పాలనకు ముగింపు పలకాలని కోరారు. ఈ రాష్ట్రంలో సుస్థిర పరిపాలన రాష్ట్ర అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్న చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమని అన్నారు.

# అలసత్వంతో నష్టం మనకే

జల వివాదాల్లో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వ ధోరణి, అస్తవ్యస్త విధానాలతో ముఖ్యంగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు వివాదాల సుడిగుండంలో చిక్కుకున్నాయి. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న సరికొత్త వ్యూహాలతో ఏపీ ఎదురుదెబ్బలు తింటూ గింగరాలు తిరుగుతున్నది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తెలంగాణ ప్రభుత్వం నికర జలాలను కేటాయిస్తూ విడుదల చేసిన 246 జీవో ఇందుకు ప్రత్యక్ష తార్కారణంగా చెప్పుకోవాలి. వాస్తవంలో, అయితే తెలంగాణ సాగునీటి పురోగతిని ఆంధ్రప్రదేశ్‌తో ఏమాత్రం పోల్చలేము. ఈ రంగంలో ఆ రాష్ట్రం ఎంత ముందు ఉందని చెప్పవచ్చు. తెలంగాణలో ఆ రంగంలో పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్న ఇంజనీర్ల అసోసియేషన్ ఎప్పటికప్పుడు కేసీఆర్ కు సలహాలు ఇస్తూ ఉంటుంది. వాటిని కేసీఆర్ కూడా ఎంతో శ్రద్ధగా అమలు చేస్తుంటారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కానీ ఆంధ్రప్రదేశ్ లో భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. చెప్పేందుకు ఎవరు సిద్ధంగా లేరు. అంతకంటే ముందు వినే పరిస్థితి లేదు. ఎంతోమంది సలహాదారులను నియమించు కొని ప్రజాధనాన్ని వృధా చేస్తున్న సర్కార్ సాగునీటి రంగంలో ఎవరిని సలహాదారులుగా నియమించుకో లేదా ఉన్నా వారు చెప్పే సలహాలు ప్రభుత్వ పెద్దలు ఆలకిస్తున్నారు లేదో తెలియదు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక రాయలసీమ వాసుల్లో కొత్త ఆసలు చివరించాటి. కెసిఆర్, జగన్ చట్టపట్టలేసుకొని వ్యవహారాల సాగిస్తున్నందున అంతరాష్ట్ర వివాదాలు సామరస్యంగా పరిష్కారం అవుతాయని అంతా భావించారు. కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు జీవనాడి అయిన గుండ్రేవుల రిజర్వాయర్ పాటు సిద్ధేశ్వర అలుగు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ పనులు చురుకు గా కొనసాగుతాయని ఆశించారు. రాజశేఖర్ రెడ్డి హయంలో టెండర్లు పిలిచి కుంటి నడక సాగించిన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన గాలేరుబి నగరి రెండో దశ పథకానికి సంబంధించిన పలు టెండర్లు ఒక్క కలంపోటుతో రద్దయి మూడేళ్లు అవుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. బచావత్ ట్రిబ్యునల్ తన తీర్పులో మైనర్ ఇరిగేషన్ కింద తెలంగాణ ప్రాంతానికి 89.11 టీఎంసీలు, దిగువన ఉన్న ఏపీకి 22.17 టీఎంసీలు కేటాయించింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తనకు కేటాయించిన నీటి నుంచి 45 టీఎంసీలు నికర జలాలను పాలమూరుబి రంగారెడ్డి పథకానికి మళ్ళించింది. పోలవరం పనులు మొదలైనప్పటి నుంచి కృష్ణలో కలిసే 80 టీఎంసీల్లో ఎగు భాగంలోని రాష్ట్రాలకు 35 టీఎంసీలు వాడుకోవాలని, మిగిలిన 45 టీఎంసీలు సాగర్ ఉన్న ఉమ్మడి ఏపీ వినియోగించుకోవాలని గోదావరి ట్రిబ్యునల్ తీర్పు చెప్పినందున రాష్ట్ర విభజన తర్వాత తమది ఎగువ రాష్ట్రమని, అందువల్ల మొత్తం 45 టీఎంసీల సాగునీరు తనకే దక్కాలంటూ వాటిని పాలమూరు రంగారెడ్డి పథకానికి నికరజలాలుగా మొత్తం టీఎంసిలు చూపించి డిపిఆర్ సమర్పించింది. ఇంత జరిగిన తర్వాత గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేల్కొనలేదు. అయితే తెలంగాణ కేటాయింపు చేసుకోవడం సరికాదని బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు మధ్యంతర దాఖలు చేసింది మార్చిలో జరిగిన ట్రిబ్యునల్ విచారణలో తాను మధ్యంతర అఫిడవిట్ ను పరిగణనలోకి తీసుకోలేమని తేల్చి చెబుతూ నీటి కేటాయింపులు జరిగిపోయాయని, తన బాధ్యత కేవలం పంపిణీ పంపిణీ కాకుండా మిగిలి ఉన్న జనాలను కేటాయించడమేనని తేల్చి చెప్పేసరికి ఏపీ అధికారులు కళ్ళు తేలేశారు.

# ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత ఉన్నదా జగన్ గారు?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత ఉన్నదా జగన్ రెడ్డిగారు. సభ్యత, సంస్కారం, గౌరవం మర్యాద లేకుండా బటన్ నొక్కుడు సభల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని ఒక ముసలివాడు అని,పంచతంత్రం కథలో ముసలి పులి లాంటి వాడు అని,బంగారు కడియం ఆశ చూపి మనుషులను మింగేసే పులి బాపతు వెన్నుపోటు బాబు, కళ్ళార్ప కుండా అబద్దాలు చెప్పగలిగే ఘటికుడు చంద్రబాబు అంటూ నీచాతి,నీచంగా మాట్లాడుతున్నారు జగన్ రెడ్డి. ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటలేనా? రోజుకు 18 గంటలు ప్రజలకోసం పనిచేసే వాడు ముసలివాడా? లేక నెలకి రెండుసార్లు బటన్లు నొక్కి తాడేపల్లి ప్యాలెస్ లో ముసలమ్మలా మూలన పడుకునేవాడు ముసలివాడా సమాధానం చెప్పాలి. వంగి కొబ్బరికాయ కొట్టలేని వాడు ముసలివాడా? వర్షాలకు దెబ్బతిన్న పొలాలలో పర్యటిస్తున్నప్పుడు కాలువ పై గజన్నర గండి దాటాల్సి వచ్చినపుడు ఎవరి సపోర్టు లేకుండా ఆ గండిని దూకిన వాడు ముసలివాడా?ముసలి వాడు అంటున్న చంద్రబాబు తో పోటీ పడి 18 గంటలు పని చెయ్యగలరా? ఎందుకు అంత చంద్రబాబు పై కోపం?అక్కసు? మీరు వయ్యస్సులో వుండి మీరు రాష్ట్రాన్ని ఉద్ధరించింది ఏమిటి? పదే,పదే చంద్రబాబు ముసలివాడు అంటూ విమర్శిస్తున్నారు . మీకు ముసలి తనం రాదా?ఇప్పటికే 50 ఏళ్ళు వచ్చాయి. ముసలివాడు అని విమర్శించడంకాదు చంద్రబాబు కన్నా గొప్పగా పరి పాలించాను చెప్పుకోవాలి. కనీసం చంద్రబాబు వయస్సు కు కూడా గౌరవ ఇవ్వకుండా జగన్ రెడ్డి వాడుతున్నఅసభ్య పదజాలాన్ని సభ్య సమాజం ఆమోదించదు.చంద్రబాబు ఏడుపదులు దాటిన వయ్యస్సులోను నిత్యం రాష్ట్రం కోసం,ప్రజలకోసం పనిచేస్తున్నారు తప్ప,అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ ను అధోగతి పాలు చెయ్యలేదు. ప్రజా ధనాన్ని, ప్రజల సంపద దోచుకోలేదు. విద్యాదీవెన కార్యక్రమానికి చుట్టుపక్కల వున్నవేల మంది విద్యార్థులను బహిరంగ సభకు తరలించిన విద్యార్ధులకు వారి భవిష్యత్‌కు సంబంధించి నాలుగు మంచి మాటలు చెప్పకుండా విద్యార్థులతో రాజకీయా లేమిటి?.రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ముఖ్యమంత్రిగా వుండి భావి పౌరులుగా తయారు అవుతున్న విద్యార్థుల సభలో వారికి ఎలాంటి సందేశం ఇస్తున్నామన్నఇంగితం లేకుండా 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పని చేసి దేశ,విదేశాల్లో గుర్తింపు పొంది రాష్ట్రాభివృద్ధికి, తెలుగుప్రజల అభివృద్ధికి నిరంతరం పాటుపడిన చంద్రబాబుని ముసలి వాడు అని అవమానిస్తారా ?అవునులే మీకు తిట్టడం తప్ప,మంచిమాటలు చెప్పడం మీకు తెలిస్తే కదా? మీకు తెలిసిన విద్యలు రెండు మాత్రమే. ఒకటి తిట్టడం, రెండు పచ్చి అబద్దాలు చెప్పడం. ప్రజల కోసం సర్వం త్యాగం చేసి మహా, మహులకు జన్మనిచ్చిన తెలుగు గడ్డపై ఇటువంటి అల్పులు ఉండటం విషాదకరం.జుగుప్సాకరంగా వ్యవహరిస్తూ సభ్యత,సంస్కారాలకు తిలోదకాలు ఇస్తున్నారు. జగన్ వాడుతున్న భాష ఇంటా,బయట అందరికి రోతపుట్టిస్తున్నది. ఏమాత్రం స్థాయి లేని, క్యారెక్టర్, విలువలు లేని వారు కూడా ఈ విధంగా వ్యవహరిం చరు. నలభై ఏళ్లకు పైగా ఎందరో యోధాను,యోధులతో కలసి పనిచేసిన నాయకుడు చంద్రబాబు. ఏనాడు ఆయనను ఎవ్వరు ఈ విధంగా అవమానించలేదు. ఆయన పై అసహ్యంగా మాట్లాడలేదు.చంద్రబాబుకి సముద్రం అంత సహనం వుంది. పడగొట్టిన రాష్ట్రాన్ని గొడ్డు చాకిరి చేసి రాష్ట్రాన్ని నిలబెట్టారు. అయినా ఎన్నికల్లో 23 సీట్లు మాత్రమే గెలిపించినా ప్రజల నిర్ణయాన్ని శిరసావహించి ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల పక్షాన పోరాడుతు న్నారు. అధికారంలో వున్నా,లేకపోయి నా పాలనా దక్షునిగా చరిత్రలో చంద్రబాబు నిలిచిపోయారు. ఏ మాత్రం మానవత్వం వున్నా చంద్రబాబును ఈ విధంగా అవమానించరు. ఉన్నది ఉన్నట్లు,జరిగింది జరిగినట్లు రాస్తున్న మీడియాను ఎల్లో మీడియా అని,దుష్ట చతుష్టయం, తోడేళ్ళు,దొంగల ముఠా అని దుమ్మెత్తి పోస్తున్నారు జగన్ రెడ్డి .ఆంధ్రప్రదేశ్ అధోగతి పాలు కావడా నికి, అప్పులు పాలుకావడానికి మీడియా కారణమా? మూడు మీడియా వ్యవస్థలపై యుద్ధం చేస్తున్నాను అంటూ బటన్ నొక్కుడు కార్యక్రమాల్లో చెబుతు న్నారు.తోడేళ్ళు అందరు ఏకమవుతున్నా రు అంటూ ఆరోపిస్తున్నారు. పాలన ప్రజాకంటకంగా మారినప్పుడు పాలకులకు వ్యతిరేకంగా బాధితులు అంతా ఏకమవుతారు. జగన్ ప్యాక్షనిష్టు పోకడవల్ల నష్ట పోయిన వారందరు ఏక మవుతున్నారు.జగన్ అసమర్థ పాలనలో ప్రజలు హాహా కారాలు చేస్తున్నారు. సాధారణంగా తన అసమర్ధత,అవినీతి గురించి అవతల వారికి తెలిసిన తర్వాత ఏ వ్యక్తికీ అయినా ఆందోళన మొదలు అవుతుంది. ఆ ఆందోళన జగన్ మాటల్లో వ్యక్తమవుతోంది. ప్రతిపక్షాలను,మీడియాను తోడేళ్లతో పోలుస్తున్నారు.వైసిపిని ఎదుర్కొనేందుకు ఏకమవుతున్న వారందరిని జంతు జాలంతో పోల్చడం రాజకీయ ఇంగిత జ్ఞానం వున్నవారెవ్వరూ పోల్చరు . జగన్ లో భయాందోళనలు భయలు దేరండం వల్లనే ఆయన కళ్ళల్లో భయం కనిపిస్తుంది.ప్రభుత్వ దుర్విధానాల వల్ల రాష్ట్ర విశాల ప్రయోజనాలు దెబ్బతింటు న్నాయని కొన్ని మీడియా వ్యవస్థలు రాష్ట్ర హితంకోసం పోరాటం చేస్తు న్నాయి. అటువంటి మీడియా వ్యవస్థల పై విషం కక్కుతూ కక్ష సాధిస్తూ దాడులకు దిగుతున్నారు. సొంత మీడియాను, కొన్ని కూలి మీడియాను సొంత రాజకీయ ప్రయోజనాలకు అడ్డంగా వాడుకొంటున్న జగన్ వున్నది ఉన్నట్లు రాస్తున్న,చూపిస్తున్న ఇతర మీడియా వ్యవస్థలపై నిందలు వెయ్య డం సిగ్గుచేటు. జగన్‌కి రాద్ధాంతము తప్ప,సిద్ధాంతము లేదు.విద్వేషం తప్ప .విజ్ఞత లేదు.ఆవేశం తప్ప,ఆలోచన లేదు. గొంతెత్తి ప్రశ్నిస్తున్నవారి గొంతులు నొక్కేస్తున్నారు.నాలుగేళ్లుగా ఒక్కటంటే ఒక్కటి కూడా పత్రికా సమావేశం నిర్వహించని ముఖ్యమంత్రిగా మిగిలిపోయ్యారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రాభ్యుదయం కోరి పడ గొట్టిన రాష్ట్రాన్ని సొంత కాళ్లపై నిలబెట్టడానికి చేసిన ప్రయత్నాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు.అమరావతి కి అన్యాయం చెయ్యడం లేదు మిగిలిన ప్రాంతాలకు న్యాయం చేస్తున్నామన్న కపట నాటకంతో అమరావతికి మరణ శాసనం రాశారు. రాజధాని అమరావతి తెలుగు ప్రజల కలల రూపంగా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందడాన్ని భరించలేక రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇవ్వడానికి వెనకాడని జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వుండటానికి అర్హులేనా ? మీరు దయచేసి ముఖ్యమంత్రిగా మూటా ముల్లె సర్దుకోవడం మంచింది. భరించలేని భాధ్యతా రాహిత్యంతో పరిపాలన సాగిస్తున్నారు.నవ్యాంధ్రా వెలిగి పోతుందో,నలిగి పోతుందో తాడేపల్లి ప్యాలెస్ నుండి ఒక్క సారి తల బయట పెట్టి చూడండి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వమనేది లేదు. ప్రజల జీవితాల్లో గాఢాంధకారం అలుముకొన్నది.మీ తోలు మందం ఏలుబడిలో పెరిగిన ధరల దాటికి ప్రజల బతుకులు గిడసబారాయి. నిరుద్యోగం, ప్రభుత్వ అస్తవ్యస్త నిర్ణయాలు, వికేంద్రీకరణ రాజకీయాలు, జగన్ రెడ్డి పరిపాలన ప్రజల పాలిట శాపంగా మారాయి. మీ పాలనలో ఇసుక, మట్టి, గనులు, భూములు, డ్రగ్స్,గంజాయి వంటి అక్రమాల విశృంఖలత్వం ఎంత విచ్చలవిడిగా సాగుతుందో కళ్ళకు కడుతున్నది. అవినీతి, అరాచకం, అణచివేత, హత్యలు, హత్యాచారాలు, నియంతృత్వంతో నలిగిపోతున్న నవ్యాంధ్రా ను,సమాజాన్ని కాపాడాలి అంటే ముందు మీరు దయచేసి దిగిపోవడం తప్ప మరోమార్గం లేదు.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అక్రమ ఇసుక మట్టి తవ్వకాలతో లంక గ్రామాల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ఈ దిబ్బలు కారణంగా వరదలు వచ్చినా గ్రామాలు ముంపుకు గురవ్వకుండా వుంటాయి. - వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్యే

## రూ. 28లక్షల ఎంపీ ల్యాడ్ నిధులు విడుదలపై హర్షం



ఇచ్ఛాపురం మండలంలోని బాహుదా ఇరిగేషన్ గ్రోయిన్ మరమ్మతుల కోసం ఎంపి కింజరాపు రామ్మోహన్నాయుడు తన ఎంపీల్యాడ్ నిధుల నుంచి రూ. 28లక్షల నిధులు మంజూరు చేసినట్లు శనివారం నియోజకవర్గ రైతు కుల సంఘం కన్వీనర్ జన్నెల సూర్యవరప్రసాదరావు తెలిపారు. స్థానిక జామి ఎల్లమ్మ ఆలయం వద్ద సమావేశం నిర్వహించి ఎంపికు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ లేఖ మేరకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ జలవనరుల శాఖకు ఉత్తర్వులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

## జమ్మలమడుగులో టిడిని జెండా ఎగరాలి



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మలమడుగు నియోజకవర్గంలో పసుపు జెండా ఎగిరేటట్లు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైనికుల్లా ముందుకు దూసుకెళ్లాలని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ముద్దనూరులోని టిడిపి కార్యాలయంలో ముద్దనూరు, ఎర్రగుంట్ల, కొండాపురం మండలాల టిడిపి నాయకుల, బూత్, యూనిట్ ఏజెంట్లకు ఇంటిగ్రేడ్ శిక్షణ కార్యక్రమాన్ని భూపేష్ నిర్వహించారు. ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. జగన్ పాలనలో సామాన్యుడి బతకలేని స్థితిలో ఉన్నారని పెరిగిన ధరలతో సతమతమవుతున్నాడని ప్రజలకు వివరించాలన్నారు.

## ఎన్ టి రామారావు కాంస్య విగ్రహానికి సుందరీకరణ పనులు



పెనుగంచిప్రోలు పాత సినిమా హాల్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా కాంస్య విగ్రహానికి సుందరీకరణ పనులు గత వారం రోజుల నుండి ప్రారంభమై నేటితో పూర్తి అయినవి. ఈ సుందరీకరణ పనులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య సుమారు లక్ష రూపాయలు ఖర్చు చేసినారు. వారం రోజుల్లో ఈ పనులు పూర్తి చేయటం పట్ల తెలుగు తమ్ముళ్లు సంతోషం వ్యక్తపరుస్తూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య కు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## కక్షపూరితంగానే సాయి కళ్యాణి అక్రమ అరెస్టు

### వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, జయలక్ష్మీల పరామర్శ



జగన్మోహన్‌రెడ్డి వైఫల్యాలు, ప్రభుత్వ అవినీతి, దుర్మార్గాలను ఎత్తిచూపుతున్నందుకే సాయికళ్యాణిపై వైసీపీ ప్రభుత్వం కక్షకట్టిందని తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, అన్నాబత్తిన జయలక్ష్మి వ్యాఖ్యానించారు. గన్నవరం దాడి ఘటన కేసులో అక్రమ అరెస్టుకు గురై ఇటీవల బెయిల్ పై విడుదలైన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయికల్యాణిని ఆమె కుటుంబ సభ్యులను కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్‌లోని వారి నివాసంలో పరామర్శించారు. వైసీపీ ప్రభుత్వంపై సాయి కళ్యాణి చేస్తున్న పోరాటాన్ని అభినందించారు. అరెస్టు జరిగిన తీరు మరియు కుటుంబ సభ్యులపై పెట్టిన మరో అక్రమ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలు, ప్రభుత్వ అవినీతి, దుర్మార్గాలను ఎత్తిచూపుతున్నందుకే కల్యాణిపై వైసీపీ ప్రభుత్వం కక్షకట్టిందన్నారు. కల్యాణిని అరెస్ట్ చేసిన విధానం సభ్యసమాజానికే తలవంపులు తెచ్చే విధంగా ఉన్నాయన్నారు. బాబాయ్‌ని చంపినవారిని పక్కనపెట్టుకొని ముఖ్యమంత్రి ఢిల్లీపర్యటనలు చేస్తుంటే, ప్రతిపక్షానికి చెందిన మహిళానేతల్ని మాత్రం దేశద్రోహుల్లా పోలీసులు చూడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అనిత ధ్వజమెత్తారు. అనంతరం గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ వైసీపీ నేతల మెప్పు కోసం తప్పుడు కేసులు బనాయిస్తూ... మహిళలని చూడకుండా వేధిస్తున్న ప్రతీ ఒక్కరూ చట్టం ముందు నిలబడే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. సాయి కళ్యాణి కుటుంబానికి తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## టీడీపీని గెలిపిస్తే నే రాష్ట్రానికి భవిషత్తు



మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం రెడ్డివారి పల్లి గ్రామపంచాయతీ లో వడ్డిపల్లి, దుర్గం వారి పల్లి, పిట్టావాండ్లపల్లిలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు రమణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ జె వెంకటేష్, మాజీ జడ్పీటిసి మునిరత్న, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన అవశ్యకతను వివరించారు. హౌస్ మ్యాపింగ్ చేస్తూ ఓటర్ వెరిఫికేషన్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజా నాయుడు, లక్ష్మన్న , రామచంద్ర, మునెప్ప, గణేష్, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## మే 11న ఎస్.కోటకు చంద్రబాబు



శృంగవరపుకోట నియోజకవర్గములో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారని శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు. ఉత్తరాంధ్ర నియోజకవర్గ ఇంఛార్జ్ బుద్దా వెంకన్న మరియు విశాఖ టీడీపీ పార్లమెంట్ ఇంఛార్జ్ నిమ్మకాయల చినరాజప్ప ఇచ్చిన సమాచారం మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మే నెల 11న శృంగవరపుకోట నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. కావున శృంగవరపుకోట నియోజకవర్గములోని ఐదు మండలాల్లో ఉన్న వివిధ హెూదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, అభిమానులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా టీడీపీ శ్రేణులకు కోళ్ల లలిత కుమారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి అవకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), జిసెట్టి అరుణ, వార్డు మెంబర్ యలమంచిలి అక్కునాయుడు, సరిపల్లి రామకృష్ణ, గనివాడ బంగారు నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు పెదగాడ రాజు, వసంత సత్యారావు, మోపాడ చిన్ని కృష్ణ, ఎస్. టి. ఆర్, శిలపరశెట్టి శేఖర్, బాలి రామకృష్ణ, వసంత వెంకటరమణ, బుర్రు అప్పారావు, వల్లయ్య, చిన్నా, అంబటి శ్రీను, టీడీపీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ముష్కర మూకలకు ఆశ్రయం కల్పించే దేశాలు కూడా ఆ ముఠాల నుంచి ముప్పు ఎదుర్కొక తప్పదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించకూడదు. ముష్కర ముఠాలను మద్దతుదారులను బాధ్యులను చేయాలి.

– రాజ్‌నాథ్ సింగ్, రక్షణ మంత్రి



# చిక్కుల్లో స్టాలిన్!

**తమిళనాడు కోటపై బీజేపీ చూపు**

**అన్నా డీఎంకెతో మోదీ చెట్టపట్టాల్**

**డీఎంకే మెడకు చుట్టుకున్న రెండు చట్టాలు**

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చిక్కుల్లో ఉన్నారు. ఒకపక్క ఆయన అనాలోచిత నిర్ణయాలు, మరో వైపు అన్నా డీఎంకేతో బీజేపీ మధ్య స్నేహబంధం ఆయన్ని ఊపిరి సలుపుకోనివ్వడం లేదు. త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు రాజకీయాలకు నైతిక బంధం ఏర్పడనుందని, బీజేపీ-ఏఐఏడీఎంకే మధ్య పొత్తు కొనసాగుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ చిక్కుల్లో పడ్డారు. పాలనాధికారిగా ఆయన అసమర్థత అధికార పార్టీ రాజకీయ దివాళాకోరుతనాన్ని ప్రదర్శిస్తోంది. 2021లో దశాబ్దం తర్వాత తమిళనాడులో ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) తిరిగి అధికారంలోకి వచ్చింది. సంప్రదింపుల ప్రక్రియ ద్వారా రాజకీయంగా సున్నితమైన అంశాలను పరిష్కరించడంలో తండ్రి ఎం కరుణానిధి వలె పారదర్శకంగా లేరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెలారంభంలో తమిళనాడులో పర్యటించారు. ఆ తర్వాత సౌరాష్ట్ర తమిళ సంగమం మెగా షో ఉంది. తమిళనాడు రాజకీయాల్లో బిజెపి ప్రవేశించిందని రుజువు చేసే కొన్ని అంశాలు ఇవి. తమిళనాడులో గత కొంతకాలంగా రాజకీయ పరిణామాలు



చోటుచేసుకుంటున్నాయి. డీఎంకెలో అంతర్గత పోరు తిరిగి వచ్చింది. అయితే దాని కార్యకర్తలు బస్సు ఆపరేటర్లు, రేషన్ షాపు యజమానులను బెదిరించడం కనిపించింది. గవర్నర్ ఆర్‌ఎన్ రవి కేంద్రం 'ఎజెండా'ను అమలు చేస్తున్నారని డీఎంకే ఆరోపించింది. ఉత్తర భారత వలసదారులు రాష్ట్రంలో పానీ పూరీని మాత్రమే విక్రయిస్తారని, గవర్నర్ కూడా అలాంటి వారేనని డీఎంకే నేత ఆర్‌ఎస్ భారతి అన్నారు. ఉత్తర భారతదేశం నుంచి 10 లక్షల మంది వలసదారులు రాష్ట్రంలో వ్యవసాయం, నిర్మాణం, ఆతిథ్యం ఇతర పరిశ్రమలలో పనిచేస్తున్నారు. ప్రతిపక్ష అన్నాడీఎంకే అధినేత ఎడప్పాడి పళనిసామి పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాపై ఎన్నికల సంఘం నుంచి గుర్తింపు పొందారు.

డీఎంకేతో చాలా చనువుగా ఉన్న పన్నీర్‌సెల్వం నేతృత్వంలోని ఏఐఏడీఎంకే వర్గం గుర్తును తిరిగి పొందేందుకు న్యాయ పోరాటం చేస్తుందని ఊహించిన స్టాలిన్‌కు ఇది పెద్ద ఎదురుదెబ్బ. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె అన్నామలై కేంద్ర నాయకత్వం మద్దతుతో చెన్నైలో డీఎంకే ఫైల్స్ విడుదల చేశారు. పార్టీ సీనియర్ నేతలపై వచ్చిన అవినీతి ఆరోపణల వీడియో సంకలనం. త్వరలో ఆర్థిక మంత్రి పీటీఆర్ త్యాగరాజన్‌కి సంబంధించిన ఆడియో క్లిప్ వైరల్‌గా మారింది. స్టాలిన్ కుటుంబంపై 30 వేల కోట్ల కుంభకోణానికి సంబంధించిన ఆరోపణలను క్లిప్ చేసింది. తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ రెండు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టారు. క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులాల సభ్యులకు చట్టబద్ధమైన రక్షణ, హక్కులు, రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగాన్ని సవరించాలని మొదట కేంద్రాన్ని కోరింది. స్టాలిన్ చేసిన రెండవ తీర్మానం ఫ్యాక్టరీల చట్టం 1948లో పని గంటలను ఎనిమిది నుంచి 12కి పెంచడానికి సవరణ కోరుతూ ఒక బిల్లు. ఇది కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా డీఎంకే మిత్రపక్షం) సిపిఎం (మార్క్సిస్ట్) డిఎంకే సహా మిత్రపక్షాలను ఆగ్రహానికి గురి చేసింది.

## రెజ్లర్లకు ప్రియాంక మద్దతు



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న రెజ్లర్లకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా శనివారం సంఘీభావం తెలిపారు. లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను ప్రభుత్వం రక్షిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూడా రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) చీఫ్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత రోజు కర్ణాటకలో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన ప్రియాంక గాంధీ ఉదయం జంతర్ మంతర్ చేరుకుని రెజ్లర్లతో సంభాషించారు.

## నన్ను 91 సార్లు దూషించారు

### కాంగ్రెస్ నేతలపై మోదీ ఫిర్యాదు

కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. మల్లికార్జున్ ఖర్గే తనపై విషపూరిత పాములా విరుచుకుపడుతున్నారని, ఇప్పటి వరకు తనపై ఆ పార్టీ నేతలు తనపై 91 సార్లు వివిధ రకాల దూషణలకు దిగారని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అన్నారు. ఎన్నికలు జరగనున్న కర్ణాటకలో ఆధిపత్య లింగాయత్ కమ్యూనిటీని కూడా కాంగ్రెస్ దుర్వినియోగం చేస్తోందని ఆరోపించిన ప్రధాని, పాత పార్టీ బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను దుర్వినియోగం చేసిందని, వీర్ సావర్కర్‌ను దుర్వినియోగం చేయడంలో నిమగ్నమైందని అన్నారు. మార్చి 29న ఎన్నికలు ప్రకటించిన తర్వాత ఎన్నికల ప్రచారానికి రాష్ట్రానికి వచ్చిన తొలి పర్యటనలో మోదీ... ప్రజలు ఓట్లతో సమాధానం ఇస్తారని, బీజేపీపై బురద జల్లినంత మాత్రాన కమలం పోతుందని భావించవద్దని అన్నారు. సామాన్యుల గురించి మాట్లాడే, వారి అవినీతిని



బయటపెట్టే, స్వార్థ రాజకీయాలపై దాడి చేసే ప్రతి ఒక్కరినీ కాంగ్రెస్ అసహ్యించుకుంటుందని, అలాంటి వారిపై కాంగ్రెస్ ద్వేషం శాశ్వతం అవుతుందని వ్యాఖ్యానించారు. బీదర్ జిల్లాలో జరిగిన ఓ బహిరంగ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో 'చౌకీదార్ చోర్ హై' అని ప్రచారం చేశారని, తర్వాత 'మోదీ చోర్' అన్నారని, తర్వాత 'ఓబీసీ కమ్యూనిటీలు చోర్' అన్నారని విమర్శించారు.

## బైజూస్ సీఈఓ కార్యాలయంలో ఈడీ సోదాలు

బెంగళూరులో ఉన్న బైజూస్ సీఈఓ రవీంద్రన్ బైజూ కార్యాలయం, నివాస ప్రాంగణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం శనివారం సోదాలు చేసింది. విదేశీ మారకపు ఉల్లంఘనకు సంబంధించి పలు పత్రాలు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకుంది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) నిబంధనల ప్రకారం మొత్తం మూడు ప్రాంగణాలు, రెండు వ్యాపారాలు, ఒక నివాస గృహంపై ఇటీవల దాడులు జరిగాయి. వివిధ నేరారోపణ పత్రాలు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నట్లు ఏజెన్సీ తెలిపింది. ప్రైవేట్ వ్యక్తుల ద్వారా వచ్చిన వివిధ ఫిర్యాదుల ఆధారంగా ఈ చర్య తీసుకున్నారు. రవీంద్రన్ బైజుకు అనేక సమన్లు జారీ చేసినా స్పందించలేదని ఈడీ అధికారులు తెలిపారు. 2011-2023లో దాదాపు రూ. 28,000 కోట్ల మేరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పొందినట్లు ఆరోపణలున్నాయి. ఇదే కాలంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పేరుతో కంపెనీ దాదాపు రూ.9,754 కోట్లను వివిధ విదేశీ అధికార పరిధికి పంపించిందని ఏజెన్సీ తెలిపింది.

## కిడ్నాప్, హత్య కేసుల్లో ఎమ్మెల్యే ముఖ్తార్ అన్సారీకి పదేళ్ల జైలు



కిడ్నాప్, హత్య కేసులకు సంబంధించి గ్యాంగ్‌స్టర్-రాజకీయ నాయకుడు ముఖ్తార్ అన్సారీకి ఘాజీపూర్‌లోని కోర్టు శనివారం 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేసిన ముఖ్తార్ అన్సారీపై ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు తీర్పు వెలువరించింది. రూ. 5 లక్షల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ముక్తార్ అన్సారీ భార్య షైస్తా పర్వీన్ లాగా పరారీలో ఉన్నారు. ఆమె దేశం పారిపోకుండా పోలీసులు శోధిస్తున్నారు. బిగించారు. ముఖ్తార్ అన్సారీ, ఆయన అన్నయ్య, బిఎస్పి ఎంపి అఫ్జల్ అన్సారీపై కిడ్నాప్, హత్య కేసుల తీర్పుకు ముందు కోర్టు వెలుపల భద్రతను పెంచారు. ఐదుసార్లు మాజీ ఎమ్మెల్యేగా ఎన్నికైన ముఖ్తార్ అన్సారీ, 1996లో విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) నాయకుడు నందకిషోర్ రుంగ్తా కిడ్నాప్ కేసు, 2005లో బిజెపి ఎమ్మెల్యే కృష్ణానంద్ రాయ్ హత్య కేసులో ప్రమేయం ఉన్నందున కేసు నమోదైంది.

## సహకరించేందుకు సిద్ధం

### డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌పై ఎఫ్ఐఆర్

న్యూఢిల్లీ - 'సుప్రీం కోర్టు కంటే తాను పెద్దవాడిని కాదని, ఉన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నా'నని డబ్ల్యుఎఫ్ఐ చీఫ్, ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ అన్నారు. తనపై లైంగిక వేధింపుల ఆరోపణల మధ్య, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్ శుక్రవారం మాట్లాడుతూ, చట్టంపై తనకు నమ్మకం ఉన్నందున తనపై సుప్రీంకోర్టు ఎఫ్ఐఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని, విచారణలో సహకరించ డానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. బిజెపి ఎంపిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తాజా రౌండ్ నిరసన, సిట్‌ను కొనసాగిస్తున్నారు. తన సహాయం అవసరమైనప్పుడు దర్యాప్తుకు సహకరిస్తానని సింగ్ చెప్పారు. తాను తప్పించుకోలేదని, తన నివాసంలో ఉన్నానని కూడా సింగ్ స్పష్టం చేశారు. 'నేను చట్టానికి కట్టుబడి ఉన్నాను.

చైతన్యరథం
https://www.telugudesam.org/



"అమెరికా-దక్షిణ కొరియా అణు నిరోధక ఒప్పందం నేపథ్యంలో తమ దేశం సైనిక శక్తిని ప్రదర్శిస్తుంది. మా దేశ సరిహద్దుల్లో మీరు ఎన్ని మిలటరీ ఎక్సర్‌సైజులు చేస్తే మేము అందుకు రెట్టింపు స్థాయిలో మా ఆయుధ బలాలను చాటుకుంటాం.

- కిమ్ యో జాంగ్, కిమ్ సోదరి

# పురిట్లోనే 'సంధి' కొట్టింది!

## సూడాన్ ఒప్పందానికి విఘాతం

## ల్యాండ్ అవుతున్న టర్కీ విమానం కూల్చివేత

## వైమానిక దాడులు, ఫిరంగి మోతలతో ప్రతిధ్వనిస్తున్న ఖార్టూమ్

ఖార్టూమ్ - టర్కిష్ విమానం కూల్చడంతో సుడాన్ వీధి యుద్ధాలు సంధి యత్నాలను భంగపరిచేలా ఉన్నాయి. వీధి యుద్ధాలు, తుపాకీ కాల్పులు సూడాన్‌లో ప్రపంచదేశాలు ఆశించిన సంధికి తూట్లు పొడుస్తున్నాయి. ఇప్పుడు సంధి ఒప్పందాన్ని మూడు రోజుల పొడిగించినప్పటికీ పోరు నిలిచిపోలేదు. టర్కీ తరలింపు విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించినప్పుడు కాల్పివేతకు గురైంది. ఖార్టూమ్‌కు ఉత్తరాన 12.5 మైళ్ల (20కిమీ) దూరంలో జనరల్ అబ్దెల్ ఫట్టా అల్-బుర్హాన్‌కు విధేయులైన సూడానీస్ సాయుధ దళాలు, దాని ప్రత్యర్థి, రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) పారామిలిటరీ గ్రూప్ మధ్య జరిగిన పోరులో టర్కీ విమానం కూల్చివేతకు కారణమని తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు ఎస్ఏఎఫ్‌ని ఆర్ఎస్ఎఫ్ పదేపదే నిందించింది. వారు వైమానిక దాడులు, ఫిరంగి కాల్పులతో సంధిని ఉల్లంఘించారని పేర్కొంది. ఆర్ఎస్ఎఫ్ అధిపతి, హేమెట్టి అని పిలువబడే జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దగాలో తాము సూడాన్‌ను నాశనం చేయాలనుకోవడం లేదని, శత్రుత్వం ఆగిపోయే వరకు తాను చర్చలు జరపబోనని బీబీసీకి చెప్పారు. టర్కీ రక్షణ మంత్రిత్వ శాఖ దేశంలో కొనసాగుతున్న విధ్వంసాన్ని, పోరును ధ్రువీకరించింది. ఐరాస ప్రకారం, జనరల్స్ పోరులో కనీసం 512 మంది మరణించారు. దాదాపు 4,200 మంది గాయపడ్డారు. దీర్ఘకాలంగా సమస్యాత్మకంగా ఉన్న



డార్ఫర్‌లో హింసాత్మక నివేదికలు కూడా పెరుగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయ ప్రతినిధి ప్రకారం, సంఘర్షణతో తిరిగి పుంజుకున్న మతాంతర హింసలో సోమవారం నుంచి డార్ఫర్‌లో కనీసం 96 మంది మరణించారు. ఖార్టూమ్‌లోని ఐదు, డార్ఫర్‌లో ఇద్దరు సహా కనీసం ఎనిమిది జైళ్ల నుంచి తప్పించుకోవడం గందరగోళాన్ని పెంచుతున్నాయని ప్రతినిధి చెప్పారు. పౌర సమాజ సమూహం, వెస్ట్ డార్ఫర్ రాష్ట్ర రాజధాని ఎల్ జెనీనాలో ఇళ్లపై రాకెట్లను ప్రయోగిస్తున్నారని డార్ఫర్ బార్ అసోసియేషన్ తెలిపింది. సైన్యం మరియు ఆర్ఎస్ఎఫ్ మధ్య వివాదం, గందరగోళాన్ని ఉపయోగించుకుని పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని అనేక ఇతర మిలీషియాలకు దారితీస్తుందని విశ్లేషకులు చాలా రోజులుగా హెచ్చరిస్తున్నారు. ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్ కోసం ఆఫ్రికా హార్న్ డైరెక్టర్ అలాన్ బోస్వెల్ ఇలా అన్నారు - 'రాజధానిలో రెండు పార్టీలు డాగ్‌ఫైట్‌లో ఉన్నాయి. ఎవరిది పైచేయి అనేది అస్పష్టంగా ఉంది. ఏ పార్టీ కూడా ఒకరినొకరు విశ్వసించదు. ఒకరినొకరు చంపుకోవడానికి ప్రయత్నిస్తున్నా'రని ప్రకటించారు. ఉత్తర ఖార్టూమ్‌లోని బహ్రీలోని రెండు ప్రాంతాలపై దట్టమైన పొగ మేఘాలు శు క్రవారం ఎగసిపడుతున్నాయి. ఈ భయానక పోరుకు భయపడి పౌరులు బయటకు రావడమే మానకున్నారు. ఆహారం, నీరు, ఇంధనం లేదా విద్యుత్ బాధలు కూడా వారిని వెన్నాడుతున్నాయి. వేలాది మంది సూడానీస్ మరియు విదేశీ పౌరులు రాజధాని నుంచి పోర్ట్ సూడాన్ కోసం ఎర్ర సముద్ర తీరం లేదా పొరుగు దేశాల సరిహద్దులకు పారిపోయారు. దాదాపు రెండు వారాల క్రితం యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి సుమారు 20,000 మంది ప్రజలు, ప్రధానంగా చాడియన్, సుడానీస్ జాతీయులు, సూడాన్ సరిహద్దు దాటి చాద్‌లోకి ప్రవేశించారని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ తెలిపింది. యుఎన్ శరణార్థి ఏజెన్సీ అంచనా ప్రకారం సూడాన్ నుంచి రాబోయే వారాల్లో 100,000 మంది ప్రజలు చాడ్‌లో ఆశ్రయం పొందవచ్చని, అలాగే మరో 170,000 మంది ప్రజలు దక్షిణ సూడాన్‌కు పారిపోతారని అంచనా వేసింది.

## అంతరిక్ష నడకను పూర్తి చేసిన తొలి అరబ్ వ్యోమగామి



దుబాయ్ - యుఏఈ వ్యోమగామి సుల్తాన్ అల్-నెయాది అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి సాహసయాత్రలో అంతరిక్ష నడకను పూర్తి చేస్తున్న సమయంలో మొదటి అరబ్‌గా నిలిచాడు. చారిత్రాత్మక అంతరిక్ష నడక ఐఎస్ఎస్ ట్రస్ నిర్మాణం స్టార్‌బోర్డ్ వైపు ఖాళీ స్థలంలో 7.01 గంటల పాటు కొనసాగి రెండు కీలక లక్ష్యాలను సాధించింది. నాసా ఫ్లైట్ ఇంజనీర్ స్టీఫెన్ బోవెన్‌తో కలిసి అల్-నెయాది చేపట్టిన ఎక్స్‌ట్రావెహిక్యులర్ యాక్టివిటీ (ఈవీఏ) లక్ష్యాలలో ఒకటి, పవర్ కేబుళ్లను రౌటింగ్ చేయడంతో కూడిన సన్నాహక పనుల శ్రేణిపై పనిచేయడం, ఇది విజయవంతంగా ముగిసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ రోల్-అవుట్ సోలార్ అర్రే (ఐఆర్ఓఎస్ఏ) అని పిలువబడే స్పేస్ స్టేషన్ నాల్గవ రోల్-అవుట్ సోలార్ అర్రే ఇన్‌స్టాలేషన్‌కు పూర్వగామిగా ఈ కేబుల్ పనులు పూర్తయ్యాయి. ఇది రాబోయే స్పేస్‌ఎక్స్ డ్రాగన్ కార్గో మిషన్‌లో పంపిణీ చేయబడుతుంది. కీలకమైన రేడియో ఫ్రీక్వెన్సీ గ్రూప్ (ఆర్ఎఫ్‌జీ) యూనిట్‌ను తిరిగి పొందడం తదుపరి లక్ష్యం. అంతరిక్ష నడకను ప్రారంభించడానికి ముందు, అల్-నెయాది, బోవెన్ శరీరాల నుంచి నత్రజనిని తొలగించడానికి రెండు గంటల ఆక్సిజన్ ప్రక్షాళన చేశారు.

## రష్యా క్షిపణి, డ్రోన్ దాడిలో 22 మంది మృతి



కైవ్ - శుక్రవారంఉక్రెయిన్‌పై రష్యా క్షిపణులు, డ్రోన్ల దాడిలో దాదాపు 22 మంది మరణించారు. రష్యా ఉక్రెయిన్‌పై 20కి పైగా క్రూయిజ్ క్షిపణులు, రెండు డ్రోన్‌లను పేల్చింది. కనీసం 22 మంది మరణించారు, రాత్రిపూట దాడిలో రెండు క్షిపణులు అపార్ట్‌మెంట్ భవనంలోకి దూసుకెళ్లడంతో దాదాపు అందరూ మరణించారని అధికారులు తెలిపారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. క్షిపణి దాడులు దాదాపు రెండు నెలల్లో ఉక్రెయిన్ రాజధాని కైవ్‌పై జరిగిన మొదటి దాడిని కలిగి ఉన్నాయి. అయితే ఎటువంటి లక్ష్యాలను తాకినట్లు నివేదికలు లేవు.

## దేవాలయాలపై తమిళుల దాడులు తీవ్ర

ఇటీవలి వారాల్లో హిందూ దేవాలయాలపై శ్రీలంకలో తమిళుల దాడులు పెరుగుతున్నాయి. ఈ ధోరణి ద్వీపం ఉత్తరాన రాష్ట్రం కొనసాగుతున్న సింహాళీకరణ ప్రాజెక్ట్‌లో భాగమని వారు గమనించారు. ఇటీవలి వారాల్లో తమిళ మీడియా దేవాలయాల్లో అనేక విధ్వంసక సంఘటనలను నివేదించింది. ఇక్కడ హిందూ దేవతలు తప్పిపోయినట్లు లేదా దెబ్బతిన్నట్లు కనుగొనబడింది. జాఫ్నాలో, కొంతమంది తమిళులు హిందూ దేవతను బహిరంగ ప్రదేశంలో ఉంచడం ద్వారా ఈ ధోరణిని ఎదుర్కొనేందుకు ప్రయత్నించారు. పోలీసులు దానిని తొలగించాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు.

## అది అంతర్గత సామాజిక అంశం

### 'మహిళా నిషేధంపై తాలిబన్

కాబూల్ - తాము విధించిన మహిళా నిషేధమనేది తమ అంతర్గత సామాజిక అంశమని తాలిబన్లు స్పష్టంచేశారు. ఆఫ్ఘన్ మహిళలు మాధ్యమిక విద్య, విశ్వవిద్యాలయాల నుంచి నిషేధితులయ్యారు. చాలా ప్రభుత్వ ఉద్యోగాలు, అలాగే ఎన్‌జీవోల్లో పనిచేయకుండా తాలిబన్ పాలకులు నిషేధించారు. జిమ్‌లు, పార్కులు వంటి బహిరంగ ప్రదేశాల్లో విహారాలపై కూడా నిషేధం విధించారు. ఐక్యరాజ్యసమితిలో పనిచేయకుండా ఆఫ్ఘన్ మహిళలను నిషేధించాలనే నిర్ణయం అంతర్గత సామాజిక అంశమని శుక్రవారం తాలిబాన్ అధికారులు ప్రకటించారు. ఐరాసలో మహిళలు పనిచేయడంపై విధించిన నిషేధాన్ని రద్దుచేయాలని గురువారం భద్రతామండలి కోరిన నేపథ్యంలో తాలిబన్లు ఈ విధంగా ప్రకటించారు. 15 మంది కౌన్సిల్ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఆమోదించిన భద్రతా మండలి తీర్మానం ఆఫ్ఘనిస్తాన్‌లోని ప్రపంచ సంస్థ, ఐరాస కోసం పనిచేసే మహిళలపై నిషేధం మానవ హక్కులు, మానవతా సూత్రాలను బలహీనపరుస్తుందని పేర్కొంది.

## హెచ్ 1బి లాటరీ విధానం దుర్వినియోగం:యుఎస్‌సీఐఎస్




వాషింగ్టన్ - ప్రతి సంవత్సరం విజయవంతమైన హెచ్ 1బి దరఖాస్తుదారులను ఎంపిక చేయడానికి రూపొందించిన లాటల కంప్యూటరైజ్డ్ డ్రాయింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేయడానికి, మోసపూరిత ప్రయత్నాల్లో తీవ్ర పెరుగుదలకు దారితీసిందని ఫెడరల్ ఏజెన్సీ శుక్రవారం తెలిపింది. ఆర్థిక సంవత్సరం 2023-24కి సంబంధించి హెచ్-1బి క్యాప్ సీజన్ల సాక్ష్యాధారాల ఆధారంగా యుఎస్ పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సీఐఎస్) శుక్రవారం అసాధారణ ప్రకటనలో, విస్తృతమైన పరిశోధనలు చేపట్టి పలు పిటిషన్లు తిరస్కరించింది, ఉపసంహరించుకుంది. యుఎస్‌సిఐఎస్ క్రిమినల్ ప్రాసిక్యూషన్ కోసం లా ఎన్‌ఫోర్స్‌మెంట్ రెఫరల్‌లను ప్రారంభించే ప్రక్రియలో ఉందని తెలిపింది.

## పర్యాటకం.. సంస్కృతి

చైతన్యరథం
https://www.telugudesam.org/

వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు, హెూటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.



# 1600 ఏళ్లుగా చెక్కు చెదరకుండా..



ఢిల్లీ మెహ్రౌలీలోని కుతుబ్ కాంప్లెక్స్ వద్దనున్న ఉక్కు స్తంభం 1600 ఏళ్లు గడిచినా ఇప్పటికీ చెక్కు చెదర్లేదు. ఎక్కడా తుప్పు పట్టలేదు. ఈ ఉక్కు స్తంభం దాదాపు 7.21 మీటర్ల పొడవుంది. దాని వ్యాసార్థం 41 సెంటీమీటర్లు. బరువు దాదాపు 6వేల కేజీలుంటుందని అంచనా. చారిత్రక ఆధారాల ప్రకారం దీనిని చంద్రగుప్తుడు-2 నిర్మించాడని తెలుస్తోంది. గుప్త వంశంలో ఆయనో గొప్ప రాజు. చారిత్రక ఆధారాల ప్రకారం ఈ ఇనుప స్తంభం 1600 ఏళ్ల క్రితమే ఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఈ స్తంభాన్ని ఢిల్లీకి తీసుకొచ్చారనేది కొందరి అభిప్రాయం. మొత్తానికి ఇది గుప్తుల కాలం నాటిదని తెలుస్తోంది. అయితే వారిలో ఎవరు నిర్మించారనేది సరిగ్గా తెలియరాలేదు. ఈ స్తంభంపై చాలా శాసనాలు చెక్కారు. వాటిపై సంస్కృతంలో రాజు చంద్రగుప్త-2 విక్రమాదిత్య పేరు కన్పిస్తుంది. ఆయన 375 నుంచి 415 మధ్య కాలంలో పరిపాలన సాగించాడు. కాబట్టి ఆయనే దీన్ని నిర్మించి ఉంటారని ఎక్కువ మంది విశ్వసిస్తున్నారు. ఇది హిందువుల దైవం విష్ణువు గౌరవార్థం నిర్మించారని కూడా ప్రచారం సాగుతోంది. 2003లో ఈ ఉక్కు స్తంభం రహస్యాన్ని కొందరు పరిశోధకులు ఛేదించారు. ఐఐటీ కాన్పూర్‌కు చెందిన లోహ శాస్త్రవేత్తలు ఆ పరిశోధన గురించి ఓ జర్నల్‌లో ప్రచురించారు. ఇది ప్రాచీన భారతదేశంలోని లోహ శాస్త్రవేత్తల నైపుణ్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోందని అందులో కీర్తించారు. ఈ ఉక్కు స్తంభం 'మిసావైట్' అనే రక్షిత పొరను కలిగి ఉందని వెల్లడించారు. మిసావైట్ తయారు కావడానికి ఇనుములో అధికశాతం ఫాస్పరస్ ఉండేలా చూసుకున్నారు. ప్రస్తుతం తయారు చేస్తున్న ఇనుములో 0.05 శాతం ఫాస్పరస్ మాత్రమే ఉంటుంది. కానీ, కుతుబ్ మినార్ వద్ద ఏర్పాటు చేసిన స్తంభంలో 1 శాతానికి మించి ఫాస్పరస్ ఉందట. ఈ ఉక్కు స్తంభాన్ని చేతులతో చుట్టేసి కౌగిలించుకుంటే తమకు అదృష్టం కలిసి వస్తుందని కొందరు నమ్మేవారు. అలా కొన్ని సంవత్సరాలపాటు చేయడంతో కింది భాగంలో రంగు పోవడం ప్రారంభమైంది. చాలా పలుచగా ఉండే 'మిసావైట్' పొరను పర్యాటకులు తమకు తెలియకుండానే అరిగిపోయేలా చేశారు. జరిగిన తప్పిదాన్ని ఆలస్యంగా గుర్తించిన అధికారులు స్తంభం చుట్టూ 1997లో రక్షణ కంచె ఏర్పాటు చేశారు. ఢిల్లీలో ఎలాంటి వాతావరణం ఉన్నప్పటికీ ఈ స్తంభం చెక్కు చెదరకుండా అలాగే ఉంది.

టూరిజం



## మొదటి అండర్ వాటర్ మెట్రో నగరంగా కోల్‌కతా

దేశంలో నీటి అడుగున మెట్రో రైలు (అండర్ వాటర్ మెట్రో) కలిగిన మొదటి నగరంగా కోల్‌కతా రికార్డుకెక్కనుంది. కోల్‌కతా మెట్రో రైల్ కార్పోరేషన్ (కేఎంఆర్‌సీ) ఆధ్వర్యంలో ఈస్ట్-వెస్ట్ కారిడార్‌లో ఈ ప్రాజెక్ట్ పూర్తవనుంది. హౌరా వయా కోల్‌కతా సాల్ట్ లేక్ వరకు మొత్తం 16.55 కి.మీ. ఉండే ఈ రైలు మార్గం, జూన్ 2023 నాటికల్లా పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. హుగ్లీ నది నీటి అడుగున మెట్రో ట్రైన్ ట్రాక్ నిర్మించారు. అయితే, ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పూర్తయి మెట్రో రైలు పట్టాలెక్కాల్సి ఉండగా చిన్న చిన్న కారణాల వల్ల ఆలస్యం జరుగుతుంది. భూగర్భంలో నిర్మిస్తున్న సొరంగ మార్గం వల్ల నది చుట్టు పక్కల ఉన్న ఇండ్లకి పగుళ్లు ఏర్పడ్డాయి. ఇప్పటికే ముప్పావు పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు పూర్తి చేసి అనుకున్న సమయానికంటే ముందే నీటి అడుగున ప్రయాణాన్ని మొదలు పెడతామని కేఎంఆర్ సీ తెలిపింది.



## వర్షం పడని ప్రాంతం ఉందని తెలుసా..

యెమెన్ రాజధాని సనాకు పశ్చిమ దిశలో అల్ హుత్రైబ్ అనే గ్రామం ఉంది. ఇది భూ ఉపరితలానికి 3200 కిలోమీటర్ల ఎత్తులో ఉంటుంది. ఇది మేఘాలు ఉండే ప్రాంతానికంటే కూడా ఎత్తు అన్నమాట. అంటే.. ఈ గ్రామంలో మేఘాలు మన కాళ్ల కింద ఉంటాయి. వీటిని ఈజీగా చేతులతో తాకొచ్చు. మేఘాల కన్నా ఎత్తులో ఈ గ్రామం ఉంది కాబట్టే ఇక్కడ ఎప్పుడూ వర్షం కురవదు. వర్షాలు పడకపోవడం ఒక్కటే కాదు అల్ హుత్రైబ్ గ్రామంలో వాతావరణం పూర్తిగా డిఫరెంట్‌గానే ఉంటుంది. ఉదయం సూర్యుడు ఉదయించేంత వరకు ఈ గ్రామాన్ని చలి కప్పేస్తుంది. సూర్యుడు ఉదయించగానే ఎండలు మండిపోతాయి. మళ్లీ సూర్యుడు అస్తమించగానే ఉష్ణోగ్రతలు మళ్లీ పడిపోతాయి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



బాలీవుడ్ కథానాయకుడు సిద్ధార్థ్ మల్హోత్రా నటిస్తున్న చిత్రం 'యోధ'. సాగర్ అంబ్రే, పుష్కర్ ఓజా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దిశా పటానీ, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. గతంలో ఈ చిత్రం జూలైలో విడుదల కానున్నట్లు వార్తలు వచ్చాయి.





31

మహేష్‌బాబు–త్రివిక్రమ్ చిత్ర టీజర్‌ను దివంగత సూపర్‌స్టార్ కృష్ణ జన్మదినమైన మే 31న విడుదల చేయబోతున్నట్లు సమాచారం.

## నాకున్న భయంతోనే అలా ప్రవర్తించాల్సి వచ్చింది

హైస్కూల్ విద్య కోసం అమెరికాకు వెళ్లిన కొత్తలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నటి ప్రియాంకా చోప్రావెల్లడించారు. "క్యాంటీన్‌కు వెళ్లి ఫుడ్ ఎలా తీసుకోవాలో అప్పట్లో నాకు తెలియదు. వెండింగ్ మిషన్ నుంచి స్నాక్స్ తీసుకుని.. ఎవరూ చూడకుండా బాత్‌రూమ్‌లోకి వెళ్లి తినేసి.. క్లాస్‌రూమ్‌లోకి వెళ్లిపోయేదాన్ని. అలా, చాలా రోజులపాటు వేరే వాళ్లతో కలిసి తిరగలేదు. నాకున్న భయంతోనే నేను అలా ప్రవర్తించాల్సి వచ్చింది. సుమారు నాలుగు వారాలు అక్కడ ప్రతి విషయాన్ని గమనించాను. ఆ తర్వాత నాలో ధైర్యం పెరిగింది. స్కూల్‌లో ఇతర పిల్లలతో ఫ్రెండ్‌షిప్ కోసం నేను మారాను. ఫ్రెండ్స్‌తో డేట్‌కు వెళ్లడం. లేట్ నైట్ పార్టీలు.. ఇలాంటివి మా కుటుంబంలో అనుమతించరని నా ఫ్రెండ్స్‌కు అర్థమయ్యేలా చెప్పాను" అని ప్రియాంకా చోప్రా వెల్లడించారు. కెరీర్ విషయానికి వస్తే ప్రియాంక నటించిన 'సిటడెల్' వెబ్‌సిరీస్ తాజాగా ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు.



## తమిళ ఇండస్ట్రీలో విషాదం.. ప్రముఖ నిర్మాత మృతి

తమిళ చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ నిర్మాత ఎస్.ఎస్ చక్రవర్తి మృతి చెందాడు. గత కొంత కాలంగా కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చక్రవర్తి శనివారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచాడు. ఆయన మరణం పట్ల పలువురు కోలీవుడ్ సినీ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు. ఇక చక్రవర్తికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఆయన కొడుకు జానీ రేణిగుంట అనే తెలుగు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఇక చక్రవర్తి తన సినిమా కెరీర్‌లో ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించాడు. 1997లో 'రాశి' అనే మూవీతో సినీ ప్రయాణం మొదలు పెట్టిన చక్రవర్తి 'వాలి', 'రెడ్', 'సిటిజెన్', 'మగవారే', 'ఆంజనేయ' వంటి సూపర్ హిట్ సినిమాలను తెరకెక్కించాడు. కాగా చక్రవర్తి ఎక్కువగా అజిత్‌తోనే సినిమాలు తెరకెక్కించాడు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## రెజ్లర్లను చిత్రహింసలకు గురిచేస్తున్నారు : పునియా

లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ ఛైర్మన్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని టాప్ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేస్తున్న ధర్నా కొనసాగుతోంది. బ్రిజ్‌పై కఠిన చర్యలు తీసుకునేంత వరకు విశ్రమించేది లేదని భీష్మించి కూర్చున్నారు. ఈ నేపథ్యంలో న్యాయం కోసం రోడ్డెక్కిన మల్లయోధుల పట్ల ఢిల్లీ పోలీసుల తీరుపై టాప్ రెజ్లర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరసన తెలిపిన రెజ్లర్లకు ఆహారం, నీరు ఇవ్వకుండా ఢిల్లీ పోలీసులు చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పునియా ఆరోపించారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| చెన్నై x పంజాబ్ | ముంబై x రాజస్థాన్ |
| చెన్నై- మ.3.30 | ముంబై - రా.7.30 |

# పంజాబ్ ఓటమికి ఆ తప్పులే కారణమా..



లక్నో చేతిలో పంజాబ్ కింగ్స్ దారుణంగా ఓడిపోయింది. మొహాలీ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న పంజాబ్‌కు ఆ నిర్ణయం ఎంత పెద్ద తప్పో వెంటనే తెలిసొచ్చింది. లక్నో ఓపెనర్ కైల్ మేయర్స్ (54) అదిరిపోయే ప్రదర్శన చేశాడు. రాహుల్ (12) విఫలమైనా ఆ తర్వాత వచ్చిన బదోనీ (43), స్టొయినిస్ (72), పూరన్ (45) చెలరేగి ఆడారు. దీంతో లక్నో 257 పరుగుల భారీ స్కోరు చేసింది. భారీ లక్ష్య ఛేధనలో పంజాబ్ ఆరంభంలో తడబడింది. అథర్వ, రజా మినహా బ్యాటర్లందరూ విఫలమయ్యారు. చివర్లో లివింగ్‌స్టోన్, కర్రాన్, జితేశ్ శర్మ భారీ షాట్లు ఆడారు. కానీ అప్పటికే కావలసిన నెట్ రన్‌రేట్ భారీగా పెరిగడంతో పంజాబ్ ఓటమి ఖాయమైంది. ఇంత భారీ లక్ష్యాన్ని ఛేజ్ చేసేటప్పుడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను 13వ ఓవర్ వరకు క్రీజులోకి పంపకపోవడాన్ని వాళ్లు తప్పుబట్టారు. ఇలాంటి ఛేజ్‌లో పంజాబ్ గెలిచినా, ఓడినా.. అదంతా లివింగ్‌స్టోన్ చేతుల్లోనే ఉంటుందని. రజా మంచి బ్యాటరే అయినా అంత విధ్వంసకరంగా ఆడలేడని ఫ్యాన్స్ అంటున్నారు. చివర్లో ఎంత భారీ షాట్లు ఆడినా పంజాబ్ గెలవలేని పరిస్థితి వచ్చేసిందని మండిపడుతున్నారు. మరి రజా స్థానంలో లివింగ్‌స్టోన్ లేదంటే షారుఖ్ ఖాన్ వంటి భారీ హిట్టర్లను ముందుగా బరిలో దింపి ఉంటే పంజాబ్ గెలిచేదేమో తెలియదు. కానీ లక్నో ఇంత భారీ స్కోరు చేయడంలో మాత్రం పంజాబ్ బౌలర్ల వైఫల్యం చాలా స్పష్టంగా కనిపించింది. ఒక్కరంటే ఒక్కరు కూడా లక్నో బ్యాటర్లను కట్టడి చేయలేకపోయారని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.